తెలుగు స్వతంత్ర



తెలుగు స్వతంత్ర

సంపుటి : 4. సంచిక: 21.

శుక్రవారం 21, డిసెంబరు 1951.

ముఖచిత్రం: "మల్లీశ్వరి" చిత్రంలో శ్రీమతి భానుమతి

తెలుగు స్వతంత్ర

సంపుటి-4
సంచిక-21

డిసెంబరు 21, 1951

ప్రచురణ:
ప్రతి శుక్రవారం

అరచేతిలో విశాలాంధ్ర

గౌరవనీయులైన శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు యిటీవల సోదరాంధ్రులపట్ల అపారమైన అవ్యాజానురాగం పెంపొందించుకుని, మధురమైన స్వప్నాలను మన కళ్ళముందు సాక్షాత్కరింప చేస్తున్నారు. శ్రీవారి ప్రస్తుత స్వప్నం విశాలాంధ్ర నిర్మాణం. ఆయనకు ఇంత గంభీరమైన ఆశయాలున్నాయని ఇంత వరకూ తెలుగుదేశానికి తెలియకపోవడం ఆయన తప్పు కాదు. అసలాయన చాలా కాలం నుంచీ ఆంధ్రదేశంలో లేరు. ఆదిలో స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా, ఆనక మద్రాసులో స్వయంగా స్థాపించిన ఆంగ్ల దినపత్రిక నిర్వాహకులుగా, అది ముగిశాక పార్లమెంటు సభ్యులుగా, ప్రస్తుతం ఆహార సరఫరా శాఖ ఉపమంత్రిగా కేంద్రంలో నిమగ్నులై ఉన్నారు. ఎన్నికలు ఎలాగూ వస్తున్నాయి గనక కాంగ్రెసు టిక్కెట్టు మీద కాకినాడ నుంచి పోటీ చెయ్యబోతున్నారు. ఎన్నికలను పురస్కరించుకొని ప్రచారంలో వాగ్దానాలు అవసరం కనక, అనేక సమస్యలతోపాటు ఆంధ్ర రాష్ట్ర సమస్యను కూడా తీసికొని ఆయన ముచ్చటిస్తున్నారు. ఈ సందర్భంగానే వీరు కాకినాడలో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూండగా సభలో కలకలం బయలుదేరి ప్రశ్నల వర్షం కురియడం, ఒక స్త్రీ రేషనులో యిస్తున్న బియ్యం ఒక పిడికెడు తీసుకొచ్చి ఉపమంత్రి గారికి చూపడం— అనంతరం సభ "విరమించ" బడడం—యీ తతంగం అంతా కాంగ్రెసేతర పత్రికలు కూడా ప్రకటించాయి.

గత మంగళవారంనాడు శ్రీ తిరుమలరావుగారు రాజమండ్రిలో ప్రసంగిస్తూ, "ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధీనంలో ఉన్న నిజాం రాష్ట్రం కాని భాగాలూ, తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలూ కలిసి, హైదరాబాదు ముఖ్యపట్టణంగా గల ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలి" అన్నారట. ఉదాత్తమైన భావం. సందేహం లేదు. అయితే అటువంటి సమగ్ర సుందరమైన ఆంధ్ర రాష్ట్రం ఎలా ఏర్పడుతుంది? ఎప్పుడేర్పడుతుంది? ఈ విషయంలో శ్రీవారు యిప్పటి వరకూ చేసిన కృషి ఏమిటి? ఇకముందు చెయ్యదలచుకున్న కృషి ఏమిటి?—ఇవేవీ ఆయన వివరించలేదు. ఊరికే "ఫలానా ఫలానా రకంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలి' అన్నారు. అంతే. ఆ తరువాత నెహ్రూ వైదేశిక విధానాన్ని ప్రశంసించి, ఆయన ఒక్కరే దేశాన్ని నడిపించగల నాయకుడుగా పేర్కొన్నారు.

భవతు. కాని, ఎవరి నాయకత్వాన శ్రీ తిరుమలరావుగారు పురోగమిస్తున్నారో, ఆ శ్రీ నెహ్రూయే హైదరాబాదు విభజనను సుముఖంగా లేరు. ఆ ప్రస్తావన వచ్చినప్పుడల్లా పండిత నెహ్రూ తమ ఆగ్రహాన్ని వ్యక్తీకరించి చవి చూపించారు. ఆంధ్ర ప్రజలకూ, తెలంగాణా వారికీ యీ సంగతి మొదటి నుండీ తెలుసు. ప్రజలందరికీ తెలిసిన నెహ్రూ అభిప్రాయం శ్రీ రావుగారికి కూడా తెలిసే ఉండాలి. అటువంటప్పుడు ఈయన హఠాత్తుగా యీ సుభాషితం పలుకరించడంలో అర్థం ఏమిటి? నెహ్రూ అభిప్రాయాన్ని మార్చి, ఆయనలో హృదయ పరివర్తనాన్ని తీసుకు వస్తారా, రావుగారు? తీసుకురాగలరా? లేక కేవలం శ్రోతల వినోదానికీ, ఆనందానికీ అన్న మాటలా అవి?

“విశాలాంధ్ర” నినాదం ఓం ప్రథమంలో లేవదీసింది కమ్యూనిస్టులు. తెలంగాణా కూడా తెలుగుదేశంలో భాగమే గనుక, తెలంగాణాతో కూడిన ఆంధ్రరాష్ట్రం నిర్మించడమే అతి సహజమైన విధానమనీ మొదట గ్రహించి ప్రచారం చేసింది ఆంధ్రకమ్యూనిస్టులు. ఆ నినాదం లేవదీసింది కమ్యూనిస్టులు కాబట్టి, దానిగురించి ఆలోచించడానికి కూడా కాంగ్రెసు నాయకులు సమ్మతించలేదు. పైపెచ్చు “విశాలాంధ్ర” నిర్మాణాన్ని సమర్థించిన వారి నందరినీ కమ్యూనిస్టులకింద లెక్కవేశారు. విశాలాంధ్ర సంగతి దేముడెరుగు, పరిమితమైన ఆంధ్రరాష్ట్రం సాధించడానికి కూడా ఆంధ్రమంత్రులుగాని, కాంగ్రెసు నాయకులుగాని ప్రయత్నించలేదు. చివరకు స్వామి సీతారాం చేసిన ప్రయత్నాన్ని అపహసించి, ఆయనను వెలివేసి దూరంగా ఉంచారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉపమంత్రిగా ఉన్న శ్రీ తిరుమలరావుగారు కూడా అదే శ్రేయస్కరం అని [illegible]. “విశాలాంధ్ర” అంతేసి ఊహాలు [illegible] పులో ఉన్నప్పుడు, [illegible] ఆయన ప్రయత్నించి ఉండలేదు. అంతే గాని, చివరికి యీ ఎన్నికల సమయంలో [illegible] రాజమండ్రిలో “విశాలాంధ్ర” కావాలి అంటే [illegible] దాన్ని [illegible] కోలేరు. ఆంధ్ర రాష్ట్రం [illegible] ఏర్పడితే, అది శ్రీ రావుగారివంటి నాయకుల కృషివల్ల మాత్రం కాదు. వస్తుతం ఆంధ్రలో కాంగ్రెసు మంత్రివర్గాన్ని [illegible] అధికార పదవుల్లో అధిష్ఠించి [illegible] నాయకులు విశాలాంధ్ర నిర్మాణం ఎన్నడూ వాంఛించరు. నేటి [illegible] సభలో ఆంధ్ర సభ్యులు తమిళ సభ్యులకంటె తక్కువ. అందుచేత పదవులు కావలసిన వారికి తమిళ ప్రాపకం ఉంటే చాలు: ప్రజాసహకారం అక్కరలేదు. విశాలాంధ్ర కనుక ఏర్పడినట్లయితే, యీ వర్గాలు అధికారం నిలబెట్టుకోగల్గడం కష్టం. అందుచేత యీ వర్గాలవారూ, వీరి పక్షానికే చెందిన శ్రీ తిరుమలరావు గారూ, “విశాలాంధ్ర” అంటూ ఉపన్యసించి [illegible] ప్రజలు పులకించిపోయినా, ఎన్నికల ప్రచారానికి శ్రీ రావుగారివంటి యీ [illegible] మీద ఉపన్యసించడం బాగుంటుంది. [illegible] కమ్యూనిస్టులు, కొరియా యుద్ధం — [illegible] యంగా ఉంటాయి.

శ్రీ డి. యం. రాజు విమర్శ: పాఠకుల అభిప్రాయాలు

(క్రిందటి వారం ప్రచురించిన శ్రీ డి. యం. రాజుగారి వ్యాసంపై అనేక పాఠకులు "తెలుగు స్వతంత్ర"ను సమర్థిస్తూ వ్యాసాలు పంపారు. స్థలాభావం చేత వాటిలో యీ క్రింది వాటిని మాత్రమే యీ వారం ప్రచురిస్తున్నాము.—సం. తె. స్వ.)

శ్రీ డి. యం. రాజుగారు బహు ప్రయాసతో కంచు కాగడా వెలిగించి కాంగ్రెస్ ఘన కార్యాలను వెతికి చూపటానికి వ్యర్థ ప్రయత్నం చేశారు పాపం. ఆ కాగడా వెలుగులో వారికి కాంగ్రెసు సాధించిన ఘనకార్యాలు వాస్తవానికి లేకున్నా ఛాయా మాత్రంగా గోచరించాయి కాని కాంగ్రెసు పరిపాలన మూలాన దేశంలో ఉత్పన్నమైన ఘోర భీభత్స కల్లోల కాండ కనిపించకపోవటం శోచనీయం. పాక్షిక దృక్పథంగల రాజుగారి కది అగోచరమైనా పీడిత ప్రజానీకానికది కాంగ్రెస్ పేరు ఉచ్చరించినప్పుడల్లా ప్రత్యక్షమవుతుండడం నగ్న సత్యం.

ముఖ్యంగా ఆహార సమస్యా పరిష్కారం కాంగ్రెసు హర్షణీయంగా నెరవేర్చిందని రాజుగారి అభిప్రాయం. ఉత్పత్తిదారునికి కొనుగోలు దారునికీ కూడా క్షేమంకరం కాని ఒక తుగ్లక్ విధానం అమలు జరిపి ప్రభుత్వం సామాన్య ప్రజానీకాన్ని కూడు గుడ్డల కల్లాడే స్థితికి తెచ్చింది.

ఇరవై ఒక్క ఏడు దాటిన వాడికి వోటింగు హక్కు ఇచ్చారట. ప్రపంచంలో అన్ని దేశాలు ప్రవేశపెట్టిన వోటు హక్కును మన దేశం కేవలం అనుసరించింది, అంతే. అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా దాన్ని అనుసరించాలి. కాంగ్రెసు అనుసరించింది. అందులో విశిష్టత కాగడా వేసి వెతికినా కనుపించదే. అదీకాక శ్రీయుత రాజుగారు యీ మధ్య శ్రీ గోపాల రెడ్డి ఆంధ్ర యూనివర్శిటీలో స్వాగతమని అంటూ పైకి చెప్పిన ఉపన్యాస పాఠాన్ని గమనించినట్లు లేదు. ఆ ఉపన్యాసంలో శ్రీ రెడ్డిగారు యెందుకు వయోజనులు అందరికీ వోట్లు యిచ్చి అనవసర ధన వ్యయం కలుగచేసుకున్నామా అని విచారించారు. ఆయనకే అధికారం ఉంటే ముప్ఫై దాటిన వాడికి తప్ప వోటు యివ్వను అన్నారు కూడా. అయితే యిట్లా అనటంలో హిందూ దేశీయుని సగటు వయస్సు 25 సంవత్సరాలే అని వారు విస్మరించారా? లేక అంతా పోతే అవిచ్ఛిన్నంగా పట్టం కట్టుకుందామని యోచించారా? అనేది వేరే విషయమనుకోండి. ఏమయినా కానీ శ్రీ రెడ్డిగారివంటి కాంగ్రెస్ పెద్దలంతా వయోజనులకు వోటింగు యిచ్చి కొరివితో తల గోక్కున్నట్లుగా బాధపడుతున్నారు. ఈ విషయాన్ని శ్రీ రాజుగారు గమనించారా? ఉపరి శ్రీ రాజుగారు కాంగ్రెసు ఉచితంగా యిళ్ళస్థలాలు యిచ్చింది అన్నారు. బహుశా యీ సంభావన యెవరికి ముట్టిందో గాని బీద స్థితిలోవున్న మాకు అలాంటి దేమీ ముట్టలేదే. స్థలాలు యిచ్చారు. నిజమే స్థలాలే కాదు, అయిదు ఎకరాల విషయం రాజుగారు మర్చిపోయారు. సరే అయిదెకరాలూ యిచ్చారు; ఎందుకిచ్చారు? ఎవరికిచ్చారు? ఇవన్నీ అపాత్రదానాలు కాదనీ, ముఠాతత్వంతో కాంగ్రెసులో తమ వర్గాన్ని బలపరచుకోటానికి యివ్వలేదనీ శ్రీ రాజుగారు అనగలరా. ఇక కాంగ్రెసువారు మన కిచ్చింది వాక్ స్వాతంత్ర్యం అని అన్నారు శ్రీ రాజుగారు. ఈ మాట చదవంగానే నిజం చెప్పొద్దూ నాకో పెద్ద అనుమానం వచ్చింది. శ్రీ రాజుగారు తెలిసి మాట్లాడుతున్నారా, తెలియక గొడవ చేస్తున్నారా? అసలు కనీసం పత్రికలన్నా చూస్తున్నారా అని. పత్రికలన్నీ భావప్రకటనా స్వాతంత్ర్యం కావాలని ఘోషిస్తున్నాయే? శ్రీమాన్ ఆచార్లగారి ధర్మమా అని శ్రీవారికీ విషయం తెలియదా?

ఇక శ్రీ రాజుగారి కాంగ్రెస్ ప్రచారమంతా పరదూషణ పరాయణత్వమే. అవును తన్ను గురించి చెప్పుకోటాని కాస్తే ఏమీ

లేనప్పుడు పదదూషణలకన్నా గౌరవము చేయ కలిగిం దేముంటుంది. ఈధ్వజం కృపలానీ, ప్రకాశం, రంగాగార్ల మీదికి లేవనెత్తబడింది. ఒక్క విషయం; కృపలానీ, ప్రకాశం, రంగాలు "స్వతంత్ర" దృష్టిలోనే కాదు, పదవులను, లైసెన్సులను, బస్ రూట్లను పర్మిట్లను అమ్ముకుపోని సర్వస్వతంత్రుల దృష్టిలో కూడా ఉత్తములు, దేశభక్తులు త్యాగధనులు. కాని వారు ఎందుకు పదవిని వాంఛిస్తున్నారో వీరు తెలుసుకో లేకపోతున్నారేమో అనేదే నా ఆవేదన. పదవి అంటూఉంటే నా ప్రజకు కూడు గుడ్డ ఇమ్మనో, రామపాదసాగర మొదలైన ప్రాజెక్టులు నిర్మించుకోనో, అనేదే యీనాడు ఆంధ్రకేసరి ఆవేదన.

కాంగ్రెసుకు పదవీ వ్యామోహం లేక పోతే సొమ్ముకిన్నింతలు. కోట్లు యీ ఎన్నికలలో పెరుగుతున్నది.

ఇక శ్రీ రాజుగారు కాంగ్రెస్ "స్వరాజ్యం" ఒప్పజెప్పినా అవి అత్యల్పాలన్నారు కాంగ్రెసు వారి కల్పోపాలు సామాన్య మానవులకు ఉరి తాళ్ళకన్నా భీకర రూపంలో ప్రత్యక్షమౌ తున్నాయి ఇది చదువుతుంటే మొన్నటి శ్రీ సంజీవరెడ్డిగారి ఏలూరి ఉపన్యాసం జ్ఞప్తికి వస్తున్నది "లంచాలు కొంత పుచ్చుకుంటే పుచ్చు కున్నామేమో. బ్లాక్ మార్కెట్టు చేస్తే చేశా మేమో. స్వార్థంతో ఒకవేళ ప్రవర్తించనే ప్రవర్తించామేమో అయితే అందువల్ల కాం గ్రెసు చెడ్డదా? పవిత్రమైన గాంధీనామం .." ఈ వాదనలోని సబబును నిర్ణయించడం పాఠ కులకు వదిలివేయటమే ఉత్తమ అనుకుంటాను. శ్రీ రాజుగారు కూడా గాంధీ పేరు మరిచిపో లేదు ఈమధ్య ఒకాయన అన్నాడు: గాంధీ ప్రేమమూర్తి కారం కళ్ళలో కొట్టటానికి తప్ప వేరెందుకు పనికిరాదని.

కల్లబొల్లి కబుర్లతో కాంగ్రెసు ప్రజల్ని ఇంకా మోసం చెయ్యలేదని రాజుగారు, కాం గ్రెస్ వారు అర్థం చేసుకునే క్షణం భవిష్య త్తులో కొద్ది దూరంలోనే ఉంది. ఆ క్షణం కోసమే అభ్యుదయ కాముకులంతా అర్రులు చాచి యెదురు చూస్తున్నారు.

సత్యప్రసాద్

2

నాలుగేండ్ల కాంగ్రెసు ప్రభుత్వ పరిపాల నలో ప్రజలు ఏమి బావుకు తిన్నారు? తినుటకు తిండిలేక యెంతమంది మరణించలేదు? విదేశములనుండి ఆహారపదార్థములను దిగుమతి చేసుకొనలేక, దేశములోని ప్రాజెక్టులను నిర్మిం చక, ఆహార సమస్యను పరిష్కరించలేక, ఆహార సమస్యను సంతానోత్పత్తికి ముడిపెట్టి, ప్రజ లంతా సంతాన నిరోధమును అవలంబించాలని చెప్పే ప్రభుత్వము ఎవరికి కావాలి? లోగడ యెట్టి ఉపకారమూ చేయలేని ప్రభుత్వము ఇప్పుడో ఏమిటో చేస్తుందని నమ్ముట యెట్లు?

మంత్రుల దగ్గరనుండి క్రింది ఉద్యోగస్తుని వరకు అవినీతి లంచగొండితనము పెచ్చుపెరిగి పోయింది. చీకటి వ్యాపారం మహా జోరుగా సాగుచున్నది. పూజనీయులు ఆంధ్ర కేసరి మద్రాసు మంత్రులపై తెచ్చిన అభియోగము లను విచారించి న్యాయము కలుగజేసే దిక్కు లేకపోయినది. తద్వారా కాంగ్రెసులోని అవి నీతిపరులు, స్వార్థపరులు మరింత పెరిగిరి. కాంగ్రెసు ప్రభుత్వము తాను లోగడ ప్రకటిం చిన ప్రణాళికలను (ఉదా: భాషారాష్ట్ర విభ జన) రద్దు చేసి, ఏ పనిచేసినా ధనికవర్గానికి లాభము చేకూర్చింది కాని సామాన్య ప్రజా నీకమునకు యెట్టి ఉపకారము చేయలేకపోయి నది. నామమాత్రమునకు "జమీందారీ రద్దు" శాసనము అమలు జరిపి అంతకన్నా యెక్కువ మొత్తమును వారికి నష్టపరిహారముగా ఇచ్చు చున్నది.

అనుగజీవి, పూజ్య బాపూజీ పేరు చెప్పుకుని బ్రతుకుతున్నారు నేటి కాంగ్రెసు వారంతా. లేకపోతే వీరికి పుట్టగతులు కూడా వుండవు. బాపూజీ పేరు చెప్పుకుని, ఆయన పవిత్ర ఆశ యములకు మంగళహారతులు పాడుతూ, బాపూజీ పేరుకు కూడా కళంకము తెచ్చుచు న్నారు నేటి కాంగ్రెసు బురఖాధారులంతా.

నేటి ప్రభుత్వాధినేత, కాంగ్రెసు అధ్య క్షుడు అయిన పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఎన్నికల పర్యటన అంతా యితర పార్టీలను నిందించుటలో సరిపోతున్నది. కాని తాను

సాధించిన విజయములను ప్రజలకు చెప్పలేక పోతున్నాడు. కారణం సాధించిన విజయాలు లేకపోవడమే తన ప్రభుత్వము చెప్పుకోదగ్గ పనులేవీ చేయలేదని అతనే ఒప్పుకున్నాడు.

కాంగ్రెసు నిలబెట్టిన అభ్యర్థులను చూస్తూంటే కాంగ్రెసు పేరు కూడా తలచుకొన బుద్ధి పోవుట లేదు. ముఖ్యముగా ఆంధ్రలో గుంపు తత్వముతో సెలక్షను చేయబడింది. "కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయములో లోపాలు జరిగాయని, తగినవారిని నిలబెట్టలేకపోయినామని" నెహ్రూ ఒప్పుకున్నాడు. కాని తనకే ఓటు ఇమ్మంటాడు. నేను చాలా తప్పులు చేశాను కాని నన్నే బలపరచండి అనటలో అర్థమేమయినా వుందా? కాంగ్రెసు నిలబెట్టిన అభ్యర్థులంతా లోగడ కొన్ని గొప్ప లాభాలు గ్రహించిన స్వార్థపరులే. ప్రస్తుతము ఎమ్. ఎల్. ఏ.లుగా వుండి, అసెంబ్లీలో మొన్నటివరకు ఎట్టి సమయములోను నోరువిప్పని, ముందుకు పనికిరాని, పరిపాలనా దక్షతలేని అభ్యర్థులను (ముఖ్యముగా కృష్ణాజిల్లాలో) కాంగ్రెసు నిర్ణయించింది. అట్టివారికి పవిత్రమయిన వోటు ఇచ్చి ఆత్మవంచన చేసుకొనుట మంచిదా, లేక సమర్థుడు, సచ్ఛీలుడు, విద్యావంతుడు అయిన ఇతర అభ్యర్థికి వోటు యిచ్చి వోటు విలువను కాపాడుట మంచిదా? రాజుగారు యీ విషయములో ఏమంటారు. అసమర్థులు, స్వార్థపరులు, అవినీతిపరులు అంతా కాంగ్రెసు సభ్యులు అగుట వలననే, కాంగ్రెసుకు నేటి ఈ దుస్థితి కలిగినది.

కనుక కాంగ్రెసు పతనము తప్పదు. ఇట్టి కాంగ్రెసుకు వ్యతిరేకముగా ప్రచారము చేస్తున్నదని "తెలుగు స్వతంత్ర"ను దూషించుట రాజుగారి అమాయికత్వమును వెల్లడి చేయుచున్నది. కాంగ్రెసు ఎడల "తెలుగు స్వతంత్ర" వైఖరిని నా హృదయపూర్వకముగా సమర్థించుచున్నాను.

పామర్రు పల్లూపపల్లి రామచంద్రరావు
చౌదరి.

3

నెహ్రూగారు కాంగ్రెసు గెలుపునే దృష్టిలో పెట్టుకొనక పోయినట్లయితే 1947వ సంవత్సరమునకు పూర్వము కాంగ్రెసుకు వ్యతిరేకముగ నుండి కాంగ్రెసువారు ప్రభుత్వములోనికి రాగానే కాంగ్రెసువారు పై జిల్లా కాంగ్రెసు అధ్యక్ష పదవుల చేజిక్కించుకొని బ్లాక్ మార్కెటువకు అవినీతికి, నిలయులైన లక్షాధికార్లు కోటీశ్వర్లకు కాంగ్రెసు టిక్కెట్లు నివ్వవలసినది?

కాంగ్రెసు ప్రత్యక్షము ప్రజా ప్రియులైన చోట్ల పెద్దపెద్ద భూస్వాములకు, ధనికులకు తన పార్టీ టిక్కెట్లు నిచ్చి గెలుపే ప్రధానముగా నిరూపించుకొనుట లేదా? గెలుపును దృష్టిలో పెట్టుకొనక తన ఆశయాలకు, విరుద్ధమైన వ్యక్తులతో గాని, పార్టీలతో గాని కలవక, తన పార్టీ ఆశయ సాధనకు ఒంటరిగా నిలచి పోరాడుట యిదేనేమో డి. యం. రాజుగారిని సమాధాన మివ్వవలయునని కోరుతున్నాను. రాజుగారు చెప్పినట్లు ప్రతి పార్టీలోను నీతిపరులు, అవినీతిపరులు వుంటారు. కాని కాంగ్రెసులో అవినీతిపరులే పెత్తందార్లుగానున్న సంగతి మనవిూద తెలియదా? బ్రిటిషువారు మనపై పరిపాలన కొనసాగింప చూచినట్లుగనే కాంగ్రెసుకు కూడా తన తప్పితే దేశాన్ని వుద్ధరించగల వేరొక పార్టీ లేదని మనలను మోసము చేయుచు కుంటి సాకులు చెప్పుచున్నది.

కొల్లూరు గుమ్మడి సాంబశివరావు

4

శ్రీయుతులు ప్రకాశం, కృపాలినీ, రంగా వారలు పదవీ సాధనా యత్నంలో ఓడిపోయి నిస్పృహతో సంస్థను విడిచారట. నిన్నగాక మొన్న నెహ్రూ సాధించిన "ఘన విజయం" ఏ తరగతిలోనిది? పైవారితో పోల్చుకుంటే నిజాయితీగల నాయకులు కాంగ్రెసులో ఎంతమంది ఉన్నారు? నెహ్రూ ఈ "ఆంధ్ర రాష్ట్ర" అఘాతంలో తన నిజాయితీ చూపించి గట్టెక్కితే చాలు. ఎక్కడైనా కొద్దిగా అవినీతి అయితే సరిపుచ్చుకోవచ్చు. నీతి మచ్చుకు కూడ లేకుండా ఉంటే ఆ సంస్థ నేమిచెయ్యాలి? అర్హులైనవాళ్ళు ఇతరులైనా కాంగ్రెసు తరఫున నిలవమని కోరుతామని నెహ్రూ అని యెన్నో రోజులు కాలేదు. అలా ఎంతమందికి ఆహ్వానాలు పంపారు? అర్హులైన వారికి యెందుకు

నాటి పెట్టారు? "పాలిసీ" విభేదాలంటున్నా రిప్పుడు! ఎంత సబబు!

అధికారాన్ని స్వీకరించగలిగింది కాంగ్రెసే నట. మిగత పార్టీలకంటె పెద్దదే. పెద్ద సంస్థ కాబట్టి అది ఎంత హీనస్థితిలోనున్నా అధికారానికి రావాలనడం సబబు కాదు.

"గాంధీ చూపిన అడుగు జాడల్లో నడిచే కాంగ్రెసు!" ఇప్పుడు కాంగ్రెసువారి ప్రభుత్వానికి గాంధి పేరుచ్చరించడానికైనా అర్హత వుందా? గాంధీ కు[illegible] పవిత్రాంశాలు, వార్ధా విద్యా విధానము, భూ సంస్కరణాలు, స్వయంపోషకత్వము ఏమయినాయి? ప్రభుత్వం చేసేది వాటికి వ్యతిరేకం కాదా?

ఆరు ఔన్సుల బియ్యంతోనే సరి పుచ్చుకోమనడం, ప్రజలను వాళ్ళ వీలనట్లు సంపాదించుకోమనడం, సరవధిగా ఓపిక పట్టమనడంలో దేశాన్ని నైతికంగా ఎంత అధోగతికి తెస్తున్నారో తెలుస్తోంది. ఈ రేషనుతో పని చెయ్యడం పోనీ ఎవ్వరైనా జీవించి ఉండగలరా? బ్లాకు మార్కెట్టులో ధాన్యం విపరీతంగా దొరుకుతుందని తెలీదం లేదా? దాన్ని నిలపడానికేమిచేసింది ప్రభుత్వం? పైగా ప్రజలను నీతిదూరులంటున్నారు కదా?

కడపటివిషయం పత్రికా శాసనం 'అపూర్వ వాక్స్వాతంత్ర్యాలకు' పుచ్చు తునక. కాబట్టి నిష్పాక్షికంగా విచారిస్తే ఎవ్వరూ కాంగ్రెసుకు ఓటు వెయ్యరు. వేసిననాడు ఆత్మవంచన, పరవంచన చేసినట్లే.

గుంటకల్లు సంపత్

5

"తెలుగు స్వతంత్ర"కాని, రచయితలు కాని కాంగ్రెసు యొక్క ఆశయాలను, ఆదర్శాలను విమర్శించడం లేదనీ, ఈనాడు కాంగ్రెసు సంస్థ యొక్క నీడలో విశ్రమిస్తున్న స్వార్థపరుల, సంకుచిత తత్వవాదుల అమానుష దుష్కృత్యాలను మాత్రమే విగసిస్తున్నారని శ్రీ రాజుగారికి మనవి చేసుకుంటున్నాను. శ్రీ రాజుగారు వివరించినట్లు అతుల కొలది సభ్యులుగల కాంగ్రెసు సంస్థలో కొందరు మాత్రమే అవినీతి పరులున్నట్లయితే, నెహ్రూ కోరినట్లు కాంగ్రెసు సంస్కరించబడ నవసరం లేదు. కాని తప్పకుండా ఎన్నికలనంతరం సంస్థను సంస్కరించవలసి యున్నదని నెహ్రూ పండితుడు హెచ్చరించుటవల్ల వర్తమానంలో కాంగ్రెసు సంస్థ అతిలోప భూయిష్టమైనదని స్పష్టమవుతోంది. శ్రీరాజుగారు ఈవిషయాన్ని గుర్తించవలసినదిగా కోరుతున్నాను.

కాంగ్రెసునుండి వీలి వచ్చిన కృపలానీ, ప్రకాశం మొదలైన నాయకులు శ్రీరాజుగారు నిర్ణయించినట్లు పదవి వ్యామోహులైనట్లయితే ఆ మధ్యన పండిట్ నెహ్రూ విసటన ఆహ్వానాన్ని అంగీకరించి తిరిగి కాంగ్రెసులోచేరి పదవులను ఆక్రమించెడి వారే!

"మహానది కృష్ణలో కుంగ బొట్టెలు మొదలైన అపవిత్ర పదార్థాలున్నప్పటికీ మనం నీరు త్రాగడం మానుకుంటున్నామా? అదే విధంగా కాంగ్రెసను మనమెందుకు బలపరచగూడదగుకు?" రాజుగారు [illegible] ప్రశ్న వేసేరు. ప్రవాహవేగంలో కొట్టుకొచ్చే కుంగ బొట్టెలను, తదితర చెడు పదార్థాలను శుద్ధ ప్రక్రియద్వారా పరిశుభ్రం చేసిన పిమ్మట మాత్రమే మనం నీరు త్రాగుతాం కాని కుంగ బొట్టెలను దిగమింగము కదా? అదే విధంగా కాంగ్రెసులోవున్న దుష్టశక్తులను తొలగించినట్లయితే కాంగ్రెసు తిరిగి ప్రజాభిమానాన్ని చూరగొంటుంది.

తరువాత శ్రీ రాజుగారు [illegible] ఎంతో గొప్పగా [illegible] కాని కాంగ్రెసు విజయాలను విశదీకరించేరు. నూతనంగా నెలకొల్పబడిన కళాశాలలు, ఉన్నత ప్రాథమిక పాఠశాలలు, ఇంచుమించుగా అన్ని ప్రయివేటు సంస్థలకు చెందినవన్న విషయాన్ని శ్రీ రాజుగారు గుర్తించాలి. మనకు ప్రసాదించబడిన 'అపూర్వ' వాక్స్వాతంత్ర్యాలను ప్రెస్ బిల్లులు, ప్రివెంటివ్ డిటెన్షన్ [illegible] శాసనాలు.

దేశభవిష్యత్తు దృష్ట్యా కాంగ్రెసును బలపరచాలని శ్రీ రాజుగారు సూచించారు. "ఎన్నికలనంతరం కాంగ్రెసును సంస్కరించాలి" అని నెహ్రూ చెప్పడంవల్ల నేడు ఎన్నికలలో పాల్గొంటున్న కాంగ్రెసు లోపవంతమైనదన్న విషయం సుగ్రాహ్యం. తరువాత సంస్కరింపబడుతారు కాబట్టి ముందే కాంగ్రెసుకు వోటు.

(తరువాయి 41వ పేజీలో)

మన వోటు ఎవరికి?

పటింపల్లి రాము

కాంగ్రెస్ పరిపాలనలో దెబ్బతిన్న రాష్ట్రములలో ముఖ్యమైనది మద్రాసు రాష్ట్రం. కాంగ్రెసు పరిపాలన రాష్ట్ర ప్రజల క్షేమాన్ని వమ్ము చేసింది.

మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసు పరిపాలనలో పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతం ఆంధ్ర దేశము. కాంగ్రెసు ప్రభుత్వం ప్రజాశక్తులను అణిచివేస్తూ పోలీసు పరిపాలనను సాగించింది. వ్యక్తి స్వాతంత్ర్యమును [illegible] సంహరించివేసింది. కాన ఈ సార్వజనిక ఎన్నికలు ఆంధ్రప్రజలకు పరీక్షా సమయం వంటివి. ఈ ఎన్నికల ఫలితాలవల్ల ఆంధ్రదేశం యొక్క భవితవ్యము నిర్ణయం కాగలదు.

లంచగొండితనానికి, బంధుప్రీతికి, ప్రజా దోపిడికి, అసమర్థతకు, అవినీతికి నేటి ఆంధ్ర కాంగ్రెసు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఈ మహాసంస్థకే నెహ్రూజీ ఓట్లు యిమ్మంటున్నారు. గమనించండి. ఆయన భావించే కాంగ్రెసు ఏనాడో అంతరించింది. ఆయన వృథాగా యీ కాంగ్రెసు కొరకు తన పలుకుబడిని దుర్వ్యయము చేస్తున్నాడు. ఆయనను చూస్తే జాలివేస్తుంది. కాంగ్రెసులో పీఠం వేసుకొనియున్న అవినీతికి, అధర్మానికి ఆయన బలియైపోతున్నాడు. ఆయనవలె ప్రజలు కాంగ్రెసు సుడిగుండమునపడి ఆహుతి కాలేరు. నేటి ఆంధ్రకాంగ్రెసు, దాని తరఫున మంత్రులుగా వుండే మహానాయకమ్మన్యులు చేసిన ఘనకార్యాలను ఒక్కమారు సింహావలోకనం చేస్తే, కాంగ్రెసుపట్ల వోటర్ల విధి యేమో తెలుస్తుంది.

“ఆంధ్రుల ఆరాధ్య నాయకుడైన ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారిని, కుట్రపన్ని పదవీచ్యుతినిగా చేశారు; ఆయన తలపెట్టిన ప్రజాహిత కార్యాలను నాశనంజేశారు; ఆంధ్ర రాష్ట్రం విషయంలో ఆత్మగౌరవాన్ని చూపుగాని ఆత్మలను, మనస్సులను అరవలకు త్యాగం చేశారు. అన్ని హంగులతోను సిద్ధంగా వున్న రామపాదసాగర ప్రాజెక్టు ప్రణాళిక బంగాళాఖాతము పాలైంది. సత్వరఫలితాలనిచ్చి ఎక్కువ ఉపయోగపడే “పులిచింతల ప్రాజెక్టు”ను బుట్టదాఖలు చేయించారు; మంచికార్యము చేయలేకపోయినా పూనుకొన్నారంటే అదీ లేదు; కృష్ణా, గోదావరి జలాలను అచటి ప్రజల అవసరాలు యింకను తీరకముందే వందలకొలది మైళ్ళ దూరానవున్న ప్రాంతానికి తీసుకుపోయేందుకు ఆంధ్రమంత్రులు సమ్మతించడమే కాక, అంత ఉపయోగపడని “కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు” ఉపయోగములను గురించి తప్పుడు ప్రచారము చేస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాల సద్వినియోగానికై తయారైయున్న “రామపాదసాగర ప్రాజెక్టు,” “పులిచింతల ప్రాజెక్టు” స్కీముల ఉపయోగములను గురించి ఆంధ్ర ప్రజలకు శ్రీ వెంకటరామయ్యార్, శ్రీ కె. లక్ష్మణరావు, శ్రీ ప్రకాశం, శ్రీ వెన్నేటి విశ్వనాథం ప్రభృతులు తెలిపితే వారిని దూషించుచున్నారు. సద్యః ఫలితాల నివ్వని కృష్ణా - పెన్నారు ప్రాజెక్టుకై అరవల మెప్పుకు బిడ్డలవలె ప్రచారం చేస్తున్నారని తెలుసు మాత్రము.

ఈ కాంగ్రెసు నాయకులలో ఆంధ్రత్వము మచ్చుకైనా లేదు. నాయకత్వానికి అర్హత లేశమైనా లేదు. మీ దగ్గరికి వోట్లకై ప్రాధేయపడుతూ వచ్చే నాయకమ్మన్యులను గమనించండి.

ఆంధ్ర ప్రజల గౌరవానికి తిలోదకాలిచ్చి, ప్రజాభిప్రాయములను కాలరాచి రాజ్యాంగములో వున్న కొంచెము ధర్మాన్ని కూడ భగ్నంచేసిన కాంగ్రెసు అధిపతులు శ్రీ కళా వెంకట్రావుగారికి మీ వోటు కావాలట. కులతత్వాన్ని ప్రతి ప్రభుత్వ శాఖలోను ప్రవేశపెట్టిన మంత్రివర్యులకు మీ వోటు కావాలట.

అధికారము చేజిక్కిన పిమ్మట తెలుగుదేశాన్ని మరిచిపోయిన శ్రీ సంజీవరెడ్డిగారు మీ వోటుకై పరితపిస్తున్నారట. నెహ్రూను జూచి వీరికి మీరు వోటివ్వాలట. వోటర్లు యీ విషయాలను శ్రద్ధతో గమనించాలి. వీరి ఉదార దృష్టిలో ఆంధ్ర ప్రజలకు ఆత్మగౌరవం అవసరం లేదు. అభివృద్ధి అక్కరలేదు. పారిశ్రామిక అభివృద్ధి జరగవలసిందంతా ఇతర ప్రాంతములోనే. తెలుగు భూములకి కృష్ణ నీళ్లు పారేదానికి ఆనకట్ట కట్టితే ఖర్చు యెక్కువ. వందలకొలది మైళ్లు దూరానవున్న అరవ ప్రాంతానికి నీళ్లు తీసుకుపోతే ఖర్చు తక్కువ. ఆంధ్ర దేశాన్ని ఆంధ్రులకు కాకుండా చేసేందుకు యీ కాంగ్రెసు నాయకులు పనిచేశారు. వీరికి కావలసినదంతా మంత్రి పదవులు. అవి దొరికితే వారు చెప్పినట్లు [illegible].

ఆంధ్ర ప్రజలకు సరియైన, స్వతంత్రమైన అభివృద్ధి కావాలంటే, కృష్ణా గోదావరి జిల్లాలు ఆంధ్ర ప్రజలకు పూర్తిగా ఉపయోగపడునట్లు చేసుకోవాలంటే, ఖనిజ వైభవాన్ని సాధించాలంటే, [illegible] జయించాలంటే, [illegible], [illegible], ధర్మసూత్రాలకి [illegible] ఆంధ్ర ప్రజలు [illegible] అర్పించి అవకాశ విద్యాలయాలు [illegible] పడాలంటే, [illegible] పరిశ్రమలు అభివృద్ధి గాంచవలెనంటే, మీ వోటును సద్వినియోగం చేయాలి.

ఈనాడు ప్రజలను ఓట్లకై ప్రార్థించే నాయకులు ముఖ్యంగా మూడు పార్టీలకు చెందినవారు: కాంగ్రెస్, ప్రజాపార్టీ, లోక్ పార్టీ. మీ [illegible] నిర్లక్ష్యం చేసే కాంగ్రెసుకా మీ వోటు? మీ కోసమై ప్రాణాలను [illegible] ప్రయోజనములేక అర్పించే ఆంధ్రకేసరికా మీ వోటు? [illegible], మహా రాజ్యాలపైనే దృష్టి వుంచియుండే శ్రీ రంగా గారికా మీ వోట్లు? తెల్పుకోండి. మాటలకు మాత్రం భ్రమపడకండి. వ్యక్తుల భూత, వర్తమాన జీవితాలను గమనించండి. ఎవరికి మీ వోటో నిర్ణయించుకోండి. మీ నిర్ణయములో మీ అభివృద్ధి యిమిడియున్నది.

ఈ కాంగ్రెసు మహానాయకులు చేసిన మహాకార్యమేమిటంటే, ప్రజలలోనున్న నైతిక బలమును పాడుచేయడం. కొంతమంది ప్రజలను కూడా తమవలె స్వార్థపరులుగా చేశారు. ఈ స్వార్థపరులు అసత్యమును సత్యమంటూ ప్రచారం సాగిస్తున్నారు; స్వార్థమునకై మానాభిమానాలను కూడ పోగొట్టుకొంటున్నారు; అభిమానమును చంపుకొని, ఆత్మద్రోహం చేసుకొనే యీ వ్యక్తులు సుమార్గులు కారు.

ప్రజల జీవితలక్ష్యం వేరుగావుండాలి. లక్ష్యమును సాధించే మార్గము సక్రమముగా లేకపోతే జీవిత పరమార్థం నాశనమగును. హేయమైన పద్ధతులను తాత్కాలిక స్వప్రయోజనాలకై ప్రజలు అవలంబించకూడదు. ఆత్మశక్తిని, [illegible] శక్తిని ప్రజలు వుంచుకొనవలయును. 'తానాడిందే ఆట, పాడిందే పాట' అనే భావమును ప్రజలు మరచిపోవాలి. మానవునిలో నిగూఢమైన విలువ గ్రహించవలయును. పైపై మెరుగులకు మోసపోకూడదు.

వ్యక్తిత్వముగలిగి స్వయం ప్రకాశమైన ప్రకాశంగారు నేడు రాజకీయ రంగంలో [illegible] ప్రయోగిస్తున్నారు. కలుషితము లేని హృదయమాయనది. నిస్వార్థుడు. తన ఆశయసాధన [illegible] సంగములోకి ప్రజలను ఆహ్వానించగా [illegible] నాయకుడు ఆయన. ప్రజలకోసం [illegible] అర్పించే త్యాగధనులు. ఆయన నిశ్చయాలలో ఎక్కడా [illegible] వుండవు. [illegible] ప్రజల సమస్యలను [illegible], వాటి [illegible] [illegible] [illegible] ఈనాడు [illegible] ప్రజలకు [illegible] నయనాలలో దుఃఖం [illegible] నిలబెట్టుతూ, మహోన్నతంగా ఆత్మగౌరవము పోకుండా చూచుకొంటూ ప్రజాగౌరవమును రక్షించుకొంటూ వచ్చే నాయకుడితడు.

ఈయన నాయకత్వం ప్రజలకు యీనాడు ఎంతైనా అవసరమైంది. ఈయనకు వోటుచేసి ఆయన నాయకత్వన నడిచే పార్టీని బలపరిస్తేనే తప్ప, ఆంధ్రులకు ముక్తి లేదు. ఈ విషయమును గుర్తించుకొని వోటుచేయాలి.

పాకిస్తాన్‌లో మైనారిటీ సమస్య

సామాన్యంగా ఒక దేశములోని మైనారిటీల విషయమై, ఇంకొక దేశంలోని వారు ఆతురత చూపటము ఎక్కడా కనపడదు. కాని ఆ మైనారిటీలు పొరుగు దేశంలో మెజారిటీగల వారయితే పరిస్థితి కొంచెం భిన్నంగా ఉండవలసి వస్తుంది. పాకిస్తాన్‌లోని హిందువుల విషయమై భారతదేశము ఆతురత చూపటము, భారత దేశములోని ముస్లింల బాధ్యత అంతా తమదే నన్నట్లుగా పాకిస్తాన్ మాట్లాడటమూ అనుశ్రుతంగా వస్తున్న ఆచారమయింది.

పాకిస్తాన్‌లోని మైనారిటీ సమస్య అంటే దాదాపు హిందువుల సమస్య అన్నమాటే. హిందువు లక్కడి మైనారిటీలలో మెజారిటీలు. ఇక పాకిస్తాన్‌లో హిందువులంటే దాదాపుగా తూర్పు బెంగాల్‌లోని హిందువు లన్నమాట. కారణమేమిటంటే పశ్చిమ పాకిస్తాన్‌లో హిందువుల సంఖ్య అత్యల్పమయింది.

పాకిస్తాన్‌లోని హిందువులలో [illegible] మెండుకు [illegible] భారతీయులలో [illegible] రాజ్యసమితిలో పోరాడుతున్నారు. ఇటువంటప్పుడు పాకిస్తాన్‌లోని హిందువులకోసం విచారించటం ఒక [illegible]. అంతేకాక [illegible] జంపు [illegible] మాత్రమే అయింది. [illegible] లను, [illegible] ఢిల్లీలోని నాయకుల [illegible] విడదీయగలగటం అసంభవం. అంతేకాక విభజన సమయంలో అల్పసంఖ్యాకుల [illegible] ప్రభుత్వాలు ఒప్పందము చేసుకున్నాయి కూడా. కాబట్టి ఈ విషయంలో జోక్యం కల్పించుకోవటంలో నైతికంగా ఏమీ తప్పు లేదు.

ఈ విభజనమూలాన కొన్ని విషయాలు చాలా తికమకలో పడ్డాయి. విభజన మత ప్రాతిపదిక మీద జరిగిందన్న విషయం నిర్వివాదాంశము. దీనికి విభజనముందు, ఆ తర్వాత జరిగిన కలహాలే సాక్షి. ముస్లింలలో అధిక సంఖ్యాకులు లీగ్‌ను బలపరిచారు. అంటే అధిక సంఖ్యాకులు ద్విజాతి సిద్ధాంతానికి ఒప్పుకున్నా రన్నమాట. కాని హిందువులు మట్టుకు ఈ సిద్ధాంతానికి అంగీకరించలేదు. కాని వీరి ఇష్టాయిష్టాలను అవతలకు తోసి దేశాన్ని విభజించటం జరిగింది. దీనిమూలాన ఏకజాతి సిద్ధాంతానికి అనుకూలత చూపే హిందువులు ఒక్కసారిగా ద్విజాతి సిద్ధాంతాన్ని బలపరిచేవారి రాజ్యంలో పడటం సంభవించింది.

ఇక్కడ ఉన్న ముస్లింల స్థితి వేరు. కారణం భారత ప్రభుత్వం మతానికి సంబంధం లేని రాజ్యాంగాన్ని నెలకొల్పింది. అల్పసంఖ్యాకుల రక్షణ విషయంలో చాలా జాగ్రత్త వహించింది.

కాని పాకిస్తాన్‌లోని హిందువుల స్థితి [illegible]. [illegible] రాజ్యమైన పాకిస్తాన్ ఎడల అతని దృష్టి [illegible] ఎలా ఉండాలి? ఆగస్టు 15 నుంచి అకస్మాత్తుగా పాకిస్తానీగా మారాడు. అంతకు ముందువరకు వ్యతిరేకించిన పాకిస్తాన్‌కి ఒకరాత్రిలో అతనెలా విధేయతను ప్రకటించగలుగుతాడు? ప్రకటించినా అతనిని నమ్ముతారా? కాని భారతదేశంలోని ముస్లింలు ఇంతటి సంకటస్థితిలో పడలేదు. ముస్లింలీగ్‌కు వోటు ఇచ్చిన మద్రాసీ ముస్లింకు పాకిస్తాన్ వచ్చినా, రాకపోయినా తనకు ఒరిగేదేమీ లేదని తెలుసు. అందువల్లనే భారతదేశంలోని ముస్లింలంతా ఒక్కరాత్రిలో ప్లేటు మార్చారు. విధేయత ప్రకటనలు చేశారు. ఇలా చేస్తూనే [illegible] బోటీవారు పాకిస్తాన్‌కు జారుకున్నారు కూడా!

కాని అక్కడి హిందువుల స్థితిని విచారించిన నాయకులు ఒక్కరైనా ఉన్నారా? లేరు. సింధు, బెంగాల్, వాయవ్య రాష్ట్రముల

కాంగ్రెసు నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? ఖాన్ సాహెబ్ వంటి నిజమైన దేశభక్తులు జైళ్ళలో మగ్గుతున్నారు. డాక్టర్ ఛోయిత్రాం గిద్వాని (సింధు పి. సి. సి. ప్రెసిడెంట్) వంటివారు నిర్వాసితులుగా, ఎలాగోలా బ్రతుకుతున్నారు. జాగ్రత్తపడ్డ నాయకులు "స్వతంత్ర భారతదేశం"లో అధికారాన్ని చలాయిస్తూ రెండు చేతులా [illegible] నింపుకుంటున్నారు.

ఇలా ఉన్న పరిస్థితులకు తోడుగా, పశ్చిమ పంజాబ్‌లోని [illegible] అక్కడ హిందువులు పూర్తిగా తుడిచిపెట్టబడ్డారు. ఇక తూర్పు బెంగాల్‌లోని [illegible] అక్కడ కూడా 48 మార్చి ప్రాంతాల్లో జరిగిన ఘోరాలతో అనేకమంది హిందువులు నిర్వాసితులుగా భారతదేశానికి వచ్చారు. దీన్నిబట్టి భారతదేశ ఆర్థిక పరిస్థితి అంతా తారుమారు [illegible] ఉండటం, జనాభా మార్పిడి మొదలైన సమస్యలన్నీ ఉద్భవిస్తూ వచ్చాయి. దీనిని పరిష్కరించేందుకుగాను పండిట్ నెహ్రూ లియాఖత్‌లు ఒక పాక్ట్ చేసుకున్నారు. దీనికి వ్యతిరేకతను సూచిస్తూ డాక్టర్ ముఖర్జీ, కె. సి. నియోగి, జాన్ మత్తయ్‌లు రాజీనామా చేశారు. దీని ఫలితాలు ఎలాగున్నాయో ఆ తరువాత సంఘటనలు ఋజువు చేశాయి.

ఆ సంఘటనలు జరిగిన రోజుల్లో ఢాకాలో ఇండియా హైకమీషనర్ కార్యాలయాన్ని కలకత్తాలో ఉంచాలంటే పరిస్థితులు ఎలాంటివో అర్థం చేసుకోవచ్చు. తర్వాత కొంతకాలానికి పాకిస్తాన్ కాబినెట్‌లోని ఏకైక హిందువు శ్రీ జోగేంద్రనాథ్ మండల్ రాజీనామా ఇవ్వటం సంభవించింది. దీనినిబట్టి లియాఖత్ పాక్ట్ ఎంత "అద్భుతం"గా పనిచేసిందో తెలుసుకోవచ్చు. ఇంతేకాదు. అంబేద్కర్ రాజీనామా యిచ్చి భారతదేశంలోని హరిజనుల పరిస్థితి చాలా ఘోరంగా ఉందంటూ ఒక ప్రకటన చేస్తే, దానికి మండల్ సమాధానమిస్తూ పాకిస్తాన్ హిందువులందరి పరిస్థితి ఇంతకంటే ఘోరంగా ఉందని పేర్కొన్నాడు.

అప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని, కల్లోల కారణాలు విచారించేందుకుగాను నియమించింది. తూర్పు బెంగాల్ అసెంబ్లీలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ వసంత కుమారదాసు దాని ముందు సాక్ష్యమిస్తూ ఇలా చెప్పాడు: "హిందువులందరిని అన్ని విధాలా అణగద్రొక్కేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. చరిత్రనుంచి హిందూ పీరియడ్‌ను పూర్తిగా తీసివేశారు. ఒకరోజు హజారీబాగ్ క్రిమినల్ కోర్టులో అగ్ని ప్రమాదం జరిగింది. ఇది ఫిబ్రవరి 12న జరిగింది. దీని హిందువులు పెట్టి ఉంటారని కొందరన్నారు. అక్కడే వున్న సురేష్ విశ్వాస్ అనే ఎం. ఎల్. ఎ. ఆ అనుమానం [illegible]. దీనికి గాను అతనిని [illegible]."

కాని ఇవన్నీ గత సంఘటనలు. మళ్ళీ ఇదే కార్యక్రమాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం అమలులోకి తీసుకురావాలని చూస్తున్నది. ఈ [illegible] హిందూ స్త్రీలను అపహరించటం, ఆస్తులను దోచటం, బలాత్కారంగా "ఇస్లాం మతం" స్వీకరింపచేయటం జరుగుతూ ఉంది. ఈ దురంతాలని [illegible] పాకిస్తాన్ తూర్పు బెంగాల్ అసెంబ్లీ నుంచి శ్రీ గిరీశ్‌చంద్ర భట్టాచార్య రాజీనామా చేశాడు.

ఈ సందర్భంలో భారతదేశంలో ఎన్నికల [illegible] రేగింది. మహా నాయకులు అనేకమంది పర్యటన చేస్తున్నారు. వారిలో ఒక నాయకుడు భారతదేశము ఒక జాతి సిద్ధాంతాన్ని బలపరుస్తుంది అని ప్రచారం చేస్తున్నారు. ఆ నాయకుడే మత ప్రాతిపదికమీద (ఇప్పుడు కాదంటున్నా) దేశాన్ని విభజించిన వారిలో ఒకడు. మరి ఆయన మాటల ప్రకారం పాకిస్తాన్‌లోని హిందువులంతా, ఒక జాతి సిద్ధాంతాన్ని బలపరుస్తున్నారు కాబట్టి, భారతదేశంలోకి రావాలని వుంటుందికదా! దానికి ఆ నాయకుడు అంగీకరిస్తాడా!

ఇక ఇప్పుడు సింధులో ఉన్న హిందువులను కూడా నాశనం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నట్టు వార్తా పత్రికలద్వారా తెలుస్తుంది. అనేకమంది హిందువుల ఆస్తులను బలవంతాన ఆక్రమించటము జరుగుతుంది. సింధు అసెంబ్లీలో సేఠ్ సుఖదేవ్ ఉద్ధవదాస్ ఈ విషయాన్ని గురించి ఒక తీర్మానాన్ని ప్రవేశపెడితే స్పీకర్

దానిని త్రోసివేశాడు. దీనిమీద ఉద్ధవదాస్ మాట్లాడుతూ ప్రభుత్వము హిందువులందరిని "పోబోతున్న శరణార్థులు"గా లెక్క వేస్తుందని చెప్పాడు.

ఇంకొక సభ్యుడు శ్రీ ధీరేంద్రనాథ్ దత్ దీనిని బలపరుస్తూ ప్రభుత్వము కల్పిస్తున్న పరిస్థితుల ద్వారా హిందువులంతా తప్పకుండా వెళ్ళిపోవాలని వస్తుంది అని అన్నాడు.

ఈ విధంగా ఒక నిర్ణీత కార్యక్రమం ద్వారా పాకిస్తాన్ తన మైనారిటీ సమస్యను లేకుండా చేసుకుంటుంది. సిలోన్‌లోని భారతీయుల విషయమై పాటుపడే ప్రభుత్వము, కోటి [illegible] రాజ్యమైన పాకిస్తాన్‌లోని [illegible] విషయమై ఎందుకు శ్రద్ధ తీసుకోవటం లేదో [illegible].

ఆంతర్యంలో పార్టీల ఎత్తులు

రాబోయే ఎన్నికలకోసం పార్టీలూ, వీటితో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారత దేశానికి సన్నాహముమ్మరంగా తయారవుతున్నారు. ఈ ఎన్నికల కొరకు ఇంత కోలాహలం పడటానికి కారణం లేకపోలేదు. ఎన్నికలలోనే కొత్త రాష్ట్రాలలోనైనా మెజారిటీ వస్తే ఆ రాష్ట్రాలలో తమ తమ [illegible] కార్యక్రమాలు అమలు చేసుకొని తద్వారా తమ పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవచ్చునని [illegible] కారణం [illegible] మేమిటంటే [illegible] పార్టీ ప్రభుత్వంలో ఏమేమి మంచి కార్యాలు చేయగలదో ప్రజలకు చూపి తద్వారా ప్రచారం పొందాలని [illegible] పార్టీల ఉద్దేశాలు.

ఈ కాంగ్రెసు పార్టీ విషయానికి వస్తే ఇది నాటి ప్రభుత్వాన్ని [illegible] ప్రస్తుత [illegible]. కనుక దీనిని మరొక దృష్టితో చూడవలసివుంటుంది. అసలు కాంగ్రెసు వారి ఉద్దేశమేమిటంటే, తాము పదవుల్లో వున్న కాలంలో దేశాన్ని ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించలేకపోయామని, తద్వారా వారికి వచ్చిన అపకీర్తిని మళ్ళీ పదవుల్లోకి తామే వచ్చి ఆ అపకీర్తిని రూపుమాపుకోవాలనని వారి కుతూహలం. ఇదే ప్రధానమైన ఆశయమైతే బాగుండేది. కాని మళ్ళీ పదవుల్లోకి వచ్చేందుకై వీళ్ళు చేసిన అన్యాయాలు నిమ్నజాతి వర్గాల [illegible] మొదలు [illegible] జాతి తాల [illegible] వేలకు వేలుగా ప్రత్యక్షంగా తాండవిస్తున్నాయి! ఇటీవల కొన్ని ప్రదేశాల్లో జరిగిన జిల్లాబోర్డు మునిసిపల్ ఎన్నికలలో వీరు జరిపిన కుంభకోణాలు, వీరు ప్రచారం చేస్తున్న ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చేవిగా వున్నవి. అంతేగాక [illegible] నిర్ణయించటంలో మిగిలిన పార్టీల [illegible] తప్పుడు మార్గాన్ని త్రొక్కారు. [illegible] ప్రవేశించి [illegible]. ఒక ఇంగ్లీషు దినపత్రిక [illegible] మద్రాసు ఇండియన్ [illegible] వున్న అన్ని సెక్షన్లు మొత్తం [illegible] ఒకసారి చెందినవారన్నారు. [illegible] అన్యాయాలు ఎందుకు జరగవలసి వచ్చిందంటే దానికి కాంగ్రెసులో ఉన్న ప్రముఖులు [illegible] మరోపార్టీలో [illegible] గా నిలబెట్టటం జరిగింది. [illegible] నిర్ణయంలో సరియైన మార్గం [illegible] లేకపోయామని కాంగ్రెసు అధ్యక్షుడు పండిత నెహ్రూ మహాశయుడే అభిప్రాయం వెలిబుచ్చాడు. ఈ పరిస్థితిలో [illegible] ఒక [illegible]గా [illegible] పడాలని ప్రయత్నిస్తున్నారు. ఇటీవల బొంబాయి నగరంలో సోషలిస్టులు కొందరు కలిసి ఎన్నికల ప్రచారానికై [illegible] కొంటున్నారు. ఈ సందర్భంలో కాంగ్రెసువారు జరిపిన [illegible] మనం మరిచిపోలేము. ఇంకా వీరు జరుపబోయే కుంభకోణాలు,

అనాగరికమైన ప్రయోగాలు కొద్ది రోజులలోనే బయట పడగలవు. పరిస్థితులు విషమించితే ఆచార్య కృపలానీ చెప్పినట్లు విప్లవం తప్పదేమో ననిపిస్తుంది. ఏమైనప్పటికీ, కాంగ్రెసువారు తప్ప దేశంలోని మిగతా నాయకులంతా ఎన్నికలు సక్రమంగా జరిగే సూచనలు లేవని చెప్పుతున్నారు. అయినా కొంచెం ఓపికపట్టి వీరి ప్రవర్తన ఎలావుంటుందో చూడాలి.

పోతే కమ్యూనిస్టు పార్టీని ఇంకొక కోణం నుంచి పరిశీలించాలి. ఎందువల్లనంటే వీరు ప్రభుత్వాన్ని వశపరచుకొనేది ప్రజల వోట్లద్వారా కాదు. విప్లవం పేరుతో హింసా మార్గాన్ని అవలంబించి కొన్ని లక్షల ప్రాణాల్ని బలిగొన పోవటం వీరి ప్రధానాశయం. సమయానుకూలంగా ఎన్నికలకు వీరు కూడా నిలబడుతున్నా. వీరి ప్రధాన ఆశయంమాత్రం హింసాయుతమైన విప్లవమే. ఒక వైపు శాంతి ప్రకటనలు చేస్తూ మరొకవైపు వీరు జరుపుతూన్న హింసాకాండ మరపురానిది. వీరు చెపుతాన్న శాంతి, నల్లగొండ, గుంటూరు, కృష్ణా మొదలగు జిల్లాలలో ఎలా తాండవించినదో తెలియనిది కాదు. ధనికవర్గం సాకుగా సామాన్య ప్రజల గొంతులు నరికారు. కడుపులో కుమిలిపోతూ కష్టించి పండించుకొన్న పైరులపై ఆశలు పెట్టుకున్న రైతుల పొలాల్లో నిప్పుపెట్టి పండిన పంటను నిలువునా భస్మంచేశారు. ఇంతవరకూ వీరు చేసిన కిరాతక చర్యలతో వీర ప్రజానీకానికి కడుపు మండింది. మళ్ళీ అవకాశం దొరికిందని వీరు కూడా ఎన్నికలలో నిలబడుతున్నారు. ప్రజలను మోసగించాలని కల్లబొల్లి ప్రచారాలు సాగించబోతున్నారు. ఎన్ని ప్రచారాలు చేసినప్పటికీ ప్రజలింకా వీరు చేసిన ఘోర హింసాకాండను మరచిపోలేదు. జరుగనున్న ఎన్నికలలో వీరికి ప్రజలే తగినట్లుగా బుద్ధి చెప్పగలరు.

ఇక స్వతంత్రులు. వీరికి ఒకనియమావళిగాని ప్రణాళికగాని లేదు. ఇలా స్వతంత్రులుగా పోటీ చేస్తున్నవారిలో కొద్దిమందికి మంచి భావాలున్నా, ఎక్కువమంది మాత్రం ఎన్నికలను వ్యాపారంగా మార్చ దలచుకొన్నవారే. వీరి కత్తికి రెండు వైపుల పదునుగలదు. ఏ పార్టీవారు గెలిచినా అందులో చేరుటకు సిద్ధమే. కనుక ఏవో కొన్ని విపరీత పరిస్థితుల్లో తప్ప సామాన్యంగా వీరిని నమ్మటం మంచిది కాదు.

ఇక పార్టీల మానిఫెస్టోలు చూస్తే దాదాపు అన్నీ ఒకే జాతికి చెందినవేమో ననిపిస్తున్నవి. కాంగ్రెసు మానిఫెస్టోలు పండు ఒలిచి చేతిలో పెట్టినట్లుగా వున్నది. సోషలిస్టు మానిఫెస్టోలో వెంటనే పరిశ్రమలను జాతీయంచేసి మూడు రోజుల్లో భారతదేశాన్ని భూతల స్వర్గంగా మార్చగలమని వున్నది. జనసంఘం మానిఫెస్టో విశ్వకంటే తక్కువ తినకపోయినా ముఖ్యంగా స్త్రీజాతి స్వాతంత్ర్యానికి తోడ్పడి నేటి సమస్యల నన్నిటిని అతి సులభంగా పరిష్కరిస్తామని వుంది. భావప్రకటనా స్వాతంత్ర్యం మరల పునరుద్ధరింపబడునని గూడ వున్నది. కమ్యూనిస్టులు మాత్రం తమ ఇరువది ఏడు పేజీల మానిఫెస్టోలో మొదటి పదిహేను పేజీల్లో కాంగ్రెసు ప్రభుత్వమును దూషించటం తప్ప మరేమీ లేదు. తర్వాత ప్రజాస్వామికమైన ప్రజారాజ్యాన్ని స్థాపించెదమని వ్రాశారు. అంతా బాగానేవుంది. కాని ప్రజారాజ్యాన్ని స్థాపించుటకు ఏయేమార్గాలను అవలంబించెదరో తెలియజేయలేదు. ఇవే జరుగబోయే ఎన్నికలలో గమనించవలసిన రహస్యాలు. ఈ పరిస్థితుల్లో ప్రజానీకం తమ వోటును ఎవరికి వెయ్యాలో సమగ్రంగా పరిశీలించాలి. చేయిజారితే మాత్రం లాభం లేదు. ఒకనాడు వేసిన వోటుకోసం ఐదు సంవత్సరములు ఎందుకిచ్చితిమా అని విచారించాలి. కనుక ప్రజానీకమంతా జాగ్రత్తగా వుండాలి.

మానవ శరీరంలో మాదిరే ప్రభుత్వంలో కూడా శిరస్సునుంచి ఆరంభమై క్రిందికి వ్యాపించే వ్యాధి చాలా ప్రమాదమైనది.

ఆహార సమస్య : సంతాన నిరోధం

తుర్లపాటి వెంకట కుటుంబరావు

ఇటీవల పత్రికలలో “సంతాన నిరోధం” గురించి చర్చలు జరుగుతున్నవి. కొందరు సంతాన నిరోధం ఏదో ఒక రూపంలో అవసరమని వాదిస్తున్నారు, మరి కొందరు సంతాన నిరోధాన్ని ఖండిస్తూ, దానిని ప్రతిపాదిస్తున్నవారిని అభివృద్ధి నిరోధకులని నిందిస్తున్నారు. నిజానికి, ఈ సమస్యను సిద్ధాంతాల దృష్ట్యా కాని, సంకుచిత మతాచారాల దృష్టితో కాని కాక, వాస్తవిక పరిస్థితులదృష్ట్యా ఆవేశకావేశాలవిడనాడి పరిశీలించవలసివున్నది.

ఈ సమస్య కేవలం ఇండియాకు సంబంధించింది మాత్రమే కాదు. ఇది ప్రపంచ పరివ్యాప్తమైన సమస్య. తల్లుల ఆరోగ్యం, బలహీన సంతాన జననం మున్నగు విషయాలను అలా వుంచి, నానాటికీ విపరీతంగా వృద్ధి చెందుతున్న జనాభా పెరుగుదల దృష్ట్యా, మానవుని మనుగడకు అత్యవసరమైన ఆహారోత్పత్తి దృష్ట్యా ఈ సమస్యను పరిశీలిస్తే సంతాన నిరోధం అనునది మానవ జీవితంలో యెంత ప్రాముఖ్యమైనదో బోధపడుతుంది.

ప్రపంచ జనాభా ప్రతి మూడు సెకండ్లకు ఇద్దరు చొప్పున పెరిగిపోతున్నదని ప్రపంచ విజ్ఞాన సమితి మాజీ డైరెక్టరు-జనరల్ మిస్టర్ జూలియన్ హక్స్‌లీ అంచనా. అనగా ప్రపంచ జనాభా రోజుకు సుమారు 57,600 చొప్పున పెరుగుతున్నదన్న మాట. ఒక రోజులో పుట్టే ప్రపంచ జనాభా ఒక పెద్ద పట్టణంగా పరిగణింపదగినంతగా వుంటున్నదన్న మాట. ఇక, ప్రత్యేకంగా కొన్ని దేశాల జనాభా పెరుగుదల పరిస్థితిని పరిశీలించే పక్షంలో సోవియట్ రష్యాలో సంవత్సరానికి 30 లక్షల చొప్పున, జపాన్‌లో 27 లక్షల చొప్పున, చైనాలో 50 లక్షల చొప్పున జనాభా పెరిగిపోతున్నది. ఈ విధంగా ప్రపంచ జనాభా 1931లో 85 26,37,000 వుండగా, 1941 వచ్చేసరికి 38,89,98,000 వున్నది అనగా 10 సంవత్సరాలలో ఇండియా జనాభా - సంవత్సరానికి 36 లక్షల 36 వేల చొప్పున- 3 కోట్ల 63 లక్షల 61 వేలు పెరిగిందన్నమాట. దేశ విభజనానంతరం 1948లో ఇండియా జనాభా 34 కోట్ల 70 లక్షలు వుంటుందని ఇండియా ప్రభుత్వం వారి అంచనా. కాగా, 1951 వచ్చేసరికి ఇండియా జనాభా 35 కోట్లకు పైగా వున్నది.

అయితే, ఇక్కడ ఒక విషయం వున్నది. ఈవిధంగా జనాభా అనుదినం పెరిగిపోతున్నందువల్లనే మనకు ఆహార క్లిష్టత ఏర్పడిందని అసమర్థులైన మన ప్రభుత్వాధికారులు చెబుతారు. ఇదిమాత్రం పూర్తిగా అసత్యం; అసంబద్ధం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారోత్పత్తి చేయడం అసాధ్యం కాదు. ప్రతి సంవత్సరం వృద్ధి చెందుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారధాన్యాల ఉత్పత్తి ఎలా చేయవచ్చునో అమెరికా, చైనా, రష్యా, జపాన్ల చరిత్రలు మనకు చెబుతున్నవి. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారధాన్యాల అధికోత్పత్తి జరగడానికి మన ప్రభుత్వాధికారులు ఏమిచేశారు? కోట్ల కొలది రూపాయలు అధికాహారోత్పత్తి ఉద్యమానికి వ్యయం చేయబడినవి. కాని, ఏమి ఫలితం కలిగింది? యుద్ధానికి పూర్వం సాగులోవున్న ఒక కోటి ఎకరాల భూమి నేడు బంజరుగా పడివున్నదని కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖవారి అంచనా. 1939లో ఆహార ధాన్యాలు పండించబడిన అనేక వేల ఎకరాల భూమిలో నేడు వాణిజ్య పంటలు పండించబడుతున్నవని మద్రాస్ ప్రభుత్వ ఆర్థిక సలహాదారు నివేదిక. కనుక, జనాభా పెరుగుదలకు అనుగుణంగా, వ్యవసాయ సంస్కరణలద్వారా కాని, ఆధునిక వ్యవసాయ విధానాల ద్వారా కాని అధికాహారోత్పత్తిని సాధించలేకపోయిన మన ప్రభుత్వాధికారులకు జనాభా పెరుగుదలయే ఆహార కొరతకు కారణమని చెప్పడానికి హక్కు లేదు.

అయితే, ఇక్కడ ఒక విషయాన్ని ఆలోచించాలి. జనభా పెరుగుదలకు అనుగుణంగా ఆహారోత్పత్తిని సాధించడం ఏ దేశానికైనా ఎంత కాలం సాగగలదు? అలా ఎంత కాలమని? జనాభా విపరీతంగా పెరిగిపోతూ వుండడం, అందుకు అనుగుణంగా అధికాహారోత్పత్తి చేసే నిమిత్తం వ్యవసాయానికి యోగ్యమైన భూమి యావత్తూ సేద్యం చేయబడడం జరుగుతుంది. కాని, విపరీతంగా పెరిగిపోతున్న జనాభాకు తగినట్లుగా భూపరిమితి కూడా పెరగదు కదా? కనుక ఒకనాటికి ఈ ప్రపంచ జనాభా అత్యధికమై పోవడం, వారికి చాలిన భూమి లేకపోవడం. అప్పుడువారు అత్యంత విషమ స్వరూపం ధరించగల ఆహార కొరత ఎదుర్కొనవలసి రావడం జరుగుతుంది. అయితే ఆ "ఒకనాడు" అనేది ఎప్పుడోగాదు. రోజుకు సుమారు 60వేల వంతున పెరుగుతున్న ప్రపంచ జనాభాను [illegible] కూడా సంవత్సరానికి సుమారు [illegible] లక్షల వంతున వృద్ధిచెందుతున్న ఇండియా జనాభాను పరిశీలిస్తే ఆ "ఒకనాడు" త్వరలోనే వచ్చే సూచనలు కనిపిస్తున్నవి. కనుక విపరీతంగా పెరిగిపోతున్న ఈ జనాభా వృద్ధిని ఏదో రూపంలో అరికట్టకపోతే, ప్రపంచం త్వరలో పెక్కు విషమ సమస్యలను ఎదుర్కొనవలసిరావడం తథ్యం. అందుచేత, సంతాన నిరోధ పద్ధతుల ద్వారా జనాభా విపరీత పెరుగుదలను "కంట్రోల్" చేయడం అత్యవసరం.

ఇక్కడ మరొక విషయాన్ని గమనించాలి. జనాభా విపరీతంగా పెరుగుతున్న దేశాల వైశాల్యాన్ని బట్టి ఇండియా వైశాల్యం బహుస్వల్పం. అందువల్ల జనాభా అధికమై, భూపరిమితి తక్కువ కావడమనే విషమ సమస్యను అన్ని దేశాలకంటె ఇండియాయే ముందుగా ఎదుర్కొనవలసి వస్తుంది. ఉదాహరణకు, సుమారు 47 కోట్ల జనాభా కలిగి సంవత్సరానికి 50 లక్షల వంతున జనాభా వృద్ధిచెందుతున్న చైనా వైశాల్యం 33 లక్షల 66 వేల చదరపు మైళ్లు కాగా, సుమారు 20 కోట్ల జనాభా కలిగి, సంవత్సరానికి 30 లక్షల వంతున జనాభా వృద్ధి పొందుతున్న సోవియట్ రష్యా వైశాల్యం 81 లక్షల 73 వేల చదరపు మైళ్లు కాగా, 35 కోట్లకు పైగా జనాభా కలిగి, సంవత్సరానికి 50 లక్షల వంతున జనసంఖ్య పెరుగుతున్న ఇండియా వైశాల్యం సుమారు 13 లక్షల చదరపు మైళ్లు మాత్రమే. కనుక, సంతాననిరోధం ఇండియాకు మరింత ముఖ్యావసరం.

ఇది అభివృద్ధినిరోధక సూచన అని కొందరు విమర్శించవచ్చు. కాని, అట్టివారి వాదం [illegible] దూరంగా వుంటేగాక; [illegible] కూడా. వారు పరిస్థితులను గుర్తించకుండా మనం సాధించగలిగే అభ్యుదయము కూడా [illegible]. అయినా, జనాభా పెరుగుదలను పూర్తిగా అరికట్టాలని చెప్పడంలేదు కదా! అది అసాధ్యం, అనారోగ్యం కూడా. కనుక, విపరీతంగా పెరిగిపోతున్న మన జనాభాను సంతాననిరోధ పద్ధతుల ద్వారా కొంతవరకు పరిమితం చేయాలి.

ఈ సందర్భంలో ప్రపంచ [illegible] సంస్థ [illegible] డాక్టర్ అబ్రహామ్ స్టోన్ చెప్పిన సలహా [illegible] ఆరోగ్యంగా కనపడుతున్నది. "[illegible] కాల విసర్జన" అనే ఈ పద్ధతి వల్ల ప్రయోజనం కాని, మతసంప్రదాయ బద్ధులైన అమాయక ప్రజలలో [illegible] అసంతృప్తి [illegible]. కాని తేలికగా జనాభా విపరీత పెరుగుదల [illegible]గా కంట్రోల్ చేయవచ్చు. కనుక, డాక్టర్ స్టోన్ చెప్పిన "[illegible]" [illegible] కాల విసర్జన పద్ధతి)ని గురించి ప్రభుత్వం విశేషంగా ప్రచారం చేయడం అవసరం.



ప్రపంచాన్ని శాంతియుతంగా వికమత్యంతో నడపగల ధీమంతులు రాజకీయవేత్తలు కాకుండా రచయితలుగా ఉండిపోవడం మన దురదృష్టం.

సీరియల్ నవల

కీలుబొమ్మలు

జి. వి. కృష్ణరావు

(క్రిందటి సంచిక తరువాయి)

6

అమ్మాయమ్మగారంటే ఆడవాళ్ళకే కాదు, ఆ చుట్టుపట్ల మూడు జిల్లాలలోను పేరెక్కింది. నాలుగుసార్లు లాఠీ దెబ్బలు తిన్నది. ఆరుసార్లు జైలుకు వెళ్ళివచ్చింది. ఆమె పనిచేయని ఉద్యమమంటూ లేదు. హరిజన ఉద్యమం, సూత్రయజ్ఞం, ఉప్పు సత్యాగ్రహం, విదేశ వస్త్ర దహన బహిష్కారాలు. హిందీ ప్రచారం మొదలైన అన్ని ఉద్యమాలలోను పనిచేసింది. పవిత్ర భారతనారి త్యాగశీలాన్ని, దేశసేవా ధురంధరతను, సూక్ష్మ గ్రాహిత్వాన్ని తెలుసుకోవాలంటే ఆమె చరిత్రకంటె ప్రబల నిదర్శనం వేరే అవసరంలేదు.

ఆమె ఎంత క్లిష్ట విషయాలనైనా ఇట్టే తేల్చివేస్తుంది. ఇప్పుడున్న సమస్యలను రాజకీయవేత్తలు, ఆర్థిక నిపుణులు, సాంఘిక సంస్కర్తలు, శాస్త్ర విశారదులు, డాక్టర్లు, లాయర్లు ముఖ్యమైన సూత్రాల అర్థం సాకల్యంగా తెలుసుకోకపోవటంవల్లనే పరిష్కరించలేక తలలు బద్దలు చేసుకొంటున్నారు. అర్థం చేసుకొంటే ఈ సమస్యలు తలయెత్తనే యెత్తవు. ఆ సూత్రాలలో మొట్టమొదటిది; అభారతీయాలన్నీ వెంటనే బహిష్కరించాలి. యంత్ర పరిశ్రమలు, పాశ్చాత్యవిద్యలు, సంప్రదాయాలు పనికిరావు. ఇవి నిషిద్ధాలైతే దేశంలో నిరుద్యోగత్వం, కార్మిక సమస్యలు, సాంఘిక సమస్యలు ఉండవు. రెండవ సూత్రం స్వయం సంపూర్ణత. ప్రతి ఒక్కడు తన పనులన్నీ తానే చక్కబెట్టుకోవాలి. అప్పుడు ఎచ్చులొచ్చులు లేక సంపూర్ణ ప్రజాస్వామ్య మేర్పడుతుంది. మూడవ సూత్రం వ్యక్తులకంటె సమాజం దేశం గొప్పవి. దేశంకోసం, సమాజంకోసం ప్రతి ఒక్కడు సంపూర్ణ త్యాగం చేయాలి. అలా చేస్తున్న నాడు దేశం గొప్పదౌతుంది. దేశంలో వ్యక్తులు బాగుపడతారు. "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అన్న వాక్యంలో అర్థం లేదు.

ఈ సూత్రాలను అమ్మాయమ్మగారు అక్షరాల అనుసరిస్తూ ఉన్నదని చెప్పాలి. జైలులోనుంచి బయటికి వచ్చినది మొదలు ఆమె చందాలు పోగుచేసి హరిజనాశ్రమం నెలకొల్పి సాగిస్తూ ఉన్నది. ఈనాడు వందమంది వరకు బాలబాలికలు ఆశ్రమంలో శిక్షణ పొందే అవకాశం ఉన్నదంటే ఆ కృషి అంతా ఒక్క అమ్మాయమ్మగారిదే నని చెప్పాలి. ప్రభుత్వం ఆమెపై నున్న అభిమానం కొలది ఇస్తున్న ప్రత్యేకపు గ్రాంట్లు ఏమీ లేవు. తానే స్వయంగా చుట్టుపట్ల గ్రామాలన్నీ తిరిగి విరాళాలు వసూలు చేసుకొనివచ్చింది. ఆశ్రమ స్థలం కూడా విరాళం ద్వారా వచ్చిందే. ఆమె అంటే, ఆ ఉద్యమమంటే గిట్టనివారు ఏమేమో అనుకుంటారు. అవంతా నమ్మటానికి వీలులేదు.

కావాలనుకుంటే రాజకీయ బాధితురాలుగా ఐదెకరాల పొలం సంపాదించి ఉండేది. కాని ఆమె దరఖాస్తు కూడా పెట్టలేదు. అలాంటి వ్యక్తి హరిజన విద్యార్థుల వసతిభవనం కోసం సంపాదించిన సిమెంటు, ఇనుము మొదలైనవాటిలో చాలవరకు బ్లాకు మార్కెట్లో అమ్మింది. లాభం సంపాదించిందంటారు. ఇరవై పుట్లు పండి యింటికి వస్తుంటే ప్రభుత్వానికి కొన్ని బస్తాలు అప్పగించిందో కనుక్కొమంటారు. ఆమె చెల్లెలి పేర బ్యాంకులో ఎంత నిలవవుందో లెక్కలు తేల్చుకోండి అంటారు.

ఇవన్నీ ఏమాత్రం నమ్మటానికి వీలులేదనే చెప్పాలి. కాకుంటే ప్రతి వార్షికోత్సవం ఏ హైకోర్టు న్యాయమూర్తో, ఏ ప్రముఖ మంత్రో లేక ఏ భారత ప్రధాన నాయకుడో వచ్చి ఎందుకు జరుపుతాడు? పాడులోకం! ఓర్వలేని లోకం! ఎంత ఉదాత్తకార్యక్రమైనా స్వార్థం, సంకుచితత్వం అధర్మం ఆపాదిస్తుందే తప్ప మంచిని మెచ్చుకోలేదు గదా. దీనికి ఎప్పుడు నివృత్తి కలుగుతుందో.

ఆమె వ్యక్తిగత జీవితాన్ని గూర్చి చెప్పే కథలకు అంతేలేదు. పనిగత్తెచేత కాళ్లు పిసికించుకొంటుందట. మాలవాళ్లకు సరిగా కూలీ నాలీ ఇవ్వదట. ఒకసారి ఇంట్లో చెల్లెలి నెక్లేసు కనిపించలేదట. జీతగాడిమీద అనుమానం కలిగి కమసాలి దుకాణంలో పటకారు తెప్పించి, గోళ్లు ఊడి వచ్చేదాకా తొడలు మెలిపెట్టించిందట. అక్కడికీ చెప్పకపోతే నెత్తురు కక్కేదాకా కొట్టించిందట. ఆ దెబ్బలకు తాళలేక వాడి దగ్గర దాచాను, వీడిదగ్గర దాచాను అని చెప్పాడు. తీరా వాళ్లను కనుక్కుంటే ఏమీ ఎరగరు. ఆ తరువాత అది ఇంటిలోనే ఉన్నదని తేలింది. ఇవన్నీ నమ్మటం ఎలా? కొంతకొన్ని ముళ్లున్నవని చెడ్డదనలేము. అమ్మాయమ్మలో ఒకటి రెండు చెడ్డ గుణాలు ఉన్నవే అనుకుందాము. అంతమాత్రం చేతనే లోకంలో ప్రసిద్ధి వహించి ప్రతిపనీ చెడ్డదని ఎలా అనటం? మానవుడికి ఏ తప్పు లేకపోయినా కనీసం పుట్టుమచ్చైనా ఉంటుంది.

అమ్మాయమ్మగారికి చంద్రశేఖరం సంగతి తెలుసు. పూర్తిగా చితికి పోయాడు. దానికి అంతకూ కారణం అభారతీయ ప్రవర్తనమే. ఎప్పుడైనా ధర్మం నెగ్గుతుంది కాని, అధర్మం నెగ్గుతుందా? ఫోర్జరీ వ్యవహారంలో కూడా దోషుడు చంద్రశేఖరమే కావాలి. డబ్బు కక్కుర్తి ఉన్నవాడు శేఖరమే కాని, పుల్లయ్య కాడు. పుల్లయ్య చేతిలో పదివేలకు పైగా మెదులుకున్నది. అది అలా ఉంచి పుల్లయ్య తండ్రి, తాత, బంధువులు నిజాయితైన రైతులు. రైతు గొంతుకోసినా అబద్ధమాడడు. ప్రాణాలు పోతున్నా సత్యానికి నిలబడతాడు. నిజంగా పుల్లయ్య అక్రమానికి ఒడిగడితే అతని పని మూడు పూవులు ఆరు కాయలుగా ఎలా ఉంటుంది? ధర్మమే జయిస్తుంది కాని, అధర్మం జయించదు కదా. కాబట్టి పుల్లయ్య నిరపరాధి.

అమ్మాయమ్మగారికి లలిత జ్ఞాపకం రాగానే దుఃఖం పొంగి పొర్లింది. ఎలాంటి గతి పట్టింది! చితికిన సంసారం! ముగ్గురు కాదు నాలుగో పిల్లాడు కూడ పుట్టాడు. పిల్లల్ని అవతలికి ఇవతలికి తీసేవాళ్లులేరు. పాపం చినిగిన పాతలు కట్టుకొని ఇంతి పూసుకొని తిరుగుతున్నారు. వాళ్లకు వేళకు అన్నపానాలు లేవు. కే[illegible]లేదు. అలాంటి వాళ్లను ఆదుకోవానికి కాకపోతే ఆశ్రమం దేనికి? పెద్ద పిల్లల సిద్ధాన్నీ ఆశ్రమంలో చేర్చుకుంటే లలితకు కొంత తేలిక అవుతుంది. సంసారంలో పాతుకొని ఉన్న అప్పుల శనిని తొలగించటానికి మార్గం ఏర్పడుతుంది. రైతులు కూడా తమ పిల్లలను ఆశ్రమానికి పంపిస్తారు, వర్ణ విభేదాలు మాని. అన్నివర్గాల పిల్లలు ఒకేచోట చదువుకోటం, ఒకేచోట కుడిచి ఆడుకోవటం ఇవన్నీ ఏకమతానికి, వర్ణ విభేద నిర్మూలనకు తోడ్పడుతాయి. ఇంతేకాదు కూలి నాలి జనానికి ఆశ్రయం కలుగుతున్నది. తాను వాళ్ళకు చేసిన అపకారమేమీ లేదు. తెలియదు. శేఖరం పిల్లలు ఆశ్రమంలో ఉంటే వాళ్ళకు తనమీద ఉన్న అభిమానంలో కొంతలో కొంతైనా తన కృషిమీద ప్రసరిస్తుంది. ఇవాళ లోకమంతా ప్రజాభిప్రాయం మీదనే నడుస్తున్నది.

ఆమె కష్టమ సంచి పట్టుకొని బయలుదేరింది. పాడు దేవుడు ఆమెకు స్థూల శరీరం ఇచ్చాడు. తనాబీలాగా ఉంటుంది. స్త్రీ సహజమైన మిట్ట పల్లాలు ఎక్కడా లేవు. మెల్లగా రబ్బరుపంత్రం లాగా దొర్లుకొంటూ, దొర్లుకొంటూ వెళ్ళింది. లలిత అప్పటికే నిద్ర [illegible] లైనది. కాని దుఃఖం వదలలేదు. పాపను పక్కలో వేసుకొని మంచంలో పండుకొన్నది. లేచే సత్తువలేక హీనస్వరంతో అమ్మాయమ్మగారిని పక్కన ఉన్న కుర్చీలో కూర్చోమన్నది. పాత కుర్చీ కిరకిరలాడింది.

వాల్చిన మంచాలు వాల్చినట్లుగానే ఉన్నాయి. ప్రక్కగుడ్డలు పాతపీలు అక్కడొకటి అక్కడొకటి పడేసి ఉన్నాయి.

టేబిలుమీద చిందరవందరగా పుస్తకాలు చిత్తుకాగితాలు ఉన్నవి. ఆడపిల్ల ఒక మూల కూచుని అచ్చంగాయలు ఆడుకుంటున్నది. చిన్నవాళ్ళిద్దరూ గుప్‌గుప్ కూ, గుప్‌గుప్ కూ, గుప్‌గుప్ కూ అని అరుస్తూ ఇంట్లో అటూ యిటూ పరిగెత్తుతున్నారు. అమ్మాయమ్మగారికి ఒళ్ళంతా పేలు పారాడినట్లయి ఆ వికారాన్ని పూర్తిగా అణచివేసుకొన్నది.

ఆమె జాగ్రత్తగా లలిత తలిదండ్రుల పూర్వస్థితిని పొగడింది. చంద్రశేఖరం చదువు సంధ్యలను, తెలివితేటలను మెచ్చుకున్నది. ఇప్పుడు వచ్చిన కష్టాలకు లలితతో పాటు కన్నీరు పెట్టింది. "ఆఁ. చీకటి రోజులే కావమ్మా! కొన్ని రోజులు వెన్నెల, కొన్ని రోజులు చీకటి. సుఖదుఃఖాలు కూడా అంతే" అని ఓదార్చింది.

"లలితమ్మా, ఇది చూడు. పెద్దపిల్లల్ని ఇద్దర్నీ ఈ రెండు నెల్లూ ఆశ్రమంలో ఉంచుకుంటాను. ఈలోపున మీ వ్యవహారాలన్నీ ఒక ఒడ్డున పడతాయి, నీకు కొంత ఒంట్లో సత్తువ వస్తుంది," అని వచ్చినపని కొంత బయట పెట్టింది.

లలితకు దుఃఖం కోపం ఒక్కసారి ఉప్పెన లాగా వచ్చాయి. రోగదౌర్బల్యం వల్ల బావురున ఏడ్చింది. దానితో అమ్మాయమ్మగారి గుండె దడలాడిపోయింది.

"ఎంత చితికిపోయిన వాళ్ళకైనా కను కొన్న పిల్లలు ఎక్కువకారమ్మా. డబ్బు లేక పోయినా, కుల గౌరవాలున్నాయి. మాలా మాదిగ పిల్లల పొత్తుకు పిల్లల్ని పంపించేదా. ఈ బొందిలో ప్రాణముండగా అలాంటిది జరగదు. ముమ్మాటికీ జరగదు" అన్నది లలిత.

"నేనన్న మాటలో తప్పేముందమ్మా" అని కలవరపడుతూ అన్నది అమ్మాయమ్మ.

"మీకూ, మీ సేవాభక్తికి పదివేల నమస్కారాలు. ఉన్నదో లేదో మా పాట్లు మేము పడతాము. ఎందుకు చెల్లాచెదరు చేస్తారు. అమ్మా, మా పిల్లల్నీ ఒకచోటనే పడి ఉండనీండి. మీ ఆశ్రమానికి పిల్లలేమీ తక్కువ కాదు. మీ చెల్లెలు సంతానం మద్రాసులో చదువుతున్నదిగా!" అన్నది.

అమ్మాయమ్మ మండిపడ్డది. ఒక్క క్షణం మరి కూచోలేకపోయింది. లేచి తిరిగి ఆశ్రమం వేపు దొర్లింది. ఆమె హృదయంలోనో భావాలలోనో ఎక్కడో గాయమున్నది. లలిత అమాయికంగా అన్న మాట పోయి అక్కడనే తగిలి ఉంటుంది. లేకపోతే అంత కోపపడ వలసిన అవసరం లేదు.

లలిత వెక్కి వెక్కి యేడుస్తూనే ఉంది. అమ్మాయమ్మగారు అట్లుపోగానే యిటు చంద్రశేఖరం వచ్చాడు. అతడు వచ్చేటప్పటికి లలిత కంటివెంట నీరు కారుతూ ఉంది. అతడు కాళ్లు తొక్కుకొన్నాడు. కారణం అడిగాడు. ఆమెకు ఏడుపు ఆగలేదు. మంచం ప్రక్కన ఉన్న కుర్చీలో కూర్చొని ఆమె తల నిమురుతూ మళ్ళీ అడిగాడు. అమ్మాయమ్మగారి మాటలన్నీ పూసగుచ్చినట్లు చెప్పింది. అతడు మండిపడ్డాడు. చెడబడా తిట్టాడు. తన భార్యనూ, పిల్లలను తనకు కాకుండా చేయటానికి పూనుకొన్నది. తను వచ్చినప్పుడే ఉండకపోయింది. ఏమి చేసేవాడో తెలేది.

లలిత అతని చెయ్యిపట్టుకొన్నది. "ఏమైనా కానీండి, మిమ్మల్ని వదలిపెట్టి పోతామా! ఎక్కడికి పోతాము" అంటూ అతని చేయి కన్నీటితో అభిషేకించింది. "ప్రపంచమేమైనా మనలను ఎవరూ విడదీయలేరు," అంటూ ఆ బాలెంతరాలిని ఓదార్చాడు.



మల్లయ్య ఆ ఊరికి అంతకూ షావుకారు. ఎంత ఉందో మాత్రం యెవరూ చెప్పలేరు. ఇన్‌కంటాక్సు అధికారులకు తెలని లెక్కలు మనబోటి సామాన్యులకు యెలా తెలుస్తవి? ఉన్న భూమియేమో కరణాల లెక్కలో ఉన్నది. అది దాయటానికి వీలులేదు. దానిని బట్టి చూస్తే, మేనమామకు పిల్లలు లేక వచ్చినది పాతిక ఎకరాల మాగాణి. పినతల్లి ప్రేమకొందికి వ్రాసియిచ్చినది ఏభై ఎకరాలు. కూతురు భర్త చనిపోవటంవల్ల ఇప్పుడు భుక్తంలో ఉన్నది వందెకరాలు. ఈ కండ్రిక కూతురు పోతే తిరిగి వారసులకే సంక్రమిస్తుంది. పోతే తండ్రి అప్పగించిపోయినది వందెకరాలు.

మాత్రమే. ఈ పొలం అంత మంచిది కాదనే చెప్పాలి. సాలీన పండేది ఒకటే పంట. అది కూడా యెకరానికి ముప్పందుమే రాలుతుంది.

సంసారం కూడ పెద్దదే. మల్లయ్య, అతని భార్య, ఒక కొడుకూ, కూతురు. వీళ్లలో సంపాయించే వాళ్లు యెవరూ లేరు. అంతా తినేవాళ్ళే. ఇది చాలనట్టుగా [illegible]లో ఒక కొడుకు పుట్టాడు. మల్లయ్య జ్యోతిష్కుణ్ణి కనుక్కుంటే వాడు యెంతో కాలం బ్రతకడని చెప్పాడు. దారిద్ర్యంలో ఉన్న మల్లయ్యకు చాల తేలిక యిచ్చివుండాలి. పైకి యెక్కడా అనలేదుకాని—ఆ సంగతి మనకూ అవసరం.

ఆయన చదువుకోలేదు. కాని కనీసం 19 ఏళ్లు కష్టించి చదివినవాళ్ళకు తెలియని శాస్త్రం కూడా ఆయనకు కొట్టినపిండే. అతని ప్రతిభ అలాంటిది. ఉదాహరణకు జగత్తులోని శక్తి తీసుకుందాము. ఈశక్తి అంతానియమితం. దీన్ని పెంచలేము తగ్గించలేము. ఎప్పుడూ అవ్యయమే. ఈ సిద్ధాంతాన్ని రుజువుచేయాలంటే యెంత పరిశోధన కావాలి? ముఖ్యంగా సూర్యుడు చల్లబడిపోతున్నాడని ఇటీవల బయలుదేరిన సిద్ధాంతాన్ని ఖండించాలంటే మాటలా? మల్లయ్య ఇట్టే రుజువుచేస్తాడు. యెలాంటి ఉపకరణాలు లేకుండానే సత్యాన్ని సాక్షాత్కరింపజేస్తాడు. ప్రపంచంలో ఉన్న శక్తి డబ్బు. ఈ డబ్బు పెరగదు. ఒకడు సంపాదిస్తున్నాడంటే అంతమేరా ఇతరులు నష్టపడ్డారన్న మాట. అలాగే పుల్లయ్య డబ్బుకూడ పెడుతున్నాడంటే అంత లెక్క తాను నష్టపడుతున్నాడు. తన షావుకారుతనం నిలబెట్టుకోవాలన్నా, తనకు ఉన్నది కాపాడుకోవాలన్నా వెయ్యికళ్లతో చూస్తూఉండాలి. తాను అలా చూస్తున్నాడు కాబట్టే ఊళ్ళో బ్రాహ్మణుల అస్తులుమాన్యాల దగ్గరనుండి దొడ్డిదోవలు దాకా తనకు దక్కాయి. తాను చూడకపోతే ఏమయ్యేది? ఇతరులు తన్నుకపోయేవాళ్లు. ఇదివరకు చంద్రశేఖరాన్ని కనిపెట్టి ఉండలేక గుంప తెగిపోయింది. ఇప్పుడు అతన్నిగురించి భయపడవలసిన పనిలేదు. కాని పుల్లయ్య సంగతే తేలకుండా వచ్చింది.

పుల్లయ్య నిజంగా [illegible]న్నాడా లేదా? చంద్రశేఖరం దెబ్బతిని ఉన్నాడు. ప్రజలకి జంకి ఉండటం. మాట నిలబెట్టుకోవలసిన అవసరం ఏదింతైనా ఉన్నది. కాబట్టి ఈ తప్పుడు తనానికి దిగే అవకాశంలేదు. ఒకవేళ దిగాడే అనుకోన్నా పుల్లయ్యవంటి వాడికి తప్పుఅంటగట్టి రుజువు చేయటమంటే మాటలా? చంద్రశేఖరం అంత లోకం తెలియని వెర్రివెంగళప్ప కాడు. ఎంత అనుభవం లేకపోయినా షావుకారి వ్యవహారంలో శాస్త్రి గొప్పతనం తెలిసి వచ్చి ఉండాలి. అలాంటప్పుడు నిర్హేతుకంగా పుల్లయ్యమీద వ్యవహారం నడపటానికి దిగి ఉండడు. పుల్లయ్య గుణానికి దిగి ఉండాలి!

అసలు ఈ పనికి ఎందుకు దిగాడు? మిల్లు కాపాడటానికి వీలులేదు [illegible] కోడి పిల్లను తన్నుకుపోయినట్లు తన్నుకుపోతారు. ఇతనిదాకా రానివ్వరు. లేకుం ఇంటిమీద కన్ను ఉన్నదా? అది తనకు తనఖా పెట్టి ఉంటే అసలికి ఎలావస్తుంది? కాబట్టి అది కూడా కాదు. మరేమిటి పుల్లయ్య ఉద్దేశం? అదే బోధపడకుండా వచ్చింది. వీడి తస్సాదియ్యా! లేవలేని పుల్లయ్యకు ఇవాళ కొమ్ములు బారెడై కూచున్నవే. ఏది ఎలావున్నా పెద్ద ఎత్తే ఏదో ఎత్తాడు. మెదలకుండా ఉంటే లాభంలేదు. అతనివేళ్లతోనే అతని కన్ను పొడవాలి. ఈ వ్యవహారంలో యెలాగైనా పుల్లయ్యను జైలుకు పంపిస్తే ఊళ్ళో మగ తలయెత్తే మగాడే ఉండడు. చితికిన చంద్రశేఖరం కోర్టులో గెలిచినా తనకు ఎలాంటి ప్రమాదం లేదు.

మల్లయ్యకు పుల్లయ్యను యేలాగైనా సాధించటం అవసరమై పోయింది. అతని వేళ్ళు మీసాలు దువ్వాయి. "అరే గంగాధరం కాస్త ఇటు రారా!" అని కేకవేశాడు. దొడ్లో పన్నెండేళ్లవాడు ఒంటరిగా బచ్చాలాడుకుంటూ పలకలేదు. మరోకసారి కేకవేశాడు. జారిపోతున్నలాగు పైకి ఎగలాగుకుంటూ వచ్చాడు. చొక్కా బుజాలవద్ద చినిగి ఉన్నది. అది మల్లయ్య కంటబడ్డది.

"ఓరి వెధవ. నీ దగ్గర కత్తులున్నాయిరా." అన్నాడు.

"చాకు కొనిమ్మంటే ఇవ్వలేదే. నాకు కత్తులెక్కడినుంచి వచ్చాయేం?"

"నీ తెలివి తేటలు మండినట్టే ఉన్నాయి. వీరయ్య దాబాలో కూర్చుని ఉంటాడు కాని ఒకసారి పిల్చుకురా. ఇక్కడున్నట్టు రావాలి."

"ఎందుకేం?"

"నీ ముఖానికి! చెయ్యమన్న పని చెయ్యవు. నీకున్న తెగులేగా."

"వీరయ్యా, వీరయ్యా నువ్వు మా యింటి కొస్తే మక్కెలిరగతంతా నంటున్నాడు మా నాన్న అని చెప్పి వస్తా."

"మళ్ళీ ఇంటికి వస్తావా?"

"ఓస్," అని చేతులలో చక్రాలు కొడుతూ పరుగెత్తుకు వెళ్ళాడు. మల్లయ్య లోపలికి వెళ్ళి పాయగల రెండు పొగాకు కాడలు పట్టుకు వచ్చాడు. ఒక కాడ చక్కగా యీనెలు తీసి చుట్టచుడుతున్నాడు. ఇంతలోనే వీరయ్య వచ్చాడు.

"పిలిచావా బావా?" అంటూ గట్టు అరుగు మీద పైపంచ కొసతో అటూ ఇటూ దుమ్ము లేకుండా కొట్టి కూర్చున్నాడు.

"ఇదిగో కాడ. చుట్ట కాల్చి చెప్పు ఎలా ఉందో. పత్తిగానివని మొన్నొకడు తెచ్చి ఇచ్చి పోయాడు. నాకు అనుమానంగా ఉంది."

వీరయ్య పొగాకు నాణ్యం, గుణం ఎన్నటంలో మొనగాడు. అలా వాసన చూచి, "పత్తిరాదికే కాని సరిగా పనలు చేయలేదు," అంటూ చుట్ట చుట్టి ముట్టించాడు.

"ఏరా గాయత్రి పాట్లు అంటున్నారు. వచ్చే ఏడాదినుంచి వ్యవసాయం పెద్దగానుంచి ఉంది. ఏమంటావు?"

"ఏమనేది ఏముంది! మగతాలకిస్తే భూమి గుల్లయిపోవటం తప్ప మరేమీ ప్రయోజనం లేదు. మళ్ళీ చేలు చేలు కానాలంటే యెంత ఖర్చుపడాలి? అంతలోనూ రెండో పంటను అలవాటు పడ్డారు. పొలాలు యెండుతూ పనికి రాకుండా పోతున్నాయి. అయితే ఎడ్లు ఏడెనిమిది జతలన్నా కావాలా?"

"ఈయేటికి రెండు జతలు చాల్లే. ఇప్పుడు చేయదలచుకున్నది ఇరవై యెకరాలేగా"

"మొన్ననే చూచివచ్చాను. మూడు మూళ్లు, మూడుమూళ్ళ జత్తె ఉంటాయి. మంచి గిత్తలు. పుల్లయ్యగారి గిత్తలు వాటి ముందు బలాదూరు దియ్యను పనికిరావు. కాకపోతే పది రూపాయలు హెచ్చు చెబుతున్నాడు. ఏమి పొటక ఏమి తలకట్టు! వాటిని వదిలి రాబుద్ధి పుట్టలేదంటే నమ్ము."

"అన్నట్టు కొన్నాళ్లు మాధవయ్యగారి పనిలో ఉన్నావు కాదూ."

"ఏకేమి నాలుగేళ్లున్నా. ఆ యింట్లో యేమి జరగవలసి వచ్చినా నాచేతి మీదుగా జరిగేది!"

"పుల్లయ్య హామీ సంగతి యేమన్నా నీకు మాధవయ్య చెప్పాడా? అప్పడే నటగా. సాక్షి సంతకం చేసింది."

వీరయ్య తన తెల్ల జుట్టు గోకుకున్నాడు. "సరిగా జ్ఞాపకం రావటంలేదు" అన్నాడు.

"మళ్ళొకసారి ఆలోచించి ఏ సంగతి చెబుతావుగా." మల్లయ్య యెక్కడికో బయలుదేరటానికి నిలబడ్డాడు.

"అలాగే," అని వీరయ్య చుట్ట ఆవతల పారేసి ఒకటి రెండడుగులు వేశాడు. "ఇదిగో మంచి రోజు చూచి ఎడ్లకు బయలుదేరుతాము," అని పావుకోరు హెచ్చరించాడు. తప్పకుండా వస్తానంటూ వీరయ్య వెళ్లిపోయాడు.

వీరయ్యకు అప్పటినుంచి అదే స్మరణ అయిపోయింది. తనమీదనే చంద్రశేఖరం భవితవ్యం ఆధారపడివుంది. మాధవయ్యగారు యెప్పుడన్నా యీ సంగతి చెప్పివుంటాడా? చెబితే ఎప్పుడు చెప్పివుంటాడు. మెట్టపాలు దున్నే రోజులలోనో లేక మానూలు రోజులలోనో అయి ఉండాలి. మానూలు రోజుల్లోమాత్రం కాదు. అప్పుడు ఉబ్బసంవచ్చి మాధవయ్యగారు మంచం దిగలేదు. గడ్డిమాగర ఆయన తత్వానికి పడదు. వామిలో గడ్డి దూసినా, నూర్పిళ్ళలో ఉన్నా, వామివేసినా ఉబ్బసం వచ్చేది. అప్పుడుకాదు. తొలకరి రోజులలోనే అయివుంటుంది. ఎండు గడ్డిమీద క్రిందటి రోజుననే నాలుగు దుక్కుల వర్షం కురిసింది. కౌలుగలు వదిలారు. మబ్బుపట్టి చల్లగావుంది. ఆ రోజున తాను, మాధవయ్యగారు కోటేర్లు

వేసుకొని దుక్కి దున్నటానికి పడమటి పొలం పోతున్నారు. అవును సరిగా అప్పుడే చెప్పాడు. పుల్లయ్యగారు శేఖరంగారికి హామీ ఉన్నారనీ, తాను సాక్షి సంతకం చేసాననీ చెప్పాడు. ఆ మాటలు ఇప్పటికీకూడా చెవుల్లో వినిపిస్తూ ఉంటే చెప్పలేదనుకోవటానికి వీలులేదు. ఆ గొంతు, ఆ మాటలు ఇప్పుడు వినబడుతూనే ఉన్నవి. తన కల్పనే అయితే అవి యెలా వినిపిస్తాయి?

మల్లయ్యగారికి ఈ గొడవ అంతా దేనికి? ఈ వ్యవహారంలో ఆయనకు వచ్చి పొయ్యే దేముంది? ధర్మంకోసమే ఆయన తాపత్రయ పడుతుండాలి.

మల్లయ్యగారు ఆలోచించమని చెప్పిన మూడో రోజున అతడు ఇంటినుంచి అరుగు మీద మునిమాపు వేళ కూర్చునివుండగా వీరయ్య కనిపించి చెప్పాడు.

"ఆలోచించానండి! జ్ఞాపకంవచ్చింది. తొలకరి రోజుల్లో మాధవయ్యగారు అన్నారు. పుల్లయ్యగారు శేఖరంగారికి హామీ ఉన్నారనీ తాను సాక్షి సంతకం చేసాననీ చెప్పారు. చచ్చి ఏ లోకాన ఉన్నాడో ఆయన [illegible]. కాటికి కాళ్లు చాచుకొన్న నాకూ అబద్ధం ఆడవలసిన పని అంతకన్నా లేదు."

"మంచిపని జరిగింది నీకే జ్ఞాపకం రాక పోతే పాపం చంద్రశేఖరానికి జైలు తప్పేది కాదు. భగవంతుడు నిన్ను సాయం పంపుతున్నాడు. పోయి నిన్ను సాక్ష్యం వేసుకో మని చెప్పు. అప్పుడు నీ ఋణమెన్నడూ తీర్చుకో లేడు" అన్నాడు. వస్తానండీ అని వీరయ్య బయలుదేరి పోతుండగా "ఇదిగో వీరయ్యా. కోమటింట్లో మంచి పుగాకు లేదు. కొత్త మూటల వాళ్లు కూడ రావటం లేదల్లే ఉంది, సరియైన కాడ దొరక్క ఇబ్బంది పడుతుండాలి. ఈ నాలుగు కాడలు తీసికెళ్ళి కాల్చుకో," అని మల్లయ్య సవాసేరు పుగాకు ఇచ్చిపంపాడు.

మల్లయ్యగారికి యెంత ధర్మబుద్ధి! పేదల మీద యెంత కనికరం! దీపాలు పెట్టారు. ఆలోచనలో మునిగి ఉన్న మల్లయ్య ఉత్తరీయం నడుముకు మోకాళ్లకు చుట్టుకొని వెనుకకూ ముందుకూ ఊగుతున్నాడు. ఆ సమాధిలో సగుణబ్రహ్మమే తోచిందో, నిర్గుణ బ్రహ్మస్వాదమే కలిగిందో చెప్పలేను. అతడు కళ్లు విప్పి చూచేటప్పటికి ప్రక్క యింట్లో గొంతెత్తి చదువుతున్న విద్యార్థి గొంతు వినిపించింది.

"నాన్నా నీకు [illegible]" గంగాధరం చెప్పాడు.

"నువ్వు పోసుకో. నేను వచ్చేటప్పటికి కాస్త ఆలస్యం అవుతుంది" అని కొడుకుకు చెప్పి ఉత్తరీయం బుజాన వేసుకొని చీకట్లోకి బయలుదేరాడు.

పంతులు అడిగితే ప్రేమలు లెక్కపెడ తాడు ఎలా ఒప్పించేటట్లు! [illegible] కాలడే, ఎలాగబ్బా? ఊళ్ళో అన్ని శాస్త్రాలు కాచి వడపోశాడు. తండ్రికున్న మెతకదనమే ఉంటే కొంతలో ఒక కొలిక్కి వచ్చివుండేది. తనబోటి వాళ్ళంతా సంకర జ్ఞానాలు పట్టి ఉండేవాళ్లు. మనస్సుకు నచ్చితే తప్ప వినడు. డబ్బా గిబ్బా ఏమీ ప్రయోజనం లేదు. అతడు ప్రాణంకొంటేకాని పని కాదు. ఎలాగైనా మెడలువంచి పనిచేయించాలి. కొంపముంచి తనకే యెసరు తేదుకదా. అలాంటి దుర్మార్గాలకు రాడు. వచ్చినా తనతో వ్యవహారమంటే నిప్పులో తల దూర్చటమని తెలుసు. ఎరిగి ఎరిగి యెవడైనా అద్వైతాన పడతాడా!

మల్లయ్యకు భజగోవింద శ్లోకాలు వినిపించాయి. బయట వాకిట్లో నిలబడి, "పంతులూ" అని కేకవేశాడు. లోన సత్యనారాయణ పంతులు పిల్లవాడికి తెలుగు పాఠమేదో చెబుతున్నాడు. కుర్రవాడు "నాన్నగారూ, స్కూల్లో తెలుగు పండితులు ఇలా చెప్పారే" అన్నాడు "అలా చెబితే చాలా దోషాలు వస్తాయి, నేను ఇప్పుడు చెప్పిందే సంప్రదాయం." "ఇలా రేపు పరీక్షల్లో వ్రాస్తే గుండు సున్నా పెడితే?"

"ఎందుకు పెడతారు సరిగ్గా వ్రాస్తే?" మల్లయ్య మళ్ళీ కేకవేశాడు. ఈసారి వినిపించింది. "ఎవరు వారు?" అంటూ పంతులు వీధి గుమ్మంలోకి వచ్చాడు.

"నేనే పంతులూ."

సత్యనారాయణ ఆ చీకట్లో ఎగాదిగా చూశాడు "మీరా, లోపలికి వెళ్లుదాము రండి."

"ఎందుకులే! ఇక్కడే కూర్చోవచ్చుగా!" మల్లయ్య అరుగుమీదికి చేరాడు.

"అరే పెద్దబ్బాయి, లాంతరు చాపపట్టుకు రారా!" సత్యనారాయణ కేక వేశాడు.

"ఇప్పుడు ఆ శ్రమంతా దేనికిగాని అటు కూర్చోండి చెబుతాను."

"పనిగట్లోపడి మీరు రావాలా? అబ్బాయి చేత కబురుచేస్తే రాకపోయిందా?"

"పడమటేపు వెళ్ళి, వసూలన్నాను గారి లోనే గదా ఉల్లు, మాట్లాడిపోతే సరిపోతుం దని వచ్చాను."

ఇంతలోనే సంగు పెద్దకొడుకు లాంతరూ, చాప పట్టుకొచ్చాడు.

"లాంతరు అక్కర్లేదులే. లోపలికి తీసుకు వెళ్ళు" అన్నాడు మల్లయ్య. పంతులు అరుగు మీద చాపవేసి కూర్చున్నాడు.

"ఇప్పుడదంతా దేనికిగాని, నా ఒక్క మాట చెవిన వేసిపోదామని వచ్చాను. అవునంటే అవుననో, కాదంటే కాదనో చెప్పాలి."

"ఊళ్ళో ఇంతమంది పెద్దలుండగా నేను చెప్ప గలిగిందేమిటి?"

"లేకేం, ఉన్నారు. మనసు కుదరాలి కదా! కాని ఈ నెలరోజులూ మళ్ళీ ఎవరి దగ్గరా అనకండి. మీ షావుకారుతో కూడా అనవద్దు సుమా!"

"నేను పుల్లయ్యగారికి గుమాస్తానన్న సంగతి మీకు తెలిసిందే కదా!"

"ఎక్కడి సంగతులవయ్యా?. ఒకళ్ళ గోల మనకెందుకు పడుతుంది? ఎప్పుడన్నా ఇతరుల వ్యవహారంలో నేను జోక్యం కలిగించుకొన్నట్లు విన్నావా?"

"అబ్బెబ్బే! అదికాదు; నా సంగతేదో చెప్పుకుంటున్నాను. అంతే."

"అసలు సంగతేమిటంటే బస్సు పర్మిట్టుకు పెట్టాను. అది పది పదిహేను రోజుల్లో వస్తుంది. ఆరోడ్డున రూపాయలు పండుతా యంటే నమ్ము. బస్సులు కూడా అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. అయితే యీ వ్యాపారం ముక్కూ మొగం నాకు తెలియదు. ఆ సంగతి నీకు తెలుసు. ఎవర్నన్నా నమ్మితే వాడు నట్టేటముంచితే ఏమిచేయను? అసలే నాకు కొత్త అనుమానం. నువ్వైతే అన్ని విధాలా సమర్థుడివి. ఈదుకొస్తావు. నీమీద ఉన్న నమ్మకం మా పిల్లలమీద కూడా లేదు. పెట్టు బడి అంతా పెట్టుగాని లాభంలో పావలా వాటా నీకిస్తాను. ఇప్పుడు గిట్టుతున్న దానికంటె రెండు మూడు రెట్లు ఎక్కువగానే గిట్టుతుంది కాని తక్కువ గిట్టదు. ఇంకేమంటావు? ఏదో ఒకటి చెప్పి వెళ్ళు."

పంతులు సావధానంగా విన్నాడు. అతని మనస్సులో అనేక ఆలోచనలు స్ఫురించాయి. పుల్లయ్యగారు ఏటు లేదన్నా సంవత్సరానికి ఆరువాదలదాకా నూటకెళుతున్నాడు. మల్లయ్య చెప్పినమాట బాగానే ఉన్నది. ఈ రోజుల్లో అతను చెప్పినదానికంటె ఎక్కువే గిట్టుబాటు అవుతుంది ఎందుకు ఒప్పుకో కూడదు? ఒప్పు కోకపోతే ఈ సంసారం ఈదేదెట్లా? ఏటేట కుటుంబ వ్యయం పెరుగుతున్నదే కాని తగ్గటం లేదు. తనకు ఇలాంటి ఉపకారం చెయ్య టానికి ఆయనకు ఎందుకు బుద్ధిపుట్టింది? తా నెన్నడూ ఆయనకు అణుమాత్రమైనా సహాయం చేసియుండడు. అంతమాత్రంచేత ఉపకారం చేయరాదని ఉన్నదా? లేదుకాని ఇన్ని కోట్ల జనాభా ఉంటే తనకే ఎందుకు చేయాలి? తనపై నమ్మకం కుదిరింది కాబట్టి చేస్తుండ వచ్చును. తాను ఒక్కడేనా నమ్మకస్తుడు? తతిమ్మావాళ్ళంతా దొంగలా? కాదు. అయి నప్పుడు ఇందులో అంతర్యమేదో ఉండి ఉండాలి. ఏమిటది? ఏదో ఉందనుకొందాము. తాను ఒప్పుకొంటే నష్టమేమిటి? వ్యాపారం సరిగా సాగటం మొదలుపెట్టిన తరువాత తనను బయటికి పంపించవచ్చును. అప్పుడు ఏమి చేస్తాడు? తొలగించటానికి వీలు లేకుండా కంట్రాక్టు బిగించుకో వచ్చును కంట్రాక్టులకు కూడ అందని చిక్కుల్లో పెట్టి బయటికి గెంటవచ్చును. మానవునికి ఆమాత్రం తెంపు సాహసం లేకపోతే ఎలా అభివృద్ధికి వస్తాడు? ఇంతవరకూ అవి ఒప్పుకో వచ్చు. అయితే మరొక విషయం ఉన్నది. తన తండ్రీ, తాను ఇన్నేళ్ళు పుల్లయ్యవద్ద పనిచేశారు. అతడు కన్నులకు కప్పుకొంటున్నాడు. తాను గుమాస్తా గిరినుంచి మానుకోవటంవల్ల ఆయనకేమైనా

తాను వ్యక్తిగతంగా అన్యాయం చేసిన వాడవుతాడా? తాను వ్యాపారంలోకి పోవటం వల్ల ఆయనకు తానేమి కష్టం కలిగిస్తున్నాడు? మరి ఆయనతో కూడా చెప్పవద్దని యెందుకన్నాడు? ఇంకా పర్మిట్లు రావలసి ఉన్నది కనుక పుల్లయ్యగారేమైనా అధికార్లను పట్టుకొని విఘాతం కలిగించవచ్చు నన్న దృష్టితో అనివుండవచ్చును. కాక... ఫోర్జరీ వ్యాపారానికి మల్లయ్యకూ ఏమైనా సంబంధం ఉన్నదా. నేరుగా ఎలాంటి సంబంధం లేదు. లేఖకంగానితో ముట్టుకోవటం కూడా లేదు. పార్టీ అభిమానాలు ఏడ్చాయా? వాటికి ఒక నీతి నియమం ఏడిస్తే ఊహించుకోవచ్చు. ఏదైనా ఉంటే మల్లయ్యకు ఫోర్జరీ వ్యవహారం లోనే సంబంధముండాలి. దాన్ని బట్టి పుల్లయ్యగారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పించటం కోసమని తనపై మల్లయ్యకు ఈ అవ్యాజానురాగం కలిగి ఉంటుంది. అంతేకాని తాను నమ్మకస్తుడని కాదు. సమర్థుడని కాదు. తను దస్తూల వ్యవహారం [illegible] తెలిసి కూడ అడుగుతున్నాడంటే ఇదే కారణం కావాలి.

అయితే పుల్లయ్యగారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పటానికి సిద్ధమైతే మల్లయ్య చెప్పిన దానికి ఒప్పుకోవచ్చు. పుల్లయ్యగారు అన్యాయానికి దిగినప్పుడు తాను యథార్థం చెబితే తప్పు ఏమున్నది? పూస్తూ మాస్తూ అన్నెము పున్నెము ఎరుగని ఒక వ్యక్తిని జైలుకు పంపించటం కంటె దుర్మార్గమేముంటుంది? అయితే ఇంత కాలంనుంచి తన్ను, తన కుటుంబాన్ని ఆదుకుంటున్న పుల్లయ్యగారికి అపకారం చేస్తాడా? పైగా ఆయన ఉద్దేశమేమిటో ఇంత వరకూ తేలలేదు. రేపు ప్రొద్దున కేసాయి [illegible] తప్పని ఆయన ఒప్పుకోవచ్చును. కేసు ఎత్తి వేసుకోవచ్చును. తొందరపడి ప్రతికూలపక్షాన చేరటం కాని, ధర్మాధర్మాలు నిర్ణయించటం కాని కూడదు.

ఇంతకూ మల్లయ్యకు ఏమి చెప్పాలి?

"ఒక ముక్క చెప్పటానికి ఇంత ఆలోచన దేనికి పంతులూ?" అన్నాడు మల్లయ్య.

"ఆలోచించ వలసిన పనేముందండీ. కాక పోతే మంచిది ఎప్పుడా అని చూస్తున్నాను."

"ఎప్పుడు మంచిదని నిశ్చయించారు?"

"నా నామ నక్షత్రానికి ఈ ఆరునెల్లు యేమాత్రం బాగా లేవు. ఎందులో చేయి పెట్టినా అంతవరకు మాడి పోతుంది."

"ఎంత ఛాందసుడివయ్యా, పంతులూ! నీలా [illegible] కూర్చుంటే ఇక తిండి తినవలసిందే" మల్లయ్య వికటంగా నవ్వాడు.

"నాకేమి చెయ్యాలంటాను. నా యిష్టమే అయితే ఏలాగో ఏలాగు సర్దుకోవచ్చు. మా నాన్నగారు ఊరుకోరు."

"మనకు [illegible] అన్నీ సరిగానే ఉంటాయి. మనకు కుదరనప్పుడే అన్నీ ఎదురే. అల్లుడు వచ్చేదాకా అమావాస్య ఆగుతుందా? లక్ష్మి వస్తానంటే మోకాలడ్డరాదు పంతులూ!"

"మీరు బాగా కోరి చెబుతున్నారు. నాకేమి చెయ్యను? తెలిసి తెలిసి చెడ్డపనుల్లో దిగటం నాకేమాత్రం ఇష్టం లేదు. మా నాన్నగారు అంతకన్నా ఒప్పుకోరు. నిప్పు కానాలని చదువుకున్న శాస్త్రాన్ని ఎవ్వరూ ధిక్కరించ లేరు."

"అంతేనా?"

"క్షమించండి. ఈ ఆరునెల్లు పోయిన తరువాత ఏ గడియన రమ్మంటే ఆ గడియలో వచ్చి వాల్తాను."

సరే వస్తానంటూ మల్లయ్య పంతులు ఇంటి దగ్గరనుంచి బయలుదేరాడు. "పంతులంటే పంతులా? అన్నంలోని పలుగురాయి కాదూ" అనుకొన్నాడు. (ఇంకా వుంది.)

శ్రీ తిరుమలరావుగారు మాటాడడానికి (కాకినాడ బహిరంగ సభలో) లేచేసరికి సభలో కలకలం. గవర్నమెంటు బియ్యం షాపుల్లో సరఫరా చేసే బియ్యం ఎటువంటి రకం?—అని ప్రశ్నలు వేశారు ప్రజలు. ఒక వృద్ధుడు తన ఆరోపణ రుజువు చెయ్యడానికి పిడికెడు బియ్యం తీసుకొచ్చాడు... ఇటువంటి మంత్రులతో ఆంధ్రరాష్ట్రం అక్కరలేదని కొందరు అరిచారు—హిందూ పత్రిక రిపోర్టు.

అతిరథులూ - మహారథులూ

“ అపర!

మజ్జిగ అన్నం తింటున్న నాగభూషణం ఒక సారి ఆగిపోయాడు నోట్లో ముద్ద పెట్టుకోబోతూ. బజారున పోతున్న కారులోనుంచి సినిమా పాట వినిపిస్తోంది. మళ్ళా భోజనం కొనసాగిస్తున్నాడు త్వరగా ముగిద్దామన్న ఉద్దేశ్యంతో.

ఇంతలో సూర్యకాంతం హడావిడిగా వంటింట్లోకి రావటంతో తలెత్తి చూశాడు.

“మనింటికేనండి” అన్నది వగరుస్తూ.

“ఎవరు?”

“ఎవరేమిటండీ? ఏమీ తెలీనట్లు!”

“అసలు ఏమిటీ? ఎవరు? మనింటికెవరొస్తారు. బడిపిల్లలు తప్ప.”

“వాళ్ళేం... ఎవరో అ[illegible] పార్టీ వాళ్ళట. అందుకే రానే వచ్చారు. మిమ్మల్నే కేకేస్తున్నారు త్వరగా కానియ్యండి. మాట్లాడుదురుగాని” అన్నది నాగభూషణం భార్య. త్వరపెడుతున్న దానికంటే రెట్టింపు వేగంగా భోజనం చేస్తున్నాడు నాగభూషణం.

ఇంతలో బయటనుంచి కేకలు, రెండుమూడు గొంతుకలు ఒక్కసారి వినిపించటంతో చివరి రెండు ముద్దలు ఒక్కసారి నోట్లో కుక్కుకున్నాడు నాగభూషణం. పొలబారి నోట్లో అన్నం వంటిల్లంతా విరజిమ్మినట్లయింది దానిని సర్దుకునే ప్రయత్నంలో పడిపోయాడు నాగభూషణం.

“వస్తున్నారు. కూర్చోండి ఆ టేబిలుమీద” అన్నది సూర్యకాంతం బయటవాళ్ళని ఉద్దేశించి.

“అయినా అదేమిటండీ ఆ తొందర? ఏం కొంపలంటుకుపోతున్నాయని ముక్కునోటా గొట్టుకోవాలి? అసలే కరువురోజులు. అందులో పారవేయటాలు మరీనూ” అని విసుక్కుందా ఇల్లాలు. ఇల్లంతా పడిన మెతుకులు చూసి.

“ఉష్, పెద్దగా అనవకే! అటువంటి వాళ్లసలు మన యింటికేరారు. వచ్చినప్పుడన్నా మనం కాస్త వినయ విధేయతలతో ప్రవర్తించక పోతే ఎలా?” అంటూ కంచంలోనే చేయి కడుక్కున్నాడు.

“అదేమిటండీ కంచంలో..” అని నోరు నొక్కుకోబోయింది సూర్యకాంతం.

“ముసల్దా. అవ్వాళ నానాలి బువ్వాగావాలి అంటే” అంటూ కాళ్ళకు అంటుకున్న మెతుకులు శుభ్రంగా తుడుచుకొని కాళ్ళమీద చెంబెడు నీళ్ళు కుమ్మరించుకోకుండానే బయటకు దూసుకుపోయాడు నాగభూషణం.

“నమస్కారమండీ” అంటూ ఆ బయట కూర్చున్నవారిలో ఒకాయన చేసెత్తాడు. “నమస్కారం” అంటూనే నాగభూషణం “ఫరవాలేదు కూర్చోండి” అంటూ ఆ లేవబోతున్న ఆ ఖద్దరు లాల్చీ అజానుబాహుడిని వారించబోయాడు. నాగభూషణానికి కూడా చోటు చూపించారు. నాగభూషణం కుర్చీని మూతి తుడుచుకుంటూ నాలుగు పక్కలా చూశాడు. తన పక్కన కూర్చున్న అజానుబాహుడికి తప్ప మిగిలిన వాళ్లందరికీ భుజాల మీద రంగుల బాడ్జులున్నవి. వాళ్ళందరూ వాలంటీర్లయి ఉంటారని నిర్ధారణ చేసుకున్నాడు వెంటనే నాగభూషణం. ఇంతలో వాళ్ళలోనుంచి కొంచెం నవనవలాడే యువకుడు ముందుకొచ్చాడు.

“వీరే మన సుబ్రామయ్యగారు. వీరిని నేను మీకు పరిచయం చేయనక్కరలేదనుకొంటా. ‘అయినా...” అంటూ పాఠం ఒప్పగించేస్తున్నాడు. ఆ ముఖకవళికలన్నీ నాగభూషణానికి కరతలామలకాలు గనుక ఇట్టే గ్రహించి అడ్డుకట్టబోయాడు.

“వారు తెలీయకపోవట మేమిటండీ-వారిలాంటివారు వారే” అంటున్నాడు నాగభూషణం

"వీళ్ళే నాగభూషణంగారంటే. తెలుసు గదూ. మన ఊళ్ళో ఎంతో కొద్ది కాలంలో స్కూలు మాస్టరుగా పేరు సంపాదించిన వాళ్ళలో మొట్టమొదటి వారు" అని ఆపే ద్దామా వద్దా అన్న సందేహంలో పడ్డాడా వాలంటీరు.

"ఆ! దానికేంలెండి" అందామనుకున్నాడు నాగభూషణం. కాని నోట్లోనుంచి మాట బయటకు రాలేదు. తన నెప్పుడూ, యెవరూ పొగడరు. పొద్దున్న లేచినదగ్గరనుంచి రాత్రి పడుకోబోయేదాకా గల వాళ్ళా దీవెనలు పైగా. కతంగా ఉన్నాడని స్కూలు పిల్లలు, డబ్బిచ్చినా తమ పిల్లలని పాసుచేయటం లేదని పెద్దవాళ్లు మున్నాట అరవైరోజులూ గుంప తెగేలా తిట్టటం. తిండికి ముఖం వాచినవాడు అన్నం తిన్నట్లుగా, వాళ్లు పొగుడుతుంటే విని ఊరుకున్నాడు నాగభూషణం. ఉబ్బిపోయే స్వభావంమాత్రం కాదు.

"నాగభూషణంగారు తెలియక పోవట మేమిటి." అసలు కామందు అందుకున్నాడు. "వీరి నాన్నగారు నరసయ్యపంతులుగారి దగ్గరే మా నాన్నగారు కూడ చదువు కున్నారు" అంటూ చుట్టరికం కలిపాడు అజాను బాహుడు.

"ఓహో!" అంటూ చప్పరిస్తున్నాడు నాగభూషణం చేసేదిలేక.

"ఏదో నాకు చదువుకోత లేకగాని..."

అనబోతున్నాడు అజాను బాహుడు.

"చదువెందుకండీ ఇది కావాలండీ" - అంటూ బుర్రకేసి చూపించాడు నాగ భూషణం, బడిపిల్లలకి ఆఫ్రికాలో సహారా ఎడారి చూపించే పద్ధతిలో.

కాస్సేపు అంతా నిశ్శబ్దం. వచ్చిన పనేమిటో వచ్చినవాళ్ళు చెప్పారు కారు. వచ్చినవాళ్ళు చెప్పకపోతారా అన్న ధీమాతో కూర్చు న్నాడు నాగభూషణంగారు. ఆ వాలంటీరు మళ్ళా చలించాడు

"మన సుబ్బరామయ్యగారు అసెంబ్లీ సభ్యత్వానికి పోటీచేస్తున్నారు మన ప్రాంతంనుంచి. మీ వోటు తప్పకుండా..." అంటూ చేతులు తిప్పబోయి అలవాటు ప్రకారం ఆగిపోయి, గొంతు సవరించుకొని "సుబ్బరామయ్యగారికే వేయాలని ప్రార్థిస్తున్నాము."

"తప్పకుండా." అన్నాడు నాగభూషణం. మనస్సులో కొంచెం సంతోషిస్తున్నాడు. తన ఇన్నేళ్ళ బడిపంతుల జీవితంలోనూ, తన నింతగా ఎవ్వరూ ఎన్నడూ ప్రాధేయ పడలేదు.

"అలా అంటే కాదు..." అని ఏదో అనబోయాడు, ఆ అజాను బాహుడు.

"మీ కెందుకు. నే చెప్తాగదండీ మీకే! మా రెండు వోట్లను గురించి మీరు భయపడ నక్కర్లేదు"

"మీ విషయంలో మా కెప్పుడూ భయం లేదు మీ సహకారం కావాలి మాకు. మీరు ఎరుగున్నవాళ్ళకు సాధ్యమైనంతగా మీరు చెప్పాలి సుబ్బరామయ్యగారిని గురించీ, వారి విశాలభావాల్నీ, జాతీయ కార్యాన్ని గురించీ. మా అరవై ఏళ్ళ పార్టీ విషయం బాగా చదువుకున్న మీకు చెప్పవలసినపని లేదు. స్వాతంత్ర్య సమరంలో మా అరవై ఏళ్ళపార్టీ పాత్రమీకు తెలిసిందే. అటువంటి అరవైఏళ్ళ పార్టీ టిక్కెట్‌తో నిలబడే సుబ్బరామయ్యగారు... అందులో ఈ ప్రాంతాలలో వీరు చేసినసేవ, హరిజన దేవాలయ ప్రవేశాలు, చిత్రపటా విష్కరణలు, కంచు, సిమెంటు వగైరా విగ్ర హాల స్థాపనలు, వీరు చేసినన్ని ఈ ప్రాంతలలో మరెవరూ చేసివుండరని వేరే చెప్పనవసరం లేదు. అటువంటి వారికే చదువుకున్న మీరు తప్పకుండా సహకార మిస్తారని నమ్ము తున్నాం. అసలు సుబ్బరామయ్యగారిని చూసి మనం గర్వపడ వలసింది పోయి. సహకరించక పోతే .." అంటున్నాడు వాలంటీరు.

"అయ్యో! ఎంతమాట." అని అంటు కున్నాడు నాగభూషణం

"పంతులుగారి వోటు మనకి ష్యూర్." అన్నాడు అందులో ఒక కిల్లాడి వాలంటీరు.

"వస్తాం. మర్చిపోకండి" అంటూ ఆ అజా నుబాహుడు ఒక నమస్కార బాణం విసిరాడు నాగభూషణానికి. మెల్లగా మెట్లు దిగిపోతు న్నాడు. పోతూనే వెనక్కు తిరిగాడు ఆ వాలంటీరు.

"మర్చిపోకండి!" అన్నాడు నవ్వుతూ అఘోరకంగా.

"నో! నో! నో!" అంటూ గుంపుకు చెయ్యి జాపి కంగారుపడ్డాడు నాగభూషణం. వాళ్ళందరూ వెళ్ళిపోతారు. వ్యాఖ్యానం చేసి చూస్తూ ఒక్క క్షణం నిలబడిపోయాడు నాగభూషణం. వెంటనే వీధిమలుపు వైపు నడిచాడు వాళ్ళెక్కడకు పోతారో చూదామని. వాళ్లందరూ ప్రక్కవాళ్ళింట్లోకి దూరారు.

ఇంతసేపటినుంచీ ఆ పాటలు ఎక్కడినుంచి వస్తున్నాయా అని ఆశ్చర్యపోతున్నాడు నాగభూషణం. అక్కడొక టాక్సీ ఉన్నది. దాని నిండా కాగితాలంటించి ఉన్నయ్. మీ వోటు సుబ్బరామయ్యగారికే అన్నది తాటికాయంత అక్షరాలతో కనిపిస్తోంది. క్రిందంగా ఆయన పుట్టుపూర్వోత్తరాలు. ఆయన దేశసేవా ఘనత ఉన్నయ్ చదవబోయాడు కొత్తపాట. చెవుల్లో జొరబడుతుంది. చదవటానికి వీల్లేకపోయింది. లోపలకొచ్చాడు కమ్మటి పాట వింటూనే.

"ఏమన్నారండీ" అంటూ సూర్యకాంతం ఎదురొచ్చి అడిగింది.

"ఏమంటారు? మీ వోటు మాకేయ్యమంటారు. ముందర నువ్వు భోజనం కానియ్. స్కూలుకు పోవాలి." అంటూ ఆపాట వింటామనేఉద్దేశ్యంతో మంచంమీద నడుంవాల్చాడు. భోజనం చేయటానికి లోపలకు పోయింది సూర్యకాంతం. చక్కటి పాటలు వినిపిస్తున్నయ్. పిల్లలకు బుద్ధిచెప్పే నాగభూషణం చెవులు నిక్కబొడుచుకొని వింటున్నాడు.

"వినవే బాలా! నా ప్రేమగోల" పెద్దగా వినిపిస్తోంది. నాగభూషణానికి పాట బాగానే ఉన్నది గాని, ఆ వరసమాత్రం బాగా లేదు. నవ్వొచ్చింది. ఒక్కసారి చిన్నగా నవ్వి ఊరుకున్నాడు నాగభూషణం.

ఆ రికార్డు తీసి మరోటి పెట్టారు. మంచి సినిమా పాట. "బావలూ...మావలూ రంగేళి పిల్లంట బావా...సింగారి సేవంట మావా" మంచంమీద పడుకొని వింటున్నాడు నాగభూషణం. పాటమధ్యలో ఆపారు. కారు స్టార్టయింది. ఎవడో ఆ 'మైక్'లో ఉపన్యాసం ప్రారంభించాడు.

"అరవై యేళ్ళ నుంచి మా పార్టీ చేస్తున్న సేవ ప్రత్యేకించి చెప్పుకోవటం అతిశయోక్తి గాదు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి మా పార్టీ చేసిన సేవ, ప్రజా జీవితాన్ని యెంత బాగు పరచిందీ నేను వేరేవిగా చెప్పనక్కర లేదు. మరో అయిదు సంవత్సరాల వ్యవధి ఇస్తే..." అంటూండగానే కారు దాటిపోయింది. తరువాత మాటలు నాగభూషణానికి వినిపించలేదు.

స్కూలుకుపోవాలనే ఉద్దేశ్యంతో మంచం మీదినుంచి లేచాడు నాగభూషణం. లోపలకు పోయి బట్టలు మార్చుకొనే ప్రయత్నంలో పడ్డాడు. ఏవో నినాదాలు వినిపించినయ్. కొద్దికొద్దిగా సమీపిస్తున్నట్లుంది. మళ్ళా వాళ్ళు వస్తారేమో త్వరపడబోయాడు నాగభూషణం.

"ప్రపంచ కార్మికులారా!
ఏకం కండి!
విప్లవం వర్ధిల్లాలి!"

ఇత్యాది నినాదాలతో చెవులు చిల్లులు పడేలా అరుపులు. మళ్ళా ఆదేఅరుపు. "ప్రపంచ కార్మికులారా! ఏకం కండి! పార్టీ నిరంకుశత్వం నశించాలి." నినాదాలు సమీపిస్తున్నయ్. కారు మోత కూడ వినిపించింది. చిట్టచివరకు కారు ఆగిపోయింది. మళ్ళా వాళ్ళు కూడా వస్తారేమోనన్న ఆతుర్దాలో విడిచేసిన చొక్కా గుండీలు ఎక్కడో పెట్టాడు. కొత్త చొక్కా తొడుక్కొని గుండీలు పెట్టుకుందామంటే గుండీలు దొరకటంలేదు వెతుకుతున్నాడు. వాళ్ళు రానేవచ్చారు. రక్షించారు. నినాదాలు మాత్రం మానేశారు. ఇంట్లో జొరబడుతూ.

"నాగభూషణంగారూ!" ఎవరో గట్టిగా పిలిచారు. పిలుపులోనే గట్టితనం కనిపించింది నాగభూషణానికి.

"వస్తున్నా కూర్చోండి" అంటూ, అటూ ఇటూ వెదికాడు గుండీలకోసం. దొరికే సూచనలు కనుపించలేదు. చేసేదిలేక పట్టి చేతితో పట్టుకొని వరండాలోకి వచ్చాడు. నాగభూషణం బయటకు రాగానే అందరూ నిలబడ్డారు బళ్ళో పిల్లలలాగా.

"ఫరవాలేదు. కూర్చోండి."

"ముందు మీరు కూర్చోండి."

నాగభూషణం కూర్చున్నాడు. వాళ్ళందరు 'పారా, పలుగూ' పార్టీ వాళ్ళని వాళ్ళ నినాదాలు వినగానే నిర్ధారణ చేసుకొన్నాడు. వాళ్ళను చూడగానే ఆ కొస్త అనుమానం కూడ తీరిపోయింది.

"బహుశా మేమెందుకు వచ్చామో మీకు తెలుసనుకుంటాము" అంటూ మొదలెట్టాడు, ఒక సోదరుడు.

"దానికేం?" అని ఏదో అనబోతున్నాడు నాగభూషణం. ఆగమన్నట్లుగా చూశాడో సోదరుడు. చేసేది లేక నోరు మూసుకున్నాడు నాగభూషణం.

"మా ఆశయం అరవై యేళ్ళ పార్టీని ఓడించటం. తరువాత వాళ్ళుచేసే అన్యాయాన్ని అరికట్టడం. పీడిత ప్రజల విముక్తికోసం పాటుబడే యే మానవుడైనా మాకు వోటు యిచ్చి తీరుతాడు. జీవితాన్ని చాలీచాలని నక్షలా ధరించే కార్మికులు, రైతుల మధ్యతరగతి ప్రజల బాగోగులకోసం, మానవుడి ప్రాథమిక స్వాతంత్ర్య హక్కులకోసం మా పార్టీ పోరాడుతుంది. ఈ ప్రాంతంలో ప్రసాదరావు గారి పేరు వినని కొడుకు లేడు. ప్రసాదరావుగారి కార్యపరాయణత్వం, ఆయన ఖ్యాతిని గురించి చెప్పటం అనవసరం. అటువంటి వ్యక్తికి ఓటు యివ్వటం యెటువంటిదో మీరు ఆలోచించుకోవచ్చు. ఈనాడు మీ టీచర్లు ఈ బాధలు పడుతున్నారంటే దీనంతటికీ కారణం ఈ అరవై యేళ్ళ పార్టీ అసమర్థతవల్లనే. అటువంటి పార్టీని ఓడించి దేశంలో కరువుని కాటకాన్ని నిర్మూలించటం మా లక్ష్యం కనుక మీ పూర్తి చేయూత మాకు కావాలి. తరువాత మీ ఇష్టం" అంటూ ఆ సోదరుడు మిగతా సోదరులవంక చూశాడు.

ఆ మిగతా సోదరులలో ఒకాయన అన్నాడు "మీ యిష్టం. మీరు ఆలోచించే వెయ్యండి. ఏది దేశాభ్యుదయం అయితే ఆ పనే చేయండి."

నాగభూషణరావుకి యేమనాలో తోచలేదు. అరవై యేళ్ళ పార్టీవాళ్ళే నయం ఒక్క విషయంలో మాత్రం. వాళ్ళు తననింత సందిగ్ధావస్థలో పెట్టలేదు.

"మీకే వేస్తాను."

"కాదు మాకే వెయ్యమని మేము అడగటం లేదు. ఎవరిని గెలిపించటం దేశాభ్యుదయకరమని తోస్తే వారికే వెయ్యండి."

"తప్పకుండా మీకే వేస్తాను."

"వేస్తారుగదూ" అన్నాడు ఒకాయన.

"తప్పకుండా."

"నాగభూషణంగారిలాంటి వాళ్ళు అండదండలు మనకి. వస్తాం సార్". అంటూ సెల్యూట్ చేసి వెళ్ళిపోయారు.

బ్రతుకుజీవుడా అని లోపలికెళ్ళాడు నాగభూషణం. తను స్కూలుకు పోవాలని ఎంత తొందర పడుతున్నాడో అంత ఆలస్యమవుతోంది. గుండీలు కనిపించటంలేదు. చివరకు వెతకగా వెతకగా. గుండీలు పెట్టుకొని వంటింటి వేపు నడిచాడు. వెళ్తున్నానని భార్యకి చెప్పుదామనే ఉద్దేశ్యంతో. సూర్యకాంతం భోజనం ముగించి కంచం కడిగే ప్రయత్నంలో ఉన్నది. ఇంతలో మళ్ళా గందరగోళం. కేకలు నినాదాలు వినిపించినయ్.

"నన్నివ్వాళ బడికి పోనిచ్చేలా లేరు" అన్నాడు నాగభూషణం భార్యవంక చూస్తూ దిక్కుముఖం వేసి.

"మీరు మరీ విడ్డూరం. వాళ్ళు మీకేం అడ్డు తగిలారు. మీ దారిన మీరుపోక" అన్నది సూర్యకాంతం

"చూస్తూనే ఉన్నావుగా ఇందాకటినుంచి."

"మళ్ళీ వచ్చారా. ఈ పార్టీ ఏమిటి."

"ఇది 'పారా పలుగూ' పార్టీ"

"వాళ్ళకేమని చెప్పారేం?"

"మీకే వేస్తామని చెప్పా."

"అరవై ఏళ్ళ పార్టీ వాళ్ళకి వేస్తామని చెప్పారు గదండీ."

"ఏంచెయ్యమంటావు మరి? అలా అనకపోతే ఇవ్వాళ్ళ బడి చెప్పుకో గలనా?"

"బాగానే ఉంది" అంటూ సూర్యకాంతం దొడ్లోకి పోయింది కంచం కడగటానికి.

ఏవో కార్లు ఆగినట్లు చూశాడు నాగభూషణం. నినాదాలు మిన్నుముట్టుతున్నయ్...

క్షణంసేపు ఏంచేయాలో తోచక దొడ్డి వాకిలి వైపు చూస్తూ నిలబడ్డాడు నాగభూషణం.

"ప్రజా ఫ్రంట్!
వర్థిల్లాలి!"
అరవై ఏళ్ళ పార్టీ నిరంకుశత్వం
నశించాలి!"

అంతటితో నినాదాలు ఆగిపోయినయ్. వీధి మొదటి ఇల్లు నాగభూషణానిదే గాబట్టి తను జారుకోవటానికి కూడా వీలు లేకుండా పోయింది. వాళ్ళింకా రావటం లేదని నిర్ధారణ చేసుకొని త్వరగా దొడ్లోకి గెంతుకుంటూ పోయాడు.

"సూరీ! త్వరగా ఇంట్లోకిపో. వాళ్ళు కేకేస్తున్నట్లున్నారు. నేను లేనని చెప్పు." అన్నాడు బంతిపూల చెట్లచాటున నిలబడి.

సూర్యకాంతం నవ్వుకుంటూ లోపలికి పోయింది. ఇంతలోనే నాగభూషణం గారూ అని కేకలు వినిపించాయ్. సూర్యకాంతం సర్దుకుంటూ పడమింట్లోకి వచ్చి చూసింది.

"నా ఇంట్లో లేరండి." అన్నదామె.

"ఎప్పుడొస్తారండి?" అన్నారొక భుజం మీద బ్యాడ్జిగల మహాశయుడు.

"తెలియదండీ!"

"ఎక్కడికెళ్ళారు?"

వెంటనే అబద్ధమాడటం చేతకాక సూర్యకాంతం కంగారు పడ్డది.

"అసలు ఊళ్ళోలేరండి"

"సరే. ఈ కాగితం తీసుకోండి." అంటూ "ఓటరు మహాశయులకొక విజ్ఞప్తి"ని అందిచ్చాడు. సూర్యకాంతం మాట్లాడకుండా ముసుగువంగి తీసుకొన్నది.

"చూడండి! మహేశ్వరరావుగారంటే వీరే." అన్నాడా వాలంటీరు.

మహేశ్వరరావు గారు చేయెత్తి ఆమెకు నమస్కారం చేయటమూ, ఏంచేయాలో ఆమెకు తోచకపోవటమూ ఒకేసారి జరిగినయ్. వాలంటీరు మళ్ళా ఎత్తుకున్నాడు ఉపన్యాసం.

"అరవై ఏళ్ళపార్టీ చేస్తున్న అన్యాయం ఇంతింత కాదని చెప్పటానికి మా పార్టీ నిదర్శనం. మా పార్టీ రెండు నెలల క్రిందటే స్థాపించబడటం ఆ పార్టీ నిరంకుశత్వానికి చిహ్నం. ముఖ్యంగా మా పార్టీ స్థాపకులు మహేశ్వరరావు గారికి అంటే వీరే—జరిగిన అపచారం ఇంతా అంతా కాదు. అటువంటి పార్టీని కూకటి వేళ్ళతో పెకలించటానికి మీలాంటి ప్రతిఒక్కరి సహకారం కావాలి. తప్పకుండా ఆ ఉద్దేశ్యం మీరు మనస్సులో ఉంచుకొని మీ ఓటును సద్వినియోగం చేయాలని మా కోరిక." అంటూ ఆగిపోయాడు. అందరూ ఒకరిముఖం ఒక[...]రు.

"[...] సూర్య కాంతం[...]

"[...] ఆలోచించి తీరాలి."

"మీకే వెయ్యమంటారు వారు కూడ బహుశ"

"అయితే నమస్కారాలు మిస్టర్! మీ పేరు తెలియదు. మరిచిపోవద్దని చెప్పండి." అన్నాడా వాలంటీరు నక్క తిప్పుకోకుండా.

"వారిని మళ్ళా కలుసుకుంటాం లెండి. వస్తాము." అంటూ మహేశ్వరరావు మళ్ళా నమస్కారంచేసి తిరుగుముఖంపట్టాడు.

"మళ్ళా కలుసుకుంటాం" అనగానే దొడ్లో ఉన్న నాగభూషణం గుండె గతుక్కుమంది. సూర్యకాంతం పెరట్లోకి వచ్చి బంతిచెట్లచాటున నిలబడ్డ నాగభూషణానికి కాగితం ఇచ్చింది.

"నమస్కారం బాబూ! వీళ్ళకి ఆడా మగా భేదం లేదల్లే ఉంది. ఆడకూతురినని గమనం కూడా లేకుండా నా ఎదుట ఉపన్యాసం దంచేశాడు."

"అంతా ఎలక్షన్ స్టంటు." అన్నాడు నాగభూషణం చెట్లచాటునుంచి బయటకు వస్తూ.

"ఏమో మీ ఇష్టం. వాళ్ళ ఇష్టం. మీరు ముందింట్లో కూర్చోండి. నేను వంటింట్లో కూర్చుంటాను. ఎరగక వెళ్ళాను, మీరు లేరని చెప్పటానికి."

"మరేమిటనుకున్నావ్."

"ఏమీ అనుకోలేదు. కానీండి." అంది విసుగ్గా సూర్యకాంతం.

"నేను వాకిట్లోకి పోవటం ఎలాగ? ఇప్పుడే

వాళ్ళకు కనుపిస్తే నువ్వు చెప్పిందంతా అబద్ధ మనుకుంటారు."

"మరేం చేయాలి?"

"ఒక పని చేస్తాను. ఈ పూట బడికి సున్న చుట్టినట్లే వీధితలుపు తాళంవేసి వస్తాను. పెరట్లోంచి వచ్చి పెరటితలుపు కూడా వేసి లోపల కూర్చుందాం." అన్నాడు నాగభూషణం తన తెలివికి తనే సంతోషిస్తూ.

"అదేదో తొందరగా [illegible] కానియ్యండి." అన్నది ...

నాగభూషణం వెంటనే ఇంట్లోకి పోయి తాళంవేసే ప్రయత్నంలో ఉన్నాడు. ఏవో నినాదాలు, పాటలు, కేకలు, బొబ్బలు, అరుపులు వినిపిస్తున్నయ్. త్వరత్వరగా తాళంవేసి వచ్చి పెరటి తలుపుకూడవేసి ఇంట్లోకొచ్చాడు. ఎలాగూ బడి సున్న చుట్టింది కదా అని కోటు విప్పుతున్నాడు.

ఇంతలో ఎవరో వచ్చారు. నాగభూషణాన్ని పిలిచారు. తలుపు కొట్టారు. చిట్టచివరికి తాళంమాసి చప్పరించి వెళ్ళిపోయారు.

"పోకావాళ్?" అన్నాడు ధీమాగా నాగభూషణం.

"ఎందుకు చెప్పండి ఇదంతా."

"ఎందు కేమిటి. ఇదంతా ఓటర్లష్టంటు. ఎన్నడూ మనకి బడి మానే సౌభాగ్యత లేదు. వాళ్ళధర్మమా అంటూ ఎగగొట్టటానికి సాకు దొరికింది."

"మీ ఖులాసా బాగానే ఉంది. అది సరే గాని అసలు మన వోటు ఎవరికి వేద్దాం?" అన్నది చిన్నగా నవ్వుతూ.

"ఆఁ. ?"

'ఎవరు మంచివాళ్ళో అని?" అన్నది కార్యకౌశలం, అమాయకంగా.

"ఎవరికివేస్తాం? అందరూ శ్రీ వైష్ణవులే. అప్పుడు ఆలోచిస్తాంలే. అబ్బా! నిద్ర వస్తోంది." అంటూ పక్కమంచానికి శరీరం చేర్చాడు నాగభూషణం



తెలంగాణం వైపు

దాశరథి

జగత్తులో నేటి [illegible]
దగా పడిన మానవుండు
దీన ప్రజ నేడు మొగం
తుడుచుకొని మేల్కొంచు

ఇక నిద్దుర [illegible] మనకు
ఇక చీకటి [illegible].
మండుతున్న సూర్య [illegible]
మండలాన [illegible]
కాంతి నెత్తురుగా నేడు;
వెలుతురు నెత్తుట్లో నేడు.
వెలుతురు [illegible] కొత్త

పలుగోడలు [illegible]నారు
[illegible]
పలుమేడలు కూలినాయి.

ధనం దాచ గలరు గాని
తేజస్సును దాచ గలరా?
తెరలు [illegible] గలరు గాని
[illegible] ప్రసన్నతను [illegible] గలరా?

తరుణ [illegible] [illegible] [illegible]
ఉప్పు [illegible] [illegible];
ఇక స్వేచ్ఛా ప్రవాహాము
అదిగో తెలంగాణము.

సెక్ర

మరణంలోని మాధుర్యం

శంకరం

"ఒరేయ్ గోపి! ఇంతాకటినుండీ ఎక్కడకు పోయావురా?" అన్నది వెంకమాంబ, లోనికివచ్చి కుర్చీలో కూర్చుంటున్న గోపా లంతో.

"ఎందుకేక?" అన్నాడు - తిరిగి తిరిగి అప్పుడే ఇంటికి వచ్చిన విసుగులో.

"పాపం! రామశాస్త్రిగారు పోయారురా."

"ఎప్పుడే!"

"ఇందాకనే. కొత్త రజవాడ నుంచి రెండు టెలిగ్రాములు వచ్చిరా. పాపం! వాళ్ళ అబ్బాయి శవాన్ని కొంపకు తీసుకొస్తూ ఉన్నాడు. పెద్దవాడు పట్నంలో ఉన్నా డట—ఒకటి వాడికి, రాజమండ్రిలో ఉన్న అల్లుడికి ఒకటి. రెండూ ఇచ్చిరా. ఇదిగో, ఈ పాతిక రూపాయిలు వాళ్ళిచ్చారు. సైకిలు మీద పోతే ఎక్స్‌ప్రెస్ ఇచ్చిరా. ఊం...లే, నీతో వాళ్ళ బంట్రోతు శ్రీరాములు వీరేశు కూడా వస్తాడు. సైకిళ్ళమీద పొండి.

"అబ్బ! ఇప్పుడెవరు పోతారే. కొత్త కూస్తా వెళ్ళాలా. ఇప్పటికే గంటలు దాటిపోతే, రజ వాడ పోయేసరికి ఆరు గంటలు అవుతుంది. రెండు గంటల ప్రయాణం ఇంతమంది - మాటలా! నేను పోలేను."

"బాగుందిరా నాయనా! ఆపద సమయంలో పక్కవారు కొత్త ఆదుకోకపోతే ఎలా నాయనా! మన గాత్రి ఏ స్నానంలోనో, ఏ హోటళ్లలోనో పడుకోండి. లేకపోతే తిరిగి రండి. వెళ్ళిరా."

అంటూ ఆ తల్లి కొడుకుని ప్రోత్సహించి, వీరేశుని పిలిచి, ఇద్దర్నీ పంపింది. వీరేశు కొత్త కూస్తానైన కుర్రాడు. వాడికి హాస్యంగా మాట్లాడేవాళ్ళు ఎప్పుడూ ఇష్టమే. వినేవాళ్ళ కడుపు చెక్కలయ్యేటట్లు నవ్విస్తాడు. అటువంటి పల్లెటూళ్లో పుట్టిన వీరేశుకు సైకిలు తొక్కటమంటేనే ఓ ఆనందం. ఇహ 'బస్తీకి పోతున్నానుగదా' అనుకుంటే, ఆ ఆనందానికి అంతుంటుందా.

"తొందరగా తొక్కండి బాబు! అయి దింటికల్లా ఏమైనా పట్నం చేరాలిసిందే" అన్నాడు వీరేశు.

"ఎందుకురా?" అన్నాడు గోపి.

"మంచి సినిమా ఆడుతోందట—పాతాళ భైరవి. మా వాళ్ళంతా చూశారు బాబు మహా బాగుందట. టెలిగ్రాములిచ్చి చూద్దాం బాబూ!"

అని ఆమాటా యీమాటా చెప్పి కొత్త హుషారు పుట్టించాడు గోపికి. మాటల సందళ్లో, వీరేశు హాస్యపు మాటల్లో పడి, ఏమిటో తెలియని సంతోషంలో ఇద్దరూ గబ గబ త్రొక్కటం మొదలు పెట్టారు.

టెలిగ్రాము లిచ్చేసరికి, సరిగ్గా ఆరు అయింది. టెలిగ్రాములు రెండింటికి కలిసి న్యాయమైన ఖర్చు అయిదు రూపాయలయింది. ఇద్దరూ అలసిపోయారు; పైగా బాగా ఆకలి వేస్తోంది. ఇద్దరూ ప్రక్క హోటల్లో ప్రవేశించారు.

"బాబు! ఆ పళ్లెంలో ఏమిటదికి?" అన్నాడు వీరేశు.

"అదా! గులాబ్‌జామూ" అన్నాడు గోపి.

"ఒకటి తినాలని ఉంది బాబూ!"

"ఏడిసినట్లే ఉంది. మనమొచ్చింది ఎందుకు, చేసేదేమిటి? వాళ్లు చచ్చి ఒకమూల ఏడుస్తూ ఉంటే, మనం వాళ్లడబ్బుతో భాగోతం మాడ వచ్చునురా!"

"బాబూ! కోప్పడకండి. ఎప్పుడైనా రూపాయి ఖర్చుపెట్టే దకమేనా. మనకి అవకాశం. రండి బాబూ!"

హోటల్లో ఏవో యిని తిన్నారు. బిల్లు మూడు రూపాయలదాకా అయింది. ఇచ్చేసి బయటకు వచ్చాడు గోపి.

"ఇచ్చినవి రెండే గద బాబూ! ఎంత డబ్బు

తాగేశాడు. అరిబాబోయ్! ఏడి ఆశ తగలెయ్యా, మూడు రూపాయలే!"

"మరేమిటనుకున్నావ్. ఇది బస్తీ."

"పదండయ్యా!"

దిగివచ్చి, గోపి ప్రక్క కిళ్ళీ కొట్లో రెండు కిళ్ళీలు కట్టించాడు. తనొకటి వేసుకొని వీరేశు కొకటిచ్చాడు. తనొక సిగరెట్టు పెట్టె కొనుక్కొని, వీరేశుకో బీడీకట్ట కొని ఇచ్చాడు. సిగరెట్టు కాల్చబోతుంటే, వీరేశు ఒకటడిగితే ఇచ్చాడు.

వీరేశు కాలుస్తూ "భలె బాగుందండి! ఎంతండి పెట్టె?"

"తొమ్మిదణాలన్న."

"అరిబాబోయ్! అంత ఖరీదే!"

"నడు-నడు! నీకన్నీ కొత్తగానే కనపిస్తాయి. కొత్తగా మొట్టమొదటి బస్తీకి రాకపోతివి. ఇంకో సారైతే, ఆ బిల్డింగ్స్ ఎవరివి? ఎవరు కట్టించారు? ఎంతకు కట్టించారు? ఎలా కట్టించారు? ఎప్పుడు కట్టించారు? ఇలా అడుగుతావు. నీకు సమాధాన మియ్యటం నావల్ల కాదు" అంటూ కొంత విసుగ్గా మాట్లాడాడు. వీరేశు చిన్నబుచ్చుకున్నాడు.

కార్లు, లారీలు, సిటీ బస్సులు, సైకిళ్లు, కిట కిట లాడుతూ జనం. వీటి మధ్య సైకిలు పట్టుకొని వీరేశుకు గోపీతో నడవటం కష్టమైంది. ఎలా అయితేనేం, సినిమాకు రావడం చూడ్డం కూడా జరిగింది.

ఆట అయిన తర్వాత రోడ్లు కొత్త ప్రకాశంతంగావున్నాయి ఇద్దరూ రోడ్డువెంట నడుస్తూ ఉంటే—

"అదేమిటి బాబూ?" అన్నాడు వీరేశు

"అది డ్రింకు షాపు"

"తింటానికేమైనా ఉంటాయా?"

"కాదు. తాగేందుకుంటాయి. నారింజ, బాదం, ద్రాక్ష వీటి రసాలమ్ముతారు"

"ఐతే మనం తాగుదాం పదండి. ఇవాళే గదండి ఏమి ఖర్చు పెట్టినా!"

"సరే" అంటూ ఇద్దరూ లోనికిపోయి చెరో బాదం పుచ్చుకున్నారు. మళ్ళీ బయలుదేరారు. దగ్గర్లో హోటల్లో అన్నం తిన్నారు. బయలుదేరుదా మనుకుంటుండగా ఎదురుగుండా "బర్సాత్" అని పిక్చరు పోస్టరు కనిపించింది. అసలు హిందీ సినిమా అంటే చెవికోసుకుంటాడు గోపి. అందులో బర్సాత్, అఖిల భారత దేశంలో అసామాన్యమైన ఖ్యాతిగడించిన చిత్రం.

"ఒకేయ్ వీరేశు, ఈ పిక్చరు కూడా చూచి పోదాంరా" అన్నాడు గోపి. ఇహ వీరేశు సంగతి చెప్పాలా

బర్సాత్ చిత్రం వదిలేసరికి రెండు గంటలయింది. ఆ చిత్రాల్లో వారు చేసిన ఖర్చు వివరాలు అంతగా నాకు తెలియదనుకోండి. ఐతే మొత్తంగా కాక, చిల్లర ఖర్చులవల్ల లెక్క చెప్పలేక పోతున్నా. కాని మొత్తం మీద భలే జల్సాగా ఖర్చు చేశారంటే నమ్మండి.

సరే, ఇహ సైకిలెక్కి బయలు దేరారు. సరాసరి అయిదింటికల్లా స్వగ్రామం చేరుకున్నారు.

తెల్లవారిన తర్వాత శేటు రామయ్యగారి రెండవ కుమారుడు గోపి నడిగాడు:

"ఏం నాయనా! డబ్బు సరిపోయిందా? నీ స్వంతం యేమన్నా ఖర్చయితే చెప్పు. ఇచ్చేస్తా నాయనా!" తండ్రి చర్చిన విచారం అసలే తొంగిచూస్తున్న ముఖంతో, ఏమో ఖర్చుపెట్టితే ఇచ్చేద్దామన్న ఉద్దేశ్యంతో విచారంగా అడిగాడు.

ఆ దెబ్బ ఎక్కడ తగిలితే మనిషి తలక్రిందులవుతాడో, ఆ దెబ్బ అక్కడే తగిలింది గోపికి. ఏమైనప్పటికీ సమర్థించుకోక తప్పదుగా.

"ఆఁ చాలా కష్టంగా, పొదుపుగా ఖర్చు పెట్టాం. ఇంకా రెండు రూపాయల దాకా మిగిలింది" అంటూ, అవీ, మిగిలిన చిల్లరా, తిరిగి ఇచ్చివేశాడు.

నా యౌవనంలో నా సోదర మానవుల చేష్టలను చూసి మండిపడి, వ్యంగ్యంగా ఏదైనా వ్రాద్దామనిపించేది. ఇప్పుడు వార్ధక్యంలో వాళ్ళని చూసి జాలిపడి ఏదైనా వ్రాద్దామనిపిస్తున్నది.—వాల్ పోల్.

లక్షాధికారి

(కథానిక)

ధనవంతుడై ఉండేటేగాని, అందగాడవడంలో లాభం ఏమీలేదు. ప్రేమాయణాలు ధనవంతులకే పరిమితంగాని నిరుద్యోగులకి ఉద్యోగం కాదు. పేదవాళ్లు తమ పనులు చూసుకుంటూ మాత్రం ఉండాలి. చాలా ఆకర్షణీయుడిగా ఉండటంకన్న శాశ్వతమైన ఆదాయాన్ని పొంది ఉండడం చాలా మంచిది. ఆధునిక జీవితంలో మిక్కిలి గొప్పవి, హ్యూగీ ఎర్స్కిన్ గుర్తించని ఈ పరిణామాలు. పాపం, హ్యూగీ! తెలివితేటలకి సంబంధించినంతవరకూ హ్యూగీ చెప్పుకోదగ్గ [illegible] కాదు. అతను తెలివైన [illegible] చాలా [illegible] కాని, [illegible] ఒకమాట జీవితంలో ఎప్పుడూ అనలేదు. కాని [illegible] నొక్కుల జుట్టుతోనూ, అందమైన [illegible]తోనూ, [illegible] అతను [illegible]మైన [illegible]. [illegible] పురుషులలో అతను [illegible] గా ఉండేవాడు. నిజానికి [illegible] సంపాదించడం [illegible] మిగిలిన [illegible] అన్ని [illegible] పొందడా[illegible] నికి అతను [illegible] ప్రయత్నించాడు. [illegible] స్టాక్ ఎక్స్ఛేంజిలో ప్రయత్నించాడు. కాని, [illegible] స్టాక్ ఎక్స్ఛేంజిలో ఏమిటి చెయ్యగలడు? ఎన్ని వ్యాపారాలు పెట్టినా ఏమీ లాభం లేకపోయింది.

సరే, ఈ పరిస్థితులని ఇంకా [illegible] దానికి అతను ప్రేమలో కూడా పడ్డాడు. అతను ప్రేమించిన అమ్మాయి లారా మెర్టన్ - ఇండియాలో జీర్ణశక్తి, [illegible] పోగొట్టుకున్న [illegible] గారి అమ్మాయి. ఆ కల్నల్ పోగొట్టుకున్న ఆ రెండూ మళ్ళీ ఎప్పుడూ దొరకలేదు. లారాకి హ్యూగీ అంటే చాలా ప్రేమ. అతని కోసం తాళ్ళని ముద్దుపెట్టుకోడానికి సిద్ధంగా ఉండేవాడు. ఇద్దరి మధ్యా ఒక్క పెన్నీ కూడా లేదు. కాని వాళ్లు లండన్ అంతటికీ మిక్కిలి అందమైన జంట. కల్నల్ కి హ్యూగీ అంటే ఇష్టమే కాని, పెళ్ళి మాట అతను వినిపించుకోడు.

"నీదగ్గర పదివేల పౌండ్లు ఉన్నప్పుడు రావోయ్ అప్పుడు ఆ మాట ఆలోచిద్దాం" అనేవాడతను. హ్యూగీ పాపం లారా దగ్గరకి ఓదార్పుకోసం వెళ్ళేవాడు.

ఒక రోజు ఉదయం లారా ఇంటికి వెళ్తూ తన స్నేహితుడు అలాన్ ట్రెవర్ని చూడడానికి వెళ్ళాడు. ట్రెవర్ చిత్రకారుడు. ఆ మాట కొస్తే ఈ రోజుల్లో ఎవరు మాత్రం చిత్రకారుడు కాకుండా ఉన్నారు? కాని ట్రెవర్ మంచి కళావేత్త కూడాను. కళావేత్తలు మాత్రం తరుచు కనిపించరు. దురుసు గడ్డంతోనూ, మోట ముఖంతోనూ ట్రెవర్ చాలా మోటగా కనిపించేవాడు. కాని బ్రష్ పట్టుకుంటే అతను నిజమైన మాంత్రికుడు! అతని చిత్రాల కోసం చాలామంది ఎగబడేవారు. హ్యూగీ వ్యక్తిత్వంలోని సౌందర్యం చేత అతను చాలా ఆకర్షింపబడ్డాడు. చూడడానికి అందమైనవాళ్ళూ, తెలివైన వాళ్ళు మాత్రమే మాటలాడడానికి పనికొస్తారని అనేవాడు. హ్యూగీతో అతని పరిచయం అయ్యేక కొద్దికాలంలో వాళ్ళు చాలా ఆప్త మిత్రులయిపోయారు. ఎప్పుడైనా సరే, హ్యూగీ అతని స్టూడియోకి వెళ్ళగలిగేవాడు

హ్యూగీ లోనికి వెళ్ళేసరికి ట్రెవర్ ఒక ముష్టివాడి చిత్రానికి చివరి అలంకారాలు చేస్తున్నాడు. స్టూడియోలో ఓ చివర ఆ ముష్టివాడు ఒక బెంచీదగ్గర నిలబడ్డాడు. ఆ ముష్టివాడు ముడతలుపడ్డ ముఖంతో, జాలి కలిగించే ముఖభావంతో చాలా జాలి గొలుపుతున్నాడు. వాడి భుజంమీద నల్లటి క్లోక్ ఒకటి ఉంది. అది పూర్తిగా చిరిగిన చింకిపాత. వాడి బూట్లు కూడా పూర్తిగా అతుకులతో వికారంగా ఉన్నాయి. ఒక చేత్తో ఒక మోట కర్రని పట్టుకుని రెండో చేత్తో ఆ ముష్టివాడు పలిగిన

మూలం: ఆస్కార్ వైల్డ్

అనువాదం: "ప్రభు"

ఒక టోపీని ముష్టికోసం పట్టుకున్నాడు.

"ఎంత చక్కని మోడల్!" అన్నాడు హ్యూగీ, ట్రెవర్‌తో కరచాలనం చేస్తూ లోనికి వెళ్ళగానే.

"చక్కటి మోడల్!" గట్టిగా అన్నాడు ట్రెవర్. "అంతేనా. వాడిలాంటి ముష్టివాళ్లు తరుచు దొరకరు. దొరికినప్పుడే అలాగ. రాంబ్రాంట్ వాణ్ణి చూస్తే ఎంత గొప్ప 'ఎచ్చింగ్' తయారు చేస్తాడంటావు? నా అభిప్రాయం!"

"పాపం! ముసలి దీనంగా ఉన్నాడోయ్! కాని, మీ చిత్రకారులకి ఆ దైన్యమే పెన్నిధి అనుకుంటాను!"

"ఔను. ముష్టివాడు సుఖంగా కనపడాలని అనవు కదూ?" అన్నాడు ట్రెవర్ చిన్న చిరునవ్వుతో.

"మోడల్ నిల్చున్నందుకు ఎంత ఇస్తారు?" అన్నాడు హ్యూగీ, ఒక సుఖవంతమైన కుర్చీలో కూర్చుంటూ.

"గంటకొక షిల్లింగ్"

"మరి, ఈ చిత్రానికెంత వస్తుందోయ్?"

"దానికి రెండువేలు వస్తాయి."

"పౌండ్లే?"

"గినీలోయ్... గినీలు. చిత్రకారులూ, కవులూ, వైద్యులూ గినీలలో తీస్తారు."

"మోడల్‌కి కూడా మీ లాభాలలో వంతు ఇవ్వాలోయ్! మీతో సమానంగా శ్రమపడుతున్నారు కదూ?"

"ఛీ... ఆ రంగు వెయ్యడానికి చూడు ఎంత బాధపడాలో — అదీ కాక రోజంతా ఈజెల్ దగ్గర నిలబడాలి. నువ్వు అయితే చెప్పొచ్చు కాని, ఒక్కొక్కప్పుడు చిత్రించడానికి కూడా కొంతకష్టం అవసరమోయ్. సరే కాని. ఇంక మాట్లాడకు— పని చెయ్యాలి. సిగరెట్ కాల్చుకుంటూ కూర్చో."

కొంచెం సేపయ్యాక నౌకరొకడు వచ్చి ట్రెవర్ కోసం ఎవ్వరో వచ్చారని చెప్పాడు. "వెళ్ళిపోకోయ్ హ్యూగీ... క్షణంలో వస్తాను" అని చెప్పి ట్రెవర్ బైటికి వెళ్ళాడు.

ట్రెవర్ లేని అదను చూసుకుని ఆ ముసలి భిక్షుకుడు తన వెనకాల ఉన్న బెంచీమీద కూర్చున్నాడు. వాడి దీనత్వం హ్యూగీ హృదయాన్ని కలచివేసింది. జేబులో తడుముకుంటే ఒక సావరిన్, కొంచెం చిల్లర ఉంది. "పాపం. ముసలాడు! నాకంటే వీడికి చాలా అవసరం ఈ డబ్బు అవసరం— అయినా ఇది నాకొక రెండువారాల పైఖర్చు!" అనుకున్నాడు హ్యూగీ. నెమ్మదిగా ముష్టివాడి దగ్గరికి వెళ్ళి ఆ సావరిన్ నాణెం వాడి చేతులో ఉంచాడు.

వృద్ధుడు కదిలాడు. ఎండిపోయిన వాడి పెదవులమీద చిరునవ్వు మెరిసింది... "మంచిది బాబూ... మంచిది" అన్నాడు.

ఇంతలో ట్రెవర్ వచ్చాడు. తను చేసిన పని మరిచిపో ప్రయత్నిస్తూ హ్యూగీ అతని సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. ఆరోజు లారాతో గడిపి. తన ఖర్చుకి తియ్యటి చీవాట్లు తిని ఇంటికి నడిచి వెళ్ళాడు.

ఆ రాత్రి ట్రెవర్ క్లబ్బులో సిగరెట్ కాల్చుకుంటూ కూర్చుండగా హ్యూగీ వెళ్ళాడక్కడికి.

సిగరెట్ వెలిగించుతూ, "ఏమోయ్! చిత్రం పూర్తి చేశావా?" అన్నాడు

"అయిపోయింది. ఫ్రేమ్ కూడా అయిపోయింది" అన్నాడు ట్రెవర్. "కాని, నువ్వు గొప్ప జయం పొందేశావ్! ఆ ముసలి మోడల్‌కు నువ్వంటే చాలా అభిమానం. నీగురించి అంతా చెప్పవలసివచ్చింది."

"అలాగా! ఇంటికి వెళ్ళేసరికి నాకోసం చూస్తూ ఉంటాడనుకుంటాను బహుశా – నువ్వు హాస్యం ఆడుతున్నావా? పాపం, చాలా దీనవాడు! ఏమైనా సహాయం చెయ్యాలని ఉంది. అంత దీనత్వం కష్టం కాదటోయ్? ఇంటిదగ్గర చాల పాత బట్టలున్నాయి. అవి తీసుకుంటాడను కుంటాను. వాడిబట్టలన్నీ పీలికలైవున్నాయి."

"ఆ పీలికల్లో వాడు అద్భుతంగా ఉన్నాడు. కోటు వేసుకుంటే లక్ష రూపాయిలిచ్చినా వాడి చిత్రం గియ్యను. ఆ పీలికలే అందమంతా అంటాను. నీకైతే దీనరికమో అదే నాకు సౌందర్యం... అయినా వాడితో నీదానం గురించి చెప్తాన్లే."

"అలాగ్! కళాకారులు కఠిన హృదయులు సుమా!" అన్నాడు హ్యూగీ.

"వీటికేంలే కాని లారా ఎలా ఉంది? మోడల్‌కి ఆమె అంటే చాలా [illegible]గా ఉంది."

"ఆమె గురించి చెప్పానంటావేంటి కొంప తీసి?"

"నిజంగా చెప్పాను. హృదయంలేని ఆ కల్నల్ గురించీ, నీ చక్కటి లారా గురించీ, పది వేల పౌండ్ల గురించీ కూడా—"

చాలా కోపంగా చూస్తూ హాగీ, "వ్యక్తిగత విషయాలన్నీ ఆ ముష్టివాడితో చెప్పావు!" అన్నాడు.

చిరునవ్వుతో, ట్రెవర్ "అబ్బాయ్! ఆ ముసలి భిక్షుకుడంటున్నావే. అతను యూరప్ లో పెద్ద ధనవంతుల్లో ఒకడు. రేపు తల్చుకుంటే అతను లండన్ నంతటినీ కొనేయగలడు. రష్యా యుద్ధానికి పోకుండా ఆపగలడు" అన్నాడు

"నీ ఉద్దేశమేమిటి?" అన్నాడు హాగీ మహాశ్చర్యంతో.

"నా ఉద్దేశం ఏమిటంటే, ఇవేళ నువ్వు చూసిన వృద్ధుడి పేరు హౌస్ బర్గ్ నాకు చాలా ప్రియమిత్రుడు నా చిత్రాలన్నిటినీ కొంటూ ఉంటాడు. ఒక నెల్రోజులక్రితం భిక్షుకుడి చిత్రం వేసి పెట్టమన్నాడు. కోటీశ్వరుడి పిచ్చి చూశావా? ఆ చింకిగుడ్డల్లో అంతా—అవి నావేలే. స్పెయిన్ లో కొన్నాను. ఒక పాత సూటు [illegible] బాగానే ఉన్నాడు కదూ?"

"బేరన్ హౌస్ బర్గా! దేవుడా! అతనికి నేను సావరిన్ ధర్మం చేశాను. సావరిన్!" అంటూ దీనంగా కుర్చీలో కూలబడిపోయాడు

"అతనికి సావరిన్ ఇచ్చావా?" అని కేక వేసి, ట్రెవర్ నవ్వుతూ "ఇక అది తిరిగి రాదులే" అన్నాడు.

"ప్లాన్! నువ్వు నాకు చెప్పి ఉండవలసింది. అట్టి మూర్ఖుడినై పోకుండా ఉండేవాడ్ని" అన్నాడు హాగీ కోపంగా.

"సరే. నీకు చెప్పాలంటే, ఒకటో విషయం అంత నిర్లక్ష్యంగా దాన ధర్మాలు చేస్తున్నావని నాకు తెలీదు. అందమైన అమ్మాయిలు మోడల్ గా కూర్చుంటే ముద్దుపెట్టుకో వచ్చు కాని, ఓకురూపి ముష్టివాడు మోడల్ గా ఉంటే ధర్మం చెయ్యడం ఛీ! అదీకాక, హౌస్ బర్గ్ తను డ్రెస్ లో లేకుండా తన పేరు బయట పెట్టడం ఇష్టపడతాడని అనుకోలేదు."

"ఎట్టి తెలివితక్కువ పెద్దమ్మని అనుకుని ఉంటాడు!"

"అది ఏమీలేదు. నువ్వెళ్ళిపోయాక అతను చాలా సరదాగా ఉన్నాడు. నిన్నుగురించి అంత అనురక్తితో యోగక్షేమాలు అడుగుతున్నాడో తెలుసుకోలేకపోయాను. ఇప్పుడంతా తెలుస్తోంది. అతనా సావరిన్ పెట్టుబడి పెట్టి ప్రతీ ఆరుమాసాలకీ నీకు వడ్డీ ఇచ్చేస్తూంటాడు. ఈ కథ స్నేహితులతో చెప్పుకుంటూంటాడు!"

"నేను ఎట్టి దురదృష్టవంతుణ్ణి. ఇక పోయి పడుకోవడంకన్న ఉత్తమమైన పనిలేదు. జరిగినదాన్ని ఎవ్వరితోనూ చెప్పకు. ముఖం ఎత్తి తిరుగడానికి వీలుండదు."

"మతి లేకపోతే సరి! నీ దయాబుద్ధి నే గుర్తిస్తారు [illegible] కాని ... పరిగెట్టకు ... ఇదిగో. సిగరెట్ వెలిగించి నీ లారా గురించి చెప్పు"

కాని హాగీ ఆగలేదు. నవ్వుతున్న ట్రెవర్ ని వదిలిపెట్టి, బాధగా ఇంటికి వెళ్ళిపోయాడు.

మర్నాడుదయం హాగీ కాఫీ తాగుతూంటే బంట్రోతు ఒక విజిటింగ్ కార్డు తెచ్చి ఇచ్చాడు. "గస్టావ్ నాదన్ - బేరన్ హౌస్ బర్గ్ తరపున" అని ఉంది దానిమీద.

"క్షమాపణకోసం వచ్చి ఉంటాడు" అని తనలో అనుకుని, ఆగంతకుడిని పంపమన్నాడు హాగీ.

బంగారు కళ్ళజోడుతో ఒక వృద్ధుడు లోనికి వస్తూ "తమరు ఎర్స్కిన్ హాగీగారా?" అని ప్రశ్నించాడు.

హాగీ గౌరవంగా తల వంచాడు.

"బేరన్ హౌస్ బర్గ్ పంపారునన్ను. ఆయన—"

"నా హృదయపూర్వకమైన క్షమాపణ చెప్పండాయనకి" అన్నాడు తడబడుతూ హాగీ.

ఆగంతకుడు చిరునవ్వుతో, "ఆయన తమకీ ఉత్తరం ఇమ్మన్నారు" అంటూ సీలువేసిన ఒక కవర్ ఇచ్చాడు.

ఆ కవర్ మీద—"వృద్ధభిక్షుకుడినించి మిస్టర్ హాగీ ఎర్స్కిన్ కి బహుమానం" అని వ్రాసి ఉంది.

లోపల పదివేల పౌండ్లకి చెక్ ఉంది.

బ్యాంక్ ఎకౌంట్

గోరా శాస్త్రి

(తలుపు కొడుతున్న చప్పుడు. అక్కయ్యా, అక్కయ్యా అని ఓ స్త్రీ కంఠం.)

అక్కయ్య: (లోపలినుండి) వస్తున్నా. ఉండండి ఎవరో. (తలుపు తీసి) నువ్వటే రాధా!

రాధ: ఏం. అలా ఉలుక్కుమన్నావ్?

అ: ఆఁ, ఏంలేదూ-పట్టుపని వాడేమో అని! పీక్కు తినేస్తున్నాడు. రెండు రూపాయల భాగ్యానికి. పద. లోపలికి. అమ్మ కడుపు నొప్పి ఎలా ఉంది? నిన్నా మొన్నా చూడడానికి తీరికే లేకపోయింది. సంచారించి తేస్తోందా?

రా: పోకపోదులే!

అ: దేన్ని? అప్పునా?

రా: ఛా. కాదె ఆ రెండు రూపాయలు. అమాత్రం భాగ్యానికి అన్నిసార్లు తిప్పడం ఎందుకూ? అంగళ్లో అలాంటి పద్ధతి.

అ: వాళ్ళకేం? నువ్వు వాళ్ళని గానిస్తే అలా అనవ్. మీ బావకోసం వచ్చే స్నేహితులకంటె అప్పులవాళ్లు నయం. ఇంతకూ అమ్మ కడుపునొప్పి ఎలా ఉందంటే చెప్పవేం?

రా: ఈ సంగతి విన్నావా?

అ: లేదు.

రా: నాన్న ఎలక్షన్లకి నిలుచుంటానంటున్నాడు. నెగ్గుతానని అంతర్వాణి చెప్పిందట.

అ: మంచిదేం. ఇంక మనం చెప్పవలసిందేముంటే? కూతుళ్లం అవుతాం గాని, అసలికి అంతర్వాణులం అవగలమా?

రా: బావ నిలుచుంటున్నాడా?

అ: బావ-పాపం-చాలా కష్టంలో వున్నారు. పైకి పద. కాస్త కాఫీ పట్టుకుని నేనూ మేడ మీదికి వచ్చేస్తున్నాను.

* * *

రా: ఏం బావా, ఒక్కడివే గదిలో ఏం చేస్తున్నావ్? లైటు వేసుకోలేదేం?

బావ: చీకటిపడిందా అప్పుడే?

రా: అప్పే లేదు-ఇప్పుడే సూర్యుడుదయిస్తున్నాడు. ఒకసారి ఆ కిటికీలోంచి చూడు. చలి కాలం, రాత్రి ఆరింటికే చీకటి. అందులో ముసురు కూడా. ఇప్పుడు చూడు గది ఎంత ప్రకాశంగా ఉందో?

బా: (రాగవరసలో) ఆరిపోకువే దీపమా!

రా: నేను ఆర్పను. నువ్వు రెండో చరణం పాడినా లాభం లేదు.

బా: ఎంతమాట! నువ్వెప్పుడూ అద్దంలో నీ మొహం చూసుకున్నట్లు లేదు. చూసుకుంటే అలాంటి భయాలు పెట్టుకోవు. నేను అనుకుంటున్నది వేరు. మహానుభావుడు సంపూరి కవికి ఎంత లోకానుభవం ఉందో అనుకుంటున్నాను.

రా: అంటే?

బా: ఆ పాటే తీసుకో. నాయుడు బావ దీపం ఎందుకార్పమన్నాడో?

రా: ఏమో! "వెలుగులో నీమీద నిలపలేదే మనసు" అన్నాడు.

బా: సత్తెం. ఆ వెర్రివాడు, అటువంటి దగాల్లో మనస్సెప్పుడూ ఎక్కడ నిలిచిందా!

రా: అయితే ఎందుకన్నాడట పాపం, ఇలాగ?

బా: ఎలక్ట్రిసిటీ బిల్లు కట్టలేక. ఆ ముక్క ప్రేయసితో ఎలా చెప్తాడు?

రా: అదా సంగతి!

బా: అంతేననుకో! పాపం! ఆ మహానుభావుడు, జ్ఞాని, పిచ్చి ఏ లోకంలో ఉన్నాడో గాని,—

రా: ఎవడు వాడు?

బా: మరెవరు - కారల్ మార్క్స్.

రా: ఏమన్నాడు?

బా: జీవితంలో మనంచేసే ప్రతి పనికీ అట్టడుగున, మన ఆలోచనలకీ, భయాలకీ, ఆశలకీ, అభిమానాలకీ, ప్రేమలకీ అట్టడుగున ఉన్న కారణం ఆర్థిక ప్రోద్బలం అన్నాడు.

రా: బాగా అన్నాడు. అది సరే గాని - నేను ఓ సీరియస్ పనిమీద వచ్చాను.

బా: చంపేశావు. అయితే యివాళెందుకొచ్చావు? నేను వారానికి రెండుసార్లే సీరి-

యాస్‌గా వుంటాను. మంగళవారం సాయంత్రం శనివారం సాయంత్రం. అంతే కావలిస్తే జానకిని అడుగు ఏం జానకీ—మాటల్లోనే వచ్చావ్. కాఫీయేనా, యింతే నువ్వు కాఫీ విషయంలో నా పాలిటి కాశీ అన్నపూర్ణవు.

జానకి: మీ పొగడ్తలెందుకు గాని, రేపటికి కాఫీ గింజలు లేవు. అసలే మీ యిష్టం.

రా: అక్కయ్యా, కాస్త నువ్వేనా చెప్పే బావకి. నాన్న విషయం చెబుదామని వస్తే—ఏమిటో చిత్రంగా మాట్లాడుతున్నాడు.

జా: ఔను. ఆ కుర్రాడు కాఫీ కాస్త గొంతుకలో పోసుకోని... మీ బావ, పాపం, ఆయనకి జీవితం మీద విరక్తి వచ్చేసింది. జాలి పడు ఆయన్ని చూసి.

రా: ఏం?

జా: ఆయన్నే అడుగు.

రా: ఏం బావా?

బా: అవును.

జానకి: ఇంకా విను. ఇంకాయన నాతో కాపరం చెయ్యలేరు. నావల్ల ఆయనకేమీ సుఖం లేదు.

రా: నిజమేనా బావా?

బా: అక్షరాలా నిజం.

జా: అంతే కాదు. ఆయన గాఢంగా కోరుకుంటున్న ఒక్క కోరిక్కి నేను అడ్డు తగుల్తున్నాను.

రా: తగులుతోందా బావా?

బా: —తోంది. ఏమిటిది, పగటి వేషగాళ్ళలాగ, అక్కా, చెల్లెలూ! ఆవిడ వ్యాఖ్యానించడం, నువ్వు పృచ్ఛించడం?

రా: అయితే మరెప్పుడు?

బా: ఏమిటి—ఎప్పుడు?

రా: మహాభినిష్క్రమణం! మన కుటుంబాల్లో యెవరైనా సన్యాసం పుచ్చుకుంటే నిజంగా చూడాలని వుంది.

బా: ఊఁ చూస్తువుగాని. మీ అక్కయ్య దయవుంటే రేపో నేడో ఆ ముచ్చట కూడా తీరిపోతుంది.

(వీధి తలుపు చప్పుడు)

రా: అవునే అక్కయ్యా?

అక్కయ్య: వుండుండు. ఎవరో పిలుస్తున్నారు. చూసొస్తాను.

బా: 'పాలితి దేవ వహ్ని. పురుషుడాజ్ఞ ఘటంబు' అని ఊరికేనే అన్నారా రాధా?

రా: అందుకే కాబోలు నెయ్యి ఖరీదు తెగ పెరిగిపోయింది బావా!

బా: పెరగనీ ఇంకా పెరగనీ. నాకేం! నువ్వైనా కాస్త మీ అక్కయ్యకి చెప్పిచూడు. ఇలా నా ప్రయత్నాలకి ప్రతిదానికీ అడ్డు రావడం బాగాలేదని నచ్చచెప్పు. దాని మంచికే చేస్తున్నా, దానికి గ్రహింపన్నది లేకుండా ఉంది.

రా: మంగళవారం సాయంత్రం నువ్వు పీరియాస్‌గా వున్నప్పుడు చెప్పిద్దాం యీ విషయం. ముందు నా గొడవ విను. నాన్న ఎలక్షన్లకి నించుంటా నంటున్నాడు. అప్పటి నుంచీ యింట్లో యెవరికీ నిద్రాహారాలు లేవంటే నమ్ము.

జా: కిరాణా కొట్టు మనిషి వచ్చాడు. బాకీ యింకా జమకట్టలేదని షావుకారికి చాలా కోపంగా వుందిట.

బా: కోపము, మోహము, నిర్వ్యాపారత—ఇవన్నీ కాపురుష లక్షణాలు. అసలు కోపం ఆరోగ్యానికే మంచిది కాదు.

రా: అది ఒక్క షావుకారికే వర్తిస్తుందా, నీకూ కూడానా?

బా: ఏం జానకీ? యిప్పటికైనా నన్నా పని చెయ్యనిస్తావా? లేదా?

జా: నా అభ్యంతరం ఏం లేదు. కాని అందువల్ల వచ్చే మంచి చెడ్డలన్నీ మీరే చూసుకోండి.

రా: ఏమిటే, అసలు విషయం?

జా: ఏముంది — నీకు తెలిసిందే. మళ్ళీ ఆ బ్యాంకు పిచ్చి పట్టుకుంది. జీతం తీసికెళ్ళి బ్యాంకులో కట్టేస్తారట. ఆయనేదో మహా పెద్ద ఆఫీసరయినట్టూ, వేలకు వేలూ ఆర్జించేస్తున్నట్టూ, బ్యాంక్ ఎకౌంటోయ్ అని పలవరిస్తూంటారు. అసలు రోజులు గడవడమే దిన దిన గండంగా వుంది.

రా: ముందు బాకీలన్నీ తీర్చేసి ఆ తరువాత మిగిలింది బ్యాంకులో వేసెయ్ బావా!

జా: తరువాత ఏం మిగులుతుంది? ఆయన

దివ్య సుందర విగ్రహం, పైత్యం- యీ రెండూ తప్ప యింకేం మిగలేవ్.

రా: పోనీ అవే వేసెయ్యమను బ్యాంకులో.

జా: బ్యాంకువాళ్లు తీసుకోరు. లేకపోతే యీయన బుర్ర తీసికెళ్ళి ఏనాడో తనే బ్యాంకులో డిపాజిట్టు చేసేస్తును. చూడు, ఆ మనిషి ధోరణి! జీతం తీసికెళ్ళి బ్యాంకులో వేసేసి, అప్పులాళ్లందరికీ చెక్కులిచ్చేస్తారుట. ఏమనుకున్నావ్? పాలవాడికీ, పనిమనిషికీ, చాకలి మనిషికీ, ఆ దర్జీ మనిషికీ- అందరికీ. అందులో ఏదో గౌరవం ఉందట. వాళ్ళ ముందు యీయన గారి అంతస్తు దామాషారం భీమేశ్వరుడిలాగ పెరిగి పోతుందట.

బా: అంతే, అంతే, ఎన్ని పురాణాలు పెట్టినా ఆడబుద్ధి అడబుద్ధే అన్నారు యిందుకే. నీకేం తెలుసు? బ్యాంక్ ఎకౌంటు లేదూ సభ్యతకి చిహ్నం. ప్రయోజకుడై ప్రపంచంలో పైకొస్తున్న ప్రతివాడికీ బ్యాంక్ ఎకౌంటు ఉంది.

రా: అంచేత నీకు బ్యాంక్ ఎకౌంటు లేక పోవడం సహజమేగా?

బా: (క్రమక్రమంగా స్థాయి హెచ్చిస్తూ) ఆరు నెలలనుండీ ప్రయత్నిస్తున్నాను. ఒక్క పది రూపాయలు బ్యాంకులో వేసి ఉంచుదామని! వందలు కాదు—వేలు కాదు - పది-ఒక్క రెండు అయిదుల పది. అభాగ్యానికీ - శుభానికీ - మంచికీ-చెడ్డకీ - అక్కరకు వస్తుందిగదా అని. కుర్రాడు ఎదిగి కాలేజీలో చదువుకుంటున్నాడు. నాకా, జుట్టు తెల్లబడి పోతోంది-అదికా పొట్టపెరిగి నీరసం, ఎక్కువైపోతోంది. ఏమో, ఏవేళ కేటో-ముందుజాగ్రత్త అవసరం అన్నాను- ఎంతేనా "[illegible]" అని సామెత-

రా: దాని ప్రకారం మనం అన్నపానమూ బలికేసేమన్న మాట.

జానకి: రాధా! చూస్తున్నావా ఆ మనిషి ధోరణి! ఆరు నెలలనుంచీ యిదే గోలనుకో, యింట్లో! ఏ నెలకానెల తెస్తున్న జీతం అవసరాలు గడవడానికే చాలడంలేదు— వాళ్ళ పదిహేను దాటకుండానే చేబదుళ్లకి ఎదురు చేరాలి. ఇంక మనం బ్యాంకులో దాచుకుందికి ఏం మిగులుతుంది?

(వీధి తలుపు చప్పుడు)

రా: తమ్ముడు కాబోలు నేను ఏమయిపోయానో అని వెతుక్కుంటూ వచ్చినట్టుంది.

జా: తలుపు చేరవేసి ఉంచాను. రానీ, అడుగో గాలిపటంగాడు. ఏరా చంద్రం?

చంద్రం: జానకక్కయ్యోయ్, అమ్మా నాన్నా ఇంట్లో తెగ దెబ్బలాడుకుంటున్నారు. చెప్పకుండా వచ్చేశావేం రాధక్కయ్యా?

రా: నీ పెర్మిషన్ ఎందుకురా నాకు మధ్యనీ!

చం: పోనీ, నాకేం! నీ కోసం రామకృష్ణ గారొచ్చారు.

రా: (ఆత్రంగా) ఏం చెప్పావ్?

చం: (హుషారుగా) నాన్న [illegible]న్నాడని చెప్పాను.

జా: రామకృష్ణ ఎవరే?

రా: నా క్లాస్‌మేట్ సుందరి లేదూ? సుందరి అన్నయ్య.

చం: ఈ మధ్య రాధక్కయ్య కోసం తెగ వస్తున్నాడులే.

రా: ఏడిశావ్. నోరుముయ్. వెధవ పెద్ద కబుర్లు నువ్వూనూ.

చం: నాకేం! నాన్న అతనితో ఏం చెప్పాడో తెలుసా?

రా: ఏం చెప్పాడు?

చం: నేం చెప్పను. నాన్న నే అడుగు. నువ్వు నాతో మాట్లాడకసలు. జానకక్కయ్యోయ్, అమ్మ నిన్నా అర్జంటుగా రమ్మంది. నాన్న మరీ పెద్ద పెద్ద కేకలేస్తున్నారు. ఇల్లు అమ్మేసయినా [illegible]న్నారు.

రా: ఏమిటమ్మా! మా నాన్నగారు ఎలాగయినా [illegible]! "[illegible] నిపుణమతులు" అన్నారు. [illegible]! నీ గోలనూ, [illegible] ఆ డబ్బు బ్యాంకులో వేసేద్దామా, పోనీ! బ్యాంక్ ఎకౌంటు లేనివాడి [illegible]! అలాంటివాడు నీ భర్త అంటే నీకు మట్టుకు ఏం గౌరవం?

చం: అక్కయ్యా, గోలను ముట్టుకుంటే అమ్మ తంతుంది. అడుగో నాన్న.

నాన్న: ఏమర్రోయ్, అంతా యిక్కడే ఉన్నారు! ఏమోయ్ రామారావు. నేనింక యీ చెర, యీ నిర్బంధం - యీ బానిసత్వం- భరించలేను. మనిషి ప్రాథమిక హక్కులకి కూడా

భార్య అడ్డు తగులుతూంటే ఎలాగ ఖర్మ?

బా: అదేనండి—అన్నాళ్లనుండీ నేనూ యింట్లో బాధపడుతున్నాను. చూడండీ నాకు బ్యాంక్‌లో ఎకౌంటు వేసుకోడానికి కూడా హక్కు లేదంటారా?

నా: ఎందుకు లేదు? లేదని ఏ గాడిద అనగలదు?

బా: మీ అమ్మాయి.

నా: కాదూ! బ్యాంకులో ఎంత వెయ్య దలచుకున్నావు. ఓం ప్రథమం అని?

రా: ఎంతో నా? మహా వేస్తే ఓ వెయ్యి రూపాయలు. ఏం బావా?

నా: ఉండు, రామారావ్! ఆ వెయ్యి రూపాయలూ ముందు నాకు ఇచ్చెయ్యి. వెంటనే సరాసరి కట్టేసి పార్లమెంటుకి నించుంటాను. బ్యాంకులో ఉంటే ఏం, నా దగ్గర ఉంటే ఏం?

బా: అదేమన్న మాట; బ్యాంకు బ్యాంకే, మొగుడు మొగుడే. పేపర్లలో ఎడ్వర్‌టైజుమెంట్లు పడుతు ఉంటాయి చూడాలి. ఎన్నెన్ని బ్యాంకులు, ఎంతెంత వసతులు. వాటిలో డబ్బు దాచడానికి ప్రత్యేకంగా భూగర్భపు గదులు— ఎకౌంటు ఉంటే, హాయిగా, చెక్కు రాసేసి,—

నా: అయితే నేను పార్లమెంటుకి నించోడం నీకు యిష్టం లేదన్నమాట!

బా: మహారాజులా నించోండి. నాకు ఓటుంటూ ఉంటే, అది మీకే వేస్తాను, నన్ను మాత్రం బ్యాంక్ ఎకౌంటు ఓపెన్ చేసుకో నివ్వండి.

నా: చేసుకోవోయ్. ఏం జానకీ? అతను బ్యాంకులో డబ్బు వేసుకుంటే నీకేం అభ్యంతరం?

జా: ఏం మాట! నే చెప్తున్నా నా: ఇంటి ఖర్చు బాలన్నీ తీర్చేసి, మిగిలిన నిక్షేపం అంతా బ్యాంకులో వెయ్యమనండి, నాకేం?

బా: మిగలక పోతే?

రా: ఇక సమస్యే లేదు.

బా: పరమేశ్వరా! ఇంతే జీవితం? ఇంతే మన కలలన్నీ? నాకూ ఒక బంగాళా, ఒక చిన్న కారు, బ్యాంకు ఎకౌంటు, చెక్కు పుస్తకం—

రా: నాన్నకి పార్లమెంటులో ఓ సీటు— ఆ పైన దేవుడు మేలుచేస్తే—ఓ మంత్రిగిరీ. విదేశ రాయబారత్వం—లండన్—పారిస్—

నా: ఎందుకు నిజం కాకూడదు యీ కల లన్నీ? నేనూ యథాశక్తి దేశసేవ చేశాను. పదిహేనేళ్లు అవిరామంగా వితంతు వివాహాలు చేయించాను. సహపంక్తి భోజనాలు అర్రేంజ్ చేశాను. అవన్నీ ప్రజలకి జ్ఞాపకం లేవంటావా?

రా: జ్ఞాపకం గనక ఉంచుకుంటే వాళ్లు నీకు వోటు వెయ్యరు.

బా: ఒక్క పది రూపాయలు. నెలకి ఒక్క పది రూపాయలు. బ్యాంకులో వేస్తే సరి, అదే పెరుగుతుంది. పదులు వందలై, వందలు వేలై, వేలు లక్షలై — తరతరాలకే ఎన్నాళ్లో ముప్పి ఒదుకు?

నాన్న: రామారావ్.

బా: ఏమండీ?

నా: వెయ్యి కాయినా వెయ్యి. ముందు ఒక్క రూపాయితో ప్రారంభించు.

బా: కనీసం అయిదు రూపాయిలేనా ఉండాలి.

నా: పోనీ అయిదు రూపాయిలు ఇస్తాను. అప్పుచేసయినా ఇస్తాను. వెళ్ళు.

బా: తప్పకుండా. రేపే తీసుకు పట్టుకెళ్ళి బ్యాంక్‌లో పడేస్తాను. బాలన్నీ చెక్కుల్లోనే తీరుస్తాను.

నా: పార్లమెంటుకి నించోకూడదట. నించోకూడదు. (కోపంగా) ఎందుకని? రాజ్యాంగంలోనే ఉన్న ఆ ప్రాథమిక హక్కుని నేనెందుకు ఉపయోగించుకోకూడదు? అడ్డుపడ డానికి భార్య ఎవరు?

జా: ఇంత స్వతంత్రమైన జ్ఞానం లేనివాళ్లు మీతో రోజూ ఒక్క రావడం, నాన్నా! ఇంట నిలిచి ఇచ్చి గెలవమన్నాం గాని, మిమ్మల్ని బాధపడ వద్దన్నామా? ఆయనకి బ్యాంకులో ఎకౌంటూ, నీకు పార్లమెంటుకి సభ్యత్వం—వీటికే మీకు అర్హత ఉంటే యీ పాటికే మీకు వచ్చి ఉండేవి. ఊరికే పగటి కలలు కని ఏంలాభం? ఆర్థికంగా రోజుకు రోజుకీ కుంగిపోతూ, సంసారం లాగడమే కష్టంగా ఉన్న మనకి—

బా: అందుకే నేను బ్యాంకులో ఎకౌంటు-

జా: పరిష్కార మార్గం దిన వెచ్చాల డబ్బు తీసికెళ్ళి బ్యాంకులో పడెయ్యడం కాదు. చాలనయితే ఎక్కువ ఆర్జించండి.

బా: చేతకాకపోతే?

జా: నోరు మూసుకొని ఊరుకోండి. తీరని కోరికలతో యీ రగడ దేనికి?

చంద్రం: నాన్నా! నువ్వెక్కొచ్చిన రిక్షా వాడు డబ్బులిమ్మని గోల చేస్తున్నాడు.

నా: అన్నట్లు మరిచి పోయాను. జానకీ, నీ దగ్గిరుంటే ఓ పావలా యిచ్చి పంపించెయ్! నిన్నటినించీ నాదగ్గర కాణీ కూడా లేదు!

రా: ఫరవా లేదు. చంద్రం, రేపు రమ్మనరా, రిక్షావాడినీ — బావ చెక్కు రాసి యిస్తాడు తీసికెళ్ళమను!

(ఆలిండియా రేడియో ప్రసారితం.)

పాపం! కాంగెసు!

యం. యస్.

ఈనాటి కాంగ్రెస్ స్థితి స్మరణకు తెచ్చుకుంటే జాలేస్తుంది. ప్రతికి చెడ్డవాళ్ళపట్ల కలిగే జాలిలాంటి జాలి యిది. [illegible] కోటి అపరాభిమానాలను, భక్తి ప్రపత్తులను చూరగొన్న కాంగ్రెస్ నేడు అశేష ప్రజానీకం యొక్క దూషణ తిరస్కారాలను అలవాలమయింది. కాంగ్రెస్ వర్గ స్వభావాన్ని గుర్తించలేక అనేకమంది ప్రసిద్ధ రచయితలు కాంగ్రెస్ భూతల స్వర్గాన్ని నిర్మిస్తుందనే భ్రాంతిలోపడి పాఠకులను కాంగ్రెసు భక్తులుగా తయారుచేశారు. అధికారం రావటంతో కాంగ్రెసు యొక్క వర్గస్వభావం తన నగ్న స్వరూపాన్ని బయటపెట్టేసరికి యీ ప్రసిద్ధులు నివ్వెరపోక తప్పలేదు. ఈనాటికైనా వీరికి తమ జ్ఞాననేత్రాలు విప్పారి కాంగ్రెసుయొక్క వికృత స్వరూపాన్ని తిలకించ గలిగిన అదృష్టం లభించినందుకు సంతసించక తప్పదు. రాజకీయాలను శాస్త్రీయదృష్టితో పరిశీలించగలిగిన యం. యన్. రాయ్‌లాంటి విజ్ఞానధనులు యీ పరిపాలనా స్వరూపాన్ని స్వాతంత్ర్యం రాకముందే చూడగలిగారు. రాయ్ రాజకీయాలతో పరిచయమున్న వారికి యీనాటి కాంగ్రెసు స్వరూపం ఆశ్చర్యం కలిగించదు.

ఈనాడు కాంగ్రెసుకు స్తోత్ర పాఠాలు వల్లించే రచనలకు విలువ లేదు. కాంగ్రెసుకు మంగళగీతాలు పాడే పత్రికలు మార్కెట్టులో చెలామణి కావటం లేదు. కాంగ్రెసు పాలనలో ప్రజల దుస్థితిని గమనించగలిగే పత్రికలకు, పత్రికా రచయితలకు మాత్రమే యీనాడు సంఘంలో గౌరవస్థానం లభిస్తున్నది. కారణం ఏమిటి? ఒకప్పుడు కాంగ్రెసు పేరు చెబితే ఆనందపరవశమైన ప్రజానీకం యీనాడు ఆగ్రహపరవశ మవుతున్నది. ఎందుచేత? కాంగ్రెసుయొక్క ఏం మహాఘనతే యిందుకు సమాధానం యివ్వవలసి వున్నది.

రాజకీయ విజ్ఞాన లోపంవల్ల ప్రజలు కాంగ్రెసును దుయ్యబడుతున్నారా? అయితే అందుకు కూడా కాంగ్రెసే జవాబుదారీ వహించవలసి వున్నది. అనేక ఏండ్లుగా భారతదేశపు ఏకైక రాజకీయపార్టీగా చెలామణి అయిన కాంగ్రెసు హయాంలో ప్రజల రాజకీయ అజ్ఞతకు జవాబుదారీ ఎవరు? కాంగ్రెసు పాలనలో ప్రజలు భోగాలతో తులతూగుతూ కూడా కాంగ్రెసు పట్ల విశ్వాసహీనులై పోయారా? బహుశా కాంగ్రెసు హయాంలో యిలాంటి విడ్డూరాలు కూడా జరిగితే జరగవచ్చు!

"స్వాతంత్ర్యం వచ్చాక అనేక సమస్యలను ఎదుర్కొవలసి రావటంచేత ప్రజలకు చేయగలిగినంత మేలు చెయ్యలేక పోయాం" అని కాంగ్రెసువారి పాట. ఈ అనేక సమస్యలు పుట్టినందుకు కారణం ఏమిటి? పాలకుల తప్పుడు విధానాల వలన కూడా సమస్యలు మోసులెత్తుతవన్న సంగతి గుర్తించితే ఏసమస్య యెందువలన పుట్టుకొచ్చిందో దానికి కారణ

భూతులెవరో మనం గుర్తించగల సావకాశం లభిస్తుంది.

సమస్యలను యెదుర్కొవటమనేది ఒక్క కాంగ్రెసుకే దాపురించలేదు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో మన పాలక దేశమైన ఇంగ్లండుకు చావు బ్రతుకుల సమస్య దాపురించింది. తన పాలితదేశమైన ఇండియామీద శత్రువు బాంబులను సైతం వర్షించాడు. ఆదే సమయాన మహాత్మా అంతటి వాని నాయకత్వాన మత్తగజంబు లనదగ్గ కాంగ్రెసు నాయకులు క్విట్ ఇండియా సమస్యను లేవనెత్తారు. యువక వీరులు రైలుపట్టాలు లాగివైచి, స్టేషనుల వగైరాలను దహనపరచి వీరత్వాన్ని, దేశభక్తిని నిరూపించివేశారు. ఈ సమస్యలను తట్టుకుంటూ కొద్దిమంది ఇంగ్లండు తాబేదారులు భారత పాలన నిర్వహించారు. ఆనాడు వస్తువుల ధరలు యీనాటివలె తారాపథం అందుకోలేదు. నల్ల బజారు, లంచగొండితనం, ఇంత స్వైరవిహారం సలుపలేదు.

"మన స్వాతంత్ర్యం శిశువదశలో వుంది" అంటూ కాంగ్రెస్ భక్తులు ప్రజల అతృప్తిని తృప్తిపెట్టేందుకు ప్రయత్నిస్తారు. పటిష్టమైన రాజ్యాంగ యంత్రాన్ని నిర్మించి మనకు ఇంగ్లీషువాళ్లు అప్పగించిపోయిన సంగతి నెమరు వేసుకుంటే యీ కుంటిసాకుకు ఆస్కారంలేదు.

"ఈనాడు కాంగ్రెసుకు దీటైన పార్టీ యింకొకటి యేదీ?" అని కాంగ్రెసు వారి సవాలు. లేనిమాట నిజమే. దీటైన కాంగ్రెసు పాలనలో దీటైన రాజకీయపార్టీలు, ప్రజలూ, వర్ధిల్లలేదు. ఈనాడు అభ్యుదయ నిరోధకులను సైతం అధికారంలోకి పంపేందుకు ప్రజలు సంసిద్ధులవుతున్నారంటే యీ విపరీత పరిణామానికి కాంగ్రెసువలన ప్రజలు పొందిన ఆశాభంగమే హేతువు.

ఏమైతేనేం తన యావత్ప్రతిష్టను అనతి కాలంలో కోల్పోగలిగిన ఘనత చరిత్రలో కాంగ్రెసుకే దక్కింది. కాంగ్రెసుయొక్క కాంతి యీనాడు కాంగ్రెసు నాయకులవలన గాక, విమర్శకులవల్లనే ప్రజ్వరిల్లుతున్నది. భావి కాలంలో కాంగ్రెసు విమర్శింపబడేందుకు కూడా అర్హతను కోల్పోయినా మనం ఆశ్చర్యపడ నక్కరలేదు.

(పేజీ 8 తరువాయి)

వేసి, అతి స్వచ్ఛంగానూ నిర్దిష్టంగానూ కనబడే వర్తమానాన్ని వదలిపెట్టి యెక్కడో మసక మసకగా, అగమ్యంగా వుండే భవిష్యత్తులో నమ్మకం పెట్టుకొనడం కేవలం వెర్రితనం మాత్రమే!

పోతే, కాంగ్రెసును ఏవిధంగా మరమ్మత్తు చేయాలన్న విషయాన్ని పండిట్ నెహ్రూ స్పష్టీకరించి యుండలేదు. సూక్ష్మ దృష్టిని సారించి చూచినప్పుడు కాంగ్రెసును సంస్కరించుటకు రెండే రెండు మార్గాలున్నాయని తెలుస్తుంది. ఒకటి: ఎంపుకు విధానము. అంటే కాంగ్రెసు నుండి దుష్ట, స్వార్థ, నీచ శక్తులను తొలగించి మంచివారినే ఎన్నుకోవడం. సర్వదా యీ దుష్టశక్తులు సంఘంలో తమ స్థావరాన్ని మరింత పటిష్టంగా చేసుకొనుటకే ప్రయత్నిస్తవి కాని ఒకంతట లొంగిపోవు. ఈ పద్ధతి ద్వారా మరమ్మత్తు చేస్తే, కాంగ్రెసునుండి అధిక సంఖ్యాకులు బయటకు నడవ వలసి వుంటుంది. తత్ఫలితంగా కాంగ్రెసు బలహీన మవుతుంది. అందువల్ల ఈ పద్ధతి అప్రయోగం.

ఇక రెండవది: పరివర్తన విధానము. అంటే సంఘంలోని అవినీతి పరుల వర్తనను పూర్తిగా మార్చివేసి వారిని స్వార్థరహితులను చేయడం. అది అసాధ్యం కాకపోయినా కష్టసాధ్యం. ఈ విధంగా కాంగ్రెసు సంస్కరింపబడా లంటే కాలవ్యవధి అమితంగా కావలసి వుంటుంది. అందువల్ల గత సంచికలోనే శ్రీ యం. యస్. చలంగారు సూచించినట్లు "పరిపాలనా భారం కాంగ్రెస్ నుండి తప్పించి తనను తాను సంస్కరించుకొనేందుకు తీరిక యివ్వాలి." అది మన ముఖ్య కర్తవ్యం! అందుకు తగినఅదను, అవకాశం మన చేతిలోనే వున్నయ్.

ఈ విధంగా యథార్థాన్ని కప్పిపుచ్చక కాంగ్రెసును విమర్శించుట ప్రజలను అపమార్గముకు తీసుకు వెళ్ళడ మవుతుందా? నిష్పాక్షిక, నిర్మాణాత్మక, నిర్దుష్ట విమర్శలకు నిలయమైన "స్వతంత్ర" పత్రికను ఇకనైనా శ్రీ డి. యం. రాజుగారు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

సరిపల్లి ద్వారకనాథ్

స్కెచ్

ప్రయాణంలో ముచ్చట్లు

రంధి సోమరాజు

ఈమధ్య రైలుప్రయాణాలమీద ఎన్ని కథలైనా వింటున్నాం. రైలుబండి ఓ ఛోటా భూలోకం కాబట్టి ఆ లోకంలోని ఎగుడు దిగుడులు చూడకుండా ఎట్లా ఉండగలం? తెల్లారితే ఏదో పని; అంచాత ఎక్కడికో ప్రయాణం ఉంటూనే ఉంటుంది.

చేస్తూన్న పనిలో సంగతులు; జరుగుతూన్న ప్రయాణంలో ముచ్చట్లు లేకుండా ఎట్లా ఉంటాయి? మానవమాత్రుడైనవాడు నిల్లం కొట్టిన రాయిలా ఉండలేడు కదా! రైలెక్కుతాడు; నోరు విప్పుతాడు. ఏపనీ లేకుండా ఉంటున్నాడని అంటారుగాని మాట్లాడే పని చేస్తున్నాడని ఎందుకనరో! నిజానికి అందులో మాత్రం సంపాదన లేదా? ఎదుటివారి హృదయాలనైనా—కనీసం డబ్బు రాబట్టలేకపోయినా—సంపాదించవచ్చు. ఇక ఈ పనిలో ఎంత కీర్తింపు లేకపోతే రాజకీయ నాయకులు ఇందులో ఎందుకంతటిదిగా తరిఫీదు పొందుతారు! 'లెక్చర్లు దంచడం' కాదు అంటారు కాని మరి ఆ ఉపన్యాసాలెంతెంత పనికేసుకుంటున్నారో ఎవరికి తెలియదు? ఈమధ్య ఉపన్యాసాల జోరు లేక 'ప్రతికాం' అనుకున్నాం గాని ఇక ఎన్నికల సంబంధం దగ్గర పడింది గాబట్టి ఇక కంఠాలంబరవీథిని విహారం చేస్తాయి. కన్ను మూసేవాడిని మిన్ను విరిగి మీదపడిపోతూన్నట్టు, తెన్ను చూసుకోమని వెన్నుతట్టి మరీ చెప్తారు. వోటిమ్మని అడుగుతారు. కోటి రూపాయల విలువచేసే వోటు చేతో కోటు జేబులో వేసుక పారిపోతారు.

అయితే రైలుబండి మాట చెప్పి ఉపన్యాసాల పాటలోకి జారిపొయ్యావేమిటయ్యా అని అప్పుడే అడిగెయ్యకండి. కొంచెం ఓపిక పట్టండి.

నిజానికి మాపెట్టెలో అనేకరకాల ముఠావాదులంతా పీఠం వేసుకొని భరతం చేసినా పనికిరాని తమ చిట్టాలు విపులంగా విప్పుకూర్చున్నారు.

రైలు పట్టాలను పీకే వాళ్ల దగ్గరనుంచి, భూములను దాన పట్టాలుగా పొందే వాళ్ళ వరకూ పోయారు. ఒకాయన నరసాపురం రూటుకు పోతానంటే, మరొకాయన "అటు పోతే బస్సు రూటెట్లా వస్తుందోయ్ వెర్రి పుల్లయ్యా ఇలా సేరుగా పోదాంరా" అంటూ ఆయన్ను ఆపటానికి ప్రయత్నిస్తున్నాడు. నిలబడి వున్న ఒకాయన నిట్టూర్పు గాడ్పులతో సతమతమౌతూ "సీటు దొరికితే బాగుండు"నని అనుకుంటూ ఉంటే "ఎక్కడి సీట్లండీ, క్లాసొచ్చినా కాలేజీలో సీటివ్వరు కాదు" అని ఓ విద్యార్థి వాపోయాడు.

ఇంతలో ఓ చిలిపికళ్ళ చిన్నవాడు "దొంగలున్నారు జాగ్రత్త" అన్న అక్షరాలను, పట్టిపట్టి చదివి "ఎవరు దొంగలండి బాబూ?" అని ఓరచూపు చూసేసరికి ప్రక్కనున్న పండంటి ముసలాయన "బాబూ ఇంతకుముందు కాంగ్రెసులో పెద్దమనుషులున్నారు, వోటు వాళ్ళకుమాత్రమే ఇవ్వండి" అని ప్రచారం చేసే వాళ్ళం. ఇప్పుడంతా తారుమారైంది కాబట్టి "కాంగ్రెసులో దొంగలున్నారు జాగ్రత్త" అని ప్రచారం చేస్తున్నాను. అని ఓ దగ్గు దగ్గాడు. వెంటనే ఇంకొక పెద్దమనిషి "మీకా దొంగలతో వాటా తెగ లేదేటండి బాబూ; రంగు ఫిరాయించారు" అన్నాడు. వెంటనే అంతా గొల్లున నవ్వారు. ఈ నవ్విన వాళ్ళలో ఒకాయన తాపీగా చుట్ట ముట్టించాడు. "ఏమండోయ్ మీరు చుట్ట కాలిస్తే నాకు పడదు. కాస్త మానెయ్యండి. మాకిష్టం లేకపోతే మానెయ్యాలి కూడాను" అన్నాడో సద్బుద్ధి. ఇంతలో "పొగతో నడుస్తున్న బండిలో పొగ లేకపోతే ఎట్లా సార్" అంటూ మరో సోదరుడు సిగరెట్టు ముట్టించాడు. "ఇది చుట్టంత డేంజరు కాదులెండి" అని ఓ ఇకిలినవ్వు నవ్వాడు.

ఇంతలో మా బండి నిడుదవోలులో ఆగిపోయింది. మా బండి కెదురుగుండా మరో బండి రాజమండ్రి పోయేది వచ్చి ఆగింది.

ఆ బండిలోనికి బియ్యం, రాజమండ్రీ నగరానికి సరఫరా చెయ్యాలని ఎవరికి తోచినవి వారు చేరవేసి ఉడుత సాయం చేస్తున్నారు. ఇది మా పెట్టెవాళ్ళను ఆకర్షించింది. "అయ్యో చూశారూ, దొంగ బియ్యం యెట్లా రవాణా అవుతున్నదో! పల్లెల్లో కావలసినంత సరకు. మన పేపర్లలో కావలసినంత తరుగు. ఇదేమి చిత్రమో! ఒక్కడు వీళ్ళను పట్టుకోడు" అని బాధపడ్డారు. ఇంతలో ఓ బుస్కోటాయన "పాపం వాళ్ళేమి చేశారండీ వీళ్ళను పట్టుకుంటే కుంచెడు దొరికేను. రెండు కుంచాలు దొరికేను. పెద్ద పెద్ద ధాన్యం పురులు కొట్లలో దాచి గొడ్డలు పెడుతూన్న వాళ్ళను పట్టుకోవాలి గాని - ఇంతకీ ఎవర్నని ఏముంది లెండి. ఆ పెద్ద ఆసాముల దగ్గరకు పోవటానికి గుండెలు ఉండవు. కాని ఆ బిచ్చగాళ్ళ గుండెలు చీల్చటానికి కావలసినన్ని తుపాకిగుండులున్నాయి" అనేసరికి అంతా అతనివైపే చూశారు. ఈ మాట వినగానే ఒకాయన మరొకాయన చెవిలో "కమ్యూనిస్టేమిటోయ్" అన్నాడు. గోడలకు చెవులున్నట్టే రైలు పెట్టెలకు చెవులుండటం సహజం గనుక "ఏ యిస్టు అయితేనేమి లెండి. కాంగ్రెసుకు వ్యతిరేకి అయితేసరి. మిగతా వారికందరికీ ఇష్టులే" అని ఓ మీసాలాయన అనేసరికి అంతా పకపకా నవ్వారు. మా బండి లంఖణాల బోటులాగా నడుస్తూండటమే కాకుండా కొంతమంది కళ్ళలో బొగ్గు నలుసులు చల్లి లంఖణాలు చేసిన వాడి ముఖంలా పీక్కు ముఖాలను తయారు చేసింది. అది యెల్లాగో ఓలాగ తాడేపల్లి గూడెం చేరేసరికి ఉన్న జనం చాలరన్నట్టుగా, జనం విపరీతంగా కోటా గుడ్డకు, సినిమా టిక్కెట్లకు యెగబ్రాకినట్లు ఆడ మగ విచక్షణ లేకుండా "అంతా ఒక్కటే" అన్న నినాదం ధ్వనించేట్టుగా ఏకమయి త్రోసుకొని, త్రొక్కుకొని దిగేవారిని దిగనివ్వకుండా యెక్కేవారిని యెక్కనివ్వకుండా బ్రతికేవారిని బ్రతకనివ్వకుండా చచ్చేవారిని చావనివ్వకుండా ఎవరి ఆదుర్దాలలో వారు, ఎవరి ఆతృతల్లో వారు పెట్టెలు విసిరి, కాళ్లు విరిచేస్తూ, మూటలు లాగి తలకాయలు చిదుగ పొడుస్తూ చిన్నచిన్న కలహాలతో దిగినవాళ్లు దిగిపోగా యెక్కినవాళ్ళు యెక్కారు. ఇదిచూసి మా పెట్టెలోని ఓమనిషి, అమాంతంగా సన్యాసిగా మారిపోయి "అయ్యో! ఈ ప్రయాణాలు రోజురోజుకూ పాపాల్లా పెచ్చు పెరిగిపోతున్నాయి. ఇదేం కర్మమో" అని గిలగిల కొట్టుకుంటూంటే "రైలులో పాపాలు కూడా హెచ్చుగానే ఉన్నాయి" అన్నాడు మరొకాయన, భుజాలు రాసుకపోయిన ఓ అబ్బాయి, అమ్మాయిలవైపు చూస్తూ.

ఇదే సమయంలో రైలు నడుస్తూండగానే మా పెట్టెలోనికి ఓ అబ్బాయి వచ్చాడు. ఐతే ఆ అబ్బాయి అడుక్కునేవాడు కావడంవల్ల అతను ఓ పాట పాడటాని కుపక్రమించాడు. ఆపాట పాడకపోతే మాత్రం అతన్ని ఎవ్వరూ అడుక్కునేవాడని అనుకోరు. అయితే అడుక్కునేవాడిట్లా ఉండాలని ఎక్కడైనా వ్రాసి ఉందేమిటి? ఇలా శుభ్రంగా ఉండటంకూడ ఓ అందుకు మంచిదేకదా! మనుష్యుల మధ్య నుంచి తిరిగేవాడు ఎవ్వరూ అసహ్యించుకోరు. ఐతే ఆ కుర్రవాడు బలే పాటొకటి పాడాడు. చాల శ్రావ్యంగా కంఠమెత్తాడు. ప్రతియొక్క చెవుల్లో గింగురుమనేట్టు, గుండెల్లో నిండుకొనేట్టు పాడాడు. పర్మిట్లగురించి ప్రాజెక్టుల గురించి, ఇక మతాలదగ్గరనుంచి రాజకీయ నాయకుల ప్రాబల్యంమీదినుంచి, ఐక్యరాజ్య సమితి పటాటోపంవరకూ పయనం సాగించాడు. వాడిగా దాడి చేశాడు. వేడిగా నిట్టూర్పు విడిచాడు. కాలమంతా వాడి కాలమన్నాడు. లోకమంతా శోకమయమన్నాడు. ఇలా యెన్నో అన్నాడు ఆలా అన్ని అని చెయ్యి చాచాడు. గుమ్మడికాయ దొంగంటే భుజాలు తడుముకున్నట్టు ఏమంటే తమమీద పడిపోతుందో ఏమో అని ఒక్కడూ అతని కడ్డు ప్రశ్న వేయలేదు. మౌనం అంగీకార సూచకమనైనా అనుకోలేదు. ఐనా చేసిన పాపాలు చెపితే పోతాయన్నట్టు, చేసిన తప్పులు తామే ఆ అబ్బాయితో దబ్బా వాయించుకొని పాపాన్ని అతనికిచ్చిన డబ్బు

లతో కడిగేసుకుంటూన్నట్టు, అతను అడగ టమే తడవుగ, కానీ కాదు, అర్థణా కాదు ఒక్కొక్క అణా ఇచ్చారు. ఇదంతా చూసి సహించలేకో ఏమో ఓ వాది, న్యాయవాది అనుకున్నా సరే, రాజకీయవాది అనుకున్నా సరే అతని కదోవ్యాధి అనుకుంటాను, తిన్నగా కూర్చోక, "ఏం అబ్బాయి, ఇట్లా ప్రభుత్వా లను, పార్టీలను తెగనాడుతూ, వాటి సంగతి పూర్తిగా తెలియకపోయినా అర్థం లేకుండా ఏవో నాలుగు విమర్శలు చేయడమే ఓ గొప్ప అనుకొని, నోటికొచ్చినట్టు వాగుతూ ఇలా నీచంగా అడుక్కునే బదులు ఏదైనా పని చేసుకోరాదూ" అని అనేసరికి అంతా భేష్ భేష్ అన్నారు. అయితే ఆ కుర్రవాడు జవాబు చెప్పకుండాపోలేదు. ఒక్కసారిగా ఆ అబ్బాయి "అయ్యా నే నడుక్కోవటం లేదు" అన్నాడు. "అయితే మరేమిటి" అన్నట్టుగా అంతా మహాదాశ్చర్యంతో అతనిలోకి విలోకించారు. అప్పుడా అబ్బాయి "నేను పాడటమనే పని చేస్తున్నాను. అది మీకు నచ్చింది. అందుకు డబ్బులిచ్చారు. ఇంత ఇమ్మని నే నడగలేదు. ఇవ్వనివాళ్ళను నేనేమీ అనలేదు. నిజంగా ఇందువల్లనే, నే నడుక్కునేవాడి నయ్యానా కాబోలు! మోళీవాడు వస్తాడు. విద్య చూపిస్తాడు. మీకు నచ్చితే డబ్బులిస్తారు. లేకపోతే చూసి వెళ్ళిపోతారు. పాములవాడు వస్తాడు. పాములను చూపి ఆడిస్తాడు. మెచ్చిన తల్లులు బియ్యంపోస్తారు. మెచ్చని అమ్మలు చూసి ఊరుకొంటారు. పంతులుగారు వస్తారు. తిథి వార నక్షత్రాదులు, దుర్ముహూర్తాలు చెప్తారు. వాటిమీద నమ్మకమున్నవాళ్ళు ఆయవారం పెడతారు. లేనివాళ్లు బియ్యం నిండుకున్నాయని పొమ్మంటారు. రాజకీయవాది వస్తాడు. తన సత్తా, తన పార్టీ గొప్పతనమూ మీ ముందు ఏకరవు పెడతాడు. వోటిమ్మని అడుక్కుంటాడు. అతని గుణగుణాల్ని బట్టి ఇచ్చినవాళ్లు ఇస్తారు లేనివాళ్లు లేదు. ఇందులో తప్పేముంది? తెల్లారితే ప్రపంచంలో అడుక్కోని వాళ్ళెవ్వరు? ఇది నా విద్య. నే చేసింది తప్పుకాదు. ఇక నేను నోటికొచ్చి నట్టు వాగినట్లు మీరు సెలవిచ్చారు. అట్లా చేసేది మీరు కాని నేను ఎన్నటికీ కాదు. రోజు కో పార్టీలోకి మారుతూ, పార్టీ సూత్రాలను విడదీసి ఇతర పార్టీలతో చేతులు కలుపుతూ, మంచి చేస్తాం అని చెప్పి పబ్బం తీరిన తర్వాత అందుకు భిన్నంగా ప్రవర్తించేవాళ్లు మీరే. మీ మాటలకు చేతలకు సంబంధం ఉండదు" అంటూ ఆ అబ్బాయి ఇంకో పెట్టెలోనికి వెళ్ళిపోయాడు.

అంతా నోరు వెళ్ళబెట్టి అతనివైపు చూస్తూ మాటలేని మనుష్యులైపోయారు.

నామట్టుకు నేను ఇక మన దేశంలో అడుక్కునే వాళ్లు లేరని అతను చెప్పిన దాన్నిబట్టి నిర్ణయించుకున్నా.

ఇంతలో మా స్టేషను వచ్చేసింది. అయ్యో! ఇంకా ఇలాంటి ముచ్చట్లు ఎన్నో చూడకుండానే దిగిపోవలసి వచ్చిందే — అన్న బెంగతో దిగిపోయాను.

నిజానికి దిగిపోయే సమయం వచ్చినప్పుడు ప్రైమినిస్టరైనా దిగిపోక తప్పదు కదా!

ఇంతకీ ఆశ్చర్య పడవలసిన విషయమేమి టంటే ఆ పాట పాడిన అబ్బాయిని ఎవరో పట్టుకొని "ఇంకెక్కడికి పోతావురా దొంగ వెధవా. ఇక ఇంట్లో నిన్ను కట్టేస్తాను" అన్న ముక్కలా స్టేషనులో విన్నాను.

"అయితే ఈ ప్రపంచకంలో ఎవరు చెప్పేది నిజం బాబూ?" అని నా వెనకాలే ఎవరో ప్రశ్నించినట్లయింది.

నేనేం జవాబు చెప్పను?



క్రిమి వినాశానికి ఉపయోగించే "డి. డి. టి." పొడరు తప్పితే పర్షియాకు అమెరికా మరేమీ సాయము చెయ్యలేదని ప్రధాని ముసాదిక్ డిసెంబరు 11వ తేదీ పార్లమెంటులో పేర్కొన్నాడు.

రసాత్మక చిత్రం "మల్లీశ్వరి"

ఆరుద్ర

చలనచిత్రం అధునాతన కావ్యరూపం అని అతినవ్య- అలంకారికు లందరూ ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం. గాని దీనిని ఋజువు చేసేందుకుగాను ఇంతవరకూ దేశవాళీ చిత్రాలలో ఏ ఒక్కటీ ఉపకరించడానికి చిత్తశుద్ధిగల ప్రతి విమర్శకుడూ అంతరాళంలో సంకోచిస్తూనే ఉన్నాడు. ఇన్నాళ్ళకి నిజంగా రసాత్మకమైన చలనచిత్రం తెలుగునాట వెలిసింది.

దేవులపల్లి కృష్ణశాస్త్రి, శేఖర్, ఆది ఇరానీ, కృష్ణయ్యర్, రాజేశ్వరరావు, హరిబాబు, భానుమతి, వాహినీ స్టూడియో.

ఒక్కొక్కరూ ఒక్కొక్క దిగ్గజం! స్రష్టలూ, ద్రష్టలు. వీళ్ళని కూడగట్టుకొన్న ఉపద్రష్ట కూడా మహాస్రష్ట కాగలడు. కాని బి. ఎన్. రెడ్డి కళాకారుడు. అందరిలోనూ తానే ప్రతిబింబిస్తాడు. కలిసి కట్టుగా పనిచేసి నిర్మించిన చిత్రం కళాఖండం.

ఆమధ్య సినీ టెక్నిషియన్ల సమావేశం వాహినీ స్టూడియోలో జరిగింది. సభకి దేవకీ బోసు వచ్చాడు. బి. ఎన్. రెడ్డి దేవకీబోసూ ఇంచుమించు ఒకలాగే కనిపించారు. కొంతమంది రెడ్డిగార్ని దక్షిణభారత దేవకీబోసు అన్నారు. ఇదికాదు అసలు విషయం. ఆ సభలో బోసు "మన సంస్కృతిని మరచిపోకండి! వైదేశిక వాతావరణాన్ని గుడ్డిగా అనుకరించకండి. దేశీయతని, జాతీయతని చిత్తశుద్ధితో చిత్రించండి" అని ఆక్రోశించాడు. ఇవాళ "మల్లీశ్వరి"లో బి. ఎన్. అక్షరాలా బోసు చెప్పిన మాటలని ఆచరణలో పెట్టడం యిలా సాధ్యమవుతుందో ఋజువు చేశాడు. మాటలలో దేవకీ బోసు, చేతలలో బి. ఎన్!

వాహినీవాళ్ళ వ్యాపారచిహ్నం, దాని గుర్తు సంగీతం, అయిపోయిన దగ్గర్నుంచీ—చిత్రంలో జాతీయత ఉట్టిపడుతుంది. కథాకాలం కృష్ణరాయల రాజ్యంరోజులు. కృష్ణరాయలు కన్నడ రాయడు. ఇది ఆముక్తమాల్యదలో సాక్షాత్తూ ఆంధ్రవిష్ణువు వ్రాసుకున్న మాట. కన్నడరాయడి కాలాన్ని చిత్రించడానికి హంపీ శిల్పాలు ఎంత సబబో కన్నడ గీతం 'లంబోదర లకుమికరా' అంతకన్నా ఔచిత్యోపేతం.

అవును. చిత్రంనిండా ఔచిత్యం ఉంది. అడుగడుగునా రసం ఉట్టిపడుతుంది. కారణం: ఏం రాస్తున్నారో, ఏం తీస్తున్నారో రాసినవాళ్ళకీ, తీసినవాళ్ళకీ, రాస్తున్నప్పుడు తీస్తున్నప్పుడు క్షుణ్ణంగా తెలుసు. దర్శకుడు నిజంగా దర్శకుడు. 'మీరు బాగా రాశారండీ' అని కృష్ణశాస్త్రిని మెచ్చుకోబోతే "అబ్బే- బి. ఎన్. రాయించుకొన్నాడు" అంటాడు. "చక్కని సంగీతం ఇచ్చారు" అని రాజేశ్వరరావుని పొగిడితే "నాదేం లేదు- బి. ఎన్. ఇప్పించాడు" అంటాడు. ఇవి మొహమాటం మాటలు కావు. దర్శకుడు సమష్టిగా పని చేయించుకోడంలో ఉదాహరణలు.

పద్మసాలీల గ్రామంలో పనిపాట్లు, రాయలవారి రాణివాసంలోని కట్టుదిట్టాలు కళ్ళకి కడతాయి. శేఖరంగారు యెంత వాతావరణం సృష్టించారో, కృష్ణశాస్త్రి అంత వాతావరణం మాటల్లో పొదిగారు. తిరునాళ్ళకి వెళ్ళి తిరిగి వస్తున్నప్పుడు బండిపాట. ఎడబాసిన ప్రేయసీ ప్రియుల మేఘ సందేశం చిత్రిస్తున్నప్పుడు ఇరానీ కెమేరా కూడా మాట్లాడుతుంది. హోరున వాన కురుస్తున్నప్పుడు సత్రంలో తల దాచుకొని ఉబుసుపోకకు పదం పాడి అభినయించే ఘట్టంలో, కూతురు వానలో చిక్కుకొందని తల్లి తండ్రి వాదించుకొన్నప్పుడు కృష్ణయ్యర్ని అభినందించాలి. గాలికి ఉత్తరీయం ఎగురుతూ ఉంటుంది. సంభాషణలు స్ఫుటంగా ఉంటాయి. తెల్లారితే ఊరిదిస్తారని తెలిసి చరమరాత్రి సుఖంగా గడపాలని చిన్ననాటి చిలిపి పాట వెర్రి నవ్వుతో పాడుతూ భానుమతి గుండెల్లో శూలాలు గుచ్చుతుంది. కళ్ళంట నీళ్ళు తిరుగుతాయి.

నిజం "మల్లీశ్వరి" కళ్ళంట నీళ్ళు పెట్టిస్తుంది గాని కడుపుబ్బ నవ్వించదు. (కడుపుబ్బ నవ్వించేది హాస్యం కాదు అంటాడు అలంకార శాస్త్రజ్ఞుడు) అడపా దడపా పెదవులకొసని, హృదయంలోపల చిరునవ్వులు మొలిపించి ఊరుకొంటుంది. ఇందాక చెప్పానే దిగ్గజాలని వాళ్ళలో ప్రతి ఒక్కరూ ఏదో ఒకప్పుడు చిత్రంలో తమ ప్రజ్ఞ చూపెట్టి మన గిలిగిళ్ళు పుచ్చుకొంటారు.

"సాంకేతికంగా బి. ఎన్. క్షమించరాని తప్పులు చేశాడేమిటి!" అనిపించే ఘట్టాలు కొన్ని ఉన్నాయి. శిల్పాచార్యుడు నగంలోని చెక్కడాలు చూసి నాగరాజుని 'ఏమా రెవరు?' అని ప్రశ్నిస్తాడు. అప్పుడు అతని చూపు కెమెరాకి ఎడమవైపు ఉంటుంది. నాగరాజు ఏదో పిచ్చిగా జవాబు చెప్తాడు. అతడి చూపుకూడా కెమెరాకి ఎడమవైపు ఉంటుంది. ఏదో ఒక్క షాటులో కాదు. ఇంచుమించు ఆ సన్నివేశంలో ప్రతి షాటులోనూ అంతే. సరా ఆలోచిస్తే నాగరాజుకి మతిపోయింది అని ఉద్ఘాటించడానికి బి. ఎన్. ఈ సాంకేతిక దోషాలు చేశాడేమో అనిపిస్తుంది. ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ "పేరడయిన్ కేసు" చిత్రంలో పెద్ద లాంగ్ షాటు ఒకటి చూపెట్టి వెంటనే క్లోజ్ షాటు చూపెట్టాడు. సహజంగా "జెర్కు" వస్తుంది. భర్తని హత్యచేసింది అన్న నేరానికి పోలీసులు 'పేరడయిన్' అనే ఆవిడని బంధించబోతున్నాం అని ఆమెతో చెప్పే ఘట్టం అది. అక్కడ దర్శకుడు ప్రేక్షకులలో [illegible]ను కల్పించదలచుకొన్నాడు. అందుకే సాధారణ దర్శకులు చేసే దోషాలు ద్రష్ట చేసినప్పుడు ప్రౌఢ ప్రయోగాలు అవుతాయి.

కావ్యానికి కావ్యమే వ్యాఖ్యానం. ఇది విమర్శ కాదు. హాస్యంపు స్థాలీపులాకంగా చెప్పుకోవడం. ప్రతి ఒక్కరూ బాగా చేశారు. అందరి చేత బాగా చేయించుకున్నాడు బి. ఎన్., గాని కృష్ణశాస్త్రిని ఏదో ప్రత్యేకంగా ప్రశంసించాలనిపిస్తుంది. అతని పాటలలో పదజాలం పాతికేళ్ళ వయస్సు కలిగినా లాలిత్యం పోలేదు. ఈనాటి సినిమా కవిత్వంలో అందరూ వాడే మాటలే అయినా కృష్ణశాస్త్రి వాడితే ఆ మాటల స్వంతదారుడు వాడినట్టు అనిపిస్తుంది. పాటలలోనే కాక మాటలలో కూడా ప్రతిపదాన్ని ఏరి, కూర్చి, చెక్కి పదును పెట్టి తన సహజ ధోరణిలో వ్రాసుకుచ్చాడు.

రాయలవారి కాలంలో, రాయలవారి రాణివాసంలో జరిగిన కథ కాబట్టి రాయలవారిని తలచుకొంటే, అష్టదిగ్గజాలు, అధమం తాతాచార్యులు జ్ఞాపకానికి వస్తారు. గాని బి. ఎన్., కృష్ణశాస్త్రి వీళ్ళని చూపెట్టలేదు. చారిత్రక చిత్రం తీస్తున్నప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని వాళ్ళకి తెలుసు. అష్టదిగ్గజాలమీద గౌరవాన్ని వాళ్ళని చిత్రంలో ఇరికించకపోవడంలోనే రచయితా, దర్శకుడూ ప్రదర్శించారు.

రాయలవారి ఆకారం, ఆహార్యం చిత్రించడంలో కూడా దర్శకుడు జాగ్రత్త పడ్డాడు. తిరుపతిలోని ప్రతిమ నమ్మదగ్గది అయినా బి. ఎన్. రాయలవారిని హిస్టరీ పుస్తకాలలోని బొమ్మకి దగ్గర పోలికలతో చిత్రించాడు. అయినా రాయలవారూ, అతని దేవేరి చిత్రంలోకి వచ్చినప్పుడు ప్రతిసారి మనసు ఏదో కలత చెందుతుంది. అలా కలత చెందక పోవడమే అసహజమేమో!

నటీ నటులలో ఉపపాత్ర అయిన నాగరాజు తల్లి వేషం వేసిన వెంకుమాంబ ప్రశంసనీయంగా నటించింది. అంతకు మించి తక్కిన వాళ్ళ విషయంలో పేరు పేరు వరుసపెట్టి ప్రశంసించడానికి వీల్లేకుండా అందరిచేత నటింపచేశాడు దర్శకుడు. [illegible] పాత్రకి భానుమతిని మించి ఇవాళ తారలలో మరెవ్వరూ లేరని [illegible]చేటంత అనన్యంగా ఆమె నటించింది.

చిత్రం విడుదల కాబోయే ముందు వాహినీ వారు వ్యాపార ప్రకటన చేస్తూ "చిత్ర జగత్తులో ఉన్నత గౌరవాన్ని సంపాదించుకొనే కళాఖండం" అంటూ "మల్లీశ్వరి"ని నిర్వచించారు. ఇది అతిశయోక్తి కాదు.

కాంగ్రెసు భక్తి

"పేటరు"

ఈనాడు కాంగ్రెసు సంస్థపై అధ్వానపడిన వాళ్ళూ, కాంగ్రెసులో విశ్వాసం గల వాళ్ళూ దేశంలో ఉన్నారు. అందులో వింత లేదు. కాంగ్రెసు భక్తులుండటమే నిజమైన వింత. అందులోనూ కాంగ్రెసుపై మూఢభక్తి ఉండటం ఎంతో చెప్పుకోదగిన సంగతి. ఈ మూఢభక్తికి మంచి నమూనా "తెలుగు స్వతంత్ర" డిసెంబరు 14 సంచికలో శ్రీ డి. యం. రాజుగారి వ్యాసరాజం రూపేణా ప్రత్యక్షమయింది.

ఈ వ్యాసం కొన్ని విధాల అపూర్వమైనది. తనకు విశ్వాసం గలదాన్ని గొప్పగా సమర్థించటంలో నయితేనేం, తనతో ఏకీభవించని వారిమీద పదజాలాన్ని బండరాళ్ళ లాగా దొర్లించటంలో నయితేనేం రాజుగారికి సాటి లేరు. కాని ఆయన దాడి ముఖ్యంగా "తెలుగు స్వతంత్ర" అవలంబించే కాంగ్రెసు వ్యతిరేక వైఖరిమీద. అయితే ఆయన చేతి విసుర్లు దాదాపు అన్నిరకాలవాళ్ళకీ తగిలాయి. "స్వతంత్ర సంపాదకులు కూడా కాంగ్రెసును అహేతుకంగా దూషిస్తూ, పరోక్షంగా కాంగ్రెసు వ్యతిరేక ప్రచారం సల్పుతున్నారు. 'తెలుగు స్వతంత్ర' లాంటి అభ్యుదయ కాముక పత్రిక వెనుకముందు ఆలోచించక ప్రజలలో యిలాంటి దుష్ప్రచారం చేయుట సమంజసం కాదు." ఈ వాక్యాలలో "అహేతుకంగా", "పరోక్షంగా", "అభ్యుదయ కాముక పత్రిక", "వెనుకముందు ఆలోచించక" అన్న పదాలు కేవలం గట్టివాడి చేతిరాళ్లు. తగిలితే తగలొచ్చు. తగలకపోతే రాజుగారికి కొంపేం బాధ లేదు. ఆ మాటలను సమర్థిస్తూ ఉండాలన్న దు[illegible] రాజుగారికి [illegible]! ప్రస్తుతం రాజుగారు కాంగ్రెసు వ్యతిరేకులైన పార్టీలను మాత్రమే దుమ్మెత్తిపోస్తున్నా, [illegible] ఎన్నికలలో కాంగ్రెసు వ్యతిరేకులకు వోట్లువేసే వారికి తగలకపోదు. అయితే "రాచకీయంగా 21 ఏళ్లు దాటిన ప్రతివానికి ఓటు హక్కు" ఇచ్చినందుకు రాజుగారు కాంగ్రెసు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. కొందరికి ఇందులో వ్యత్యాసం కనిపించవచ్చు. కాంగ్రెసుకు వోటు చేసే షరతుమీద వోటు హక్కు ఇవ్వబడలేదని కొందరు భావించవచ్చు. కాని రాజుగారికి అటువంటి పిచ్చిభావాలేమీ లేవు! తమ వోటును రాజుగారి అభిప్రాయాలకు విరుద్ధంగా వేసేవారికి వోటు హక్కుండగూడదని రాజుగారి దృఢవిశ్వాసం! స్థలాభావంవల్ల అయిఉంటుంది, రాజుగారు ఇంకో పేరా రాసి ఉన్నట్టయితే దేశంలో ప్రజాస్వామికమంటే కాంగ్రెసు పరిపాలనేనని సుంటాపక్షంగా వ్రాసుచ్చి ఉండేవారే. అప్పటికీ వారు "ఇంతకన్న (కాంగ్రెసు కన్న) మంచిపార్టీ యేదన్నా ఉన్నదా? గాలి మేడలలో విహరించే సోషలిస్టు పార్టీగాని, రక్తపుకూడు అపేక్షించే కమ్యూనిస్టుపార్టీ గాని, కట్టుబాటు, పంథా, ప్రణాళికలు లేని ఉభయ ప్రజాపార్టీలు, మతతత్వవాదులు దేశాన్ని పాలించగలరా? అసంభవం! అది వారి చేతగాదు. మరి స్వతంత్ర సంపాదకులు దేశాన్ని పాలించి బాగు చేయగల కాంగ్రెసును కాదని, యితర పుట్టగొడుగుల పార్టీలను సమర్థించటంలో గల అంతరార్థం వారికే తెలుసు! మానవ మాత్రుడనైన నాకు అర్థమగుట లేదు," అంటున్నారు. మానవ మాత్రులమైన మనం అర్థం చేసుకోలేని అనేక విషయాలలో ఒకటి ఎన్నికల అనంతరం కాంగ్రెసు మాత్రం దేశాన్ని ఎట్లా పరిపాలిస్తుందని! ఎన్నో మంది కాంగ్రెసేతరుల సహాయంతో కాంగ్రెసు పరిపాలన సాగిస్తేనే ఈ నాలుగేళ్ల చిల్లర పరిపాలన ఇట్లా నడిచింది. రేపు మనమంతా కాంగ్రెసును గెలిపించి పరిపాలించమంటే కాబినెటులోకి మనుష్యులు దొరుకుతారా అన్న సందేహం పుడుతూనే ఉంటుంది. కేంద్రంలో ఉన్న కాంగ్రెసు మంత్రులలోనే ఎన్నో [illegible] జారిపోగా మిగిలిన వాళ్లలోనే ఒకరు షష్టిపూర్తి చేసినవారూ, ఒకరు రాజకీయాలనుంచి విరమిస్తామని బెదరించేవారూ,

కొందరు "స్కాండల్స్" ఉత్పత్తి చేసిన వాళ్ళూనూ!

కాంగ్రెసు చాలా ఘనకార్యాలు చేసినట్టు రాజాగారు చెబుతున్నారు గాని ప్రజలకు కాంగ్రెసు పేరు చెబితే ఎందుకు ఆగ్రహావేశం వస్తున్నదీ అర్థం చేసుకోలేరు. కొన్నిచోట్ల కాంగ్రెసుప్రచారంకోసం మీటింగులు పెట్టటం కూడా దుర్లభంగా ఉంటున్నదని ఆయనకు తెలిసినట్టు కనబడదు. ఎక్కడ మీటింగు పెట్టినా కమ్యూనిస్టు గోపాలం పోగుచేస్తున్న తీర్థప్రజను చూసి సహించలేక మద్రాసు ప్రభుత్వంవారు అతన్ని మరికొన్ని సంవత్సరాలపాటు డిటెన్షన్‌లో ఉంచటానికి సుప్రీం కోర్టును అర్థించి విఫలులైన సంగతి కూడా రాజాగారు గమనించలేదు!

ఈ నాలుగేళ్ళ పైచిలుకు కాలంలో కాంగ్రెసు ఏమీ చెయ్యలేదని ఎవరూ అనరు. ధనికవర్గాల ప్రాబల్యం సాధించటానికి తీసుకు రాదగిన సంస్కరణలను కాంగ్రెసు తెచ్చింది. కాని ప్రజల జీవితాన్ని ఒక్క అడుగు ముందుకు తీసుకుపోవటానికి పనికివచ్చే పనులేవీ కాంగ్రెసు చెయ్యలేదు, చెయ్యదు. పైపెచ్చు కాంగ్రెసు దుష్పరిపాలనలో సమస్త రాజకీయ, సాంఘిక కశ్మలమూ పైకి వచ్చింది. ఇంత హేయమైన రాజకీయ జీవితం ఈదేశం ఎన్నడూ ఎరగదు.

కాంగ్రెసు గొప్ప సంస్థ కనక అందులో అతులాది జనులున్నారు గనక అవినీతిపరులుంటారని రాజాగారు సమాధానపడుతూనే, కాంగ్రెసునుంచి బయటికిపోయే అసంఖ్యాకులలో ఓడిపోయి బయటికి వెళ్లిన ముగ్గుర్ని పేర్కొన్నారు. వేలసంఖ్యలో కాంగ్రెసునుంచి ఎందుకు జారిపోయినారో రాజాగారికి తెలీదు. కాకపోయినా నెహ్రూకు చాతగాని పని—కాంగ్రెసు తరఫున ప్రజలను ఆకర్షించే ఎన్నికల ప్రచారం చెయ్యటం—తనవల్ల అవుతుందని రాజాగారు అనుకోవటం "మోడెస్టీ" లేకపోవటమే. కాంగ్రెసుకు ప్రచారంచేస్తున్నాననుకుంటూ నెహ్రూ పండితుడు గాలి ఎగబోస్తున్నాడు. రాజాగారైనా అంతే.

ప్రపంచంలో కాంగ్రెసుకన్న అసమర్థపు రాజకీయసంస్థ లేదని అనుకున్నప్పుడు కూడా రాజాగారిలాటి కాంగ్రెసు భజనపరులు దేశంలో కొసమాత్రం ఉంటే వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు గెలిచి తీరుతుంది. అప్పుడు దేశంలోని రాజకీయవేత్తలు ఈ భజనపరుల రాజకీయ నిర్ణయాన్ని దేవుడా అంటూ శిరసా వహిస్తారు. రాజాగారు కూడా అదే రాజకీయతత్వం అవలంబించటం మేలుగాని, కాంగ్రెసు భజన చెయ్యని వారందరినీ శపించటమూ, కాంగ్రెసుకు వ్యతిరేకంగా మాట్లాడిన వారందరికీ దురుద్దేశాలు ఆపాదించటమూ భావ్యంకాదు. ఈ గాలిమేడలుకట్టే సోషలిస్టులే కావాలని ప్రజలు వోటుచేసినా, రక్తపుకూడు తినేకరకు కమ్యూనిస్టులు కావాలని వోటుచేసినా ఆ పార్టీలు ప్రభుత్వంలోకి వచ్చి కూర్చుంటాయి. ఆ తరవాత వారికి పరిపాలన చాతకాదని రాజాగారు జోస్యం చెప్పి లాభమూ ఉండదు. అదే ప్రజాస్వామికమంటే.

రాజాగారు ఎట్లాగైనా ఈ ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించటానికి కాంగ్రెసు భజన చేసినా, కాంగ్రెసేతరులను తిట్టినా కూడా ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఈ కాంగ్రెసు హరికథ విన్నవారు వింటారు, లేనివారు లేదు. కాని "తెలుగు స్వతంత్ర" అటువంటి కాంగ్రెసు భజన సమాజంలో చేరలేదని బహిరంగంగా తిట్టటం రాజాగారి పక్షాన ఏమీ భావ్యంకాదు. "తెలుగు స్వతంత్ర" కాంగ్రెసును అక్రమంగా విమర్శించినప్పుడు ఆ విమర్శను ఖండించవచ్చు. అంతేగాని "తెలుగు స్వతంత్ర వైఖరి మారాలి", "కాంగ్రెసునే అంతా బలపరచాలి" అని హితబోధలు చెయ్యటం అనవసరం. ఎన్నికలలో గెలవటానికి గాక, ఏదో ధర్మానికి కట్టుబడి నిలబడుతున్నదని రాజాగారు పొరబడుతున్నారు. ఆ సంస్థ ఎవరితోనూ చేతులు కలపదని కూడా పొరబడుతున్నారు. మద్రాసు కాంగ్రెసు మహానాయకులు ముస్లింలీగుతో సహితం కలవటానికి యత్నించిన విషయం ఆయన ఎరగరు. ఈ ఎన్నికలు అయిపోయేలోగా రాజాగారిలాంటి వారికి చాలా రకాల కనువిప్పు కానున్నది—కళ్లు తెరవటానికి ఒప్పుకుంటే.



⑤

డిస్ట్రిబ్యూటర్లు: నైజాము స్టేటు: జగత్ పిక్చర్సు, సికిందరాబాదు.
మైసూరు స్టేటు: రాజశ్రీ పిక్చర్సు లిమిటెడ్, బెంగుళూరు.

Edited Printed and Published by KHASA SUBBA RAU, at *Swatantra Printers*, 160, Lloyds Road, Royapettah, Madras.